ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమ వారం, మార్చి 03, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 3 నంబరు 4

సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ. 11.

**MONDAYDAY, THE 03rd MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 3, NO.4**

**13 PHALCUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## సోమ వారం, మార్చి 03, 2008

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. సభా కార్యక్రమము :
   విషయం: టి.డి.పి. సభ్యుల సస్పెన్షన్ గురించి.

4. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు(కొనసాగింపు) :

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

6 ప్రకటన :
   విషయం: స్పోర్ట్స్ మరియు కల్చరల్ మీట్ గురించి.

7. అర్జీల సమర్పణ :

8. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు
   విషయం: I. వివిధ పథకాల క్రింద వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులు, చేసిన వ్యయం గురించి.
   II.రైతుల సమస్యలపై స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల గురించి.

9. ప్రభుత్వ తీర్మానము :
   విషయం: డెట్ రిలీఫ్ ప్యాకేజి గురించి.

10. 70 వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము :
    విషయం: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ యొక్క ఉద్యోగులు అంబేద్కర్ జయంతి జరుపుట గురించి.

11. సభా కార్యక్రమం :
    విషయం: విద్యకు సంబంధించిన విషయము చర్చకు రావడం గురించి.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

**సోమవారం, తేది 03 మార్చి, 2008**

**నాలుగవ సమావేశపు 16 వ రోజు**

.......

**(సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి**

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మేము అత్యంత ఆందోళన కలిగించే అంశం మీద వాయిదా తీర్మానం ఇచ్చాము. రాష్ట్ర ప్రభుత్వం విచక్షణారహితంగా ప్రభుత్వ భూముల్ని సెజ్‌ల పేరు మీద ప్రయివేటు కంపెనీలకు పెద్దఎత్తున అమ్మడం, ఆక్షన్‌లో ఇవ్వడం చేస్తావుంది. భవిష్యత్తు అవసరాలకి మన రాష్ట్రానికి, ప్రజలకి లేకుండా ప్రమాదం ఏర్పడతా వుంది. అందుకని, ఆ విషయాన్ని చర్చించాల్సిన అవసరం ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశమని మీ ద్వారా వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాం. If you permit, we will have a discussion.

Mr. Chairman: We will take up this matter under Rule 311. I will give you a short date.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన షరతులతో కూడిన రైతుల రుణాల మాఫీ పథకం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 70 శాతం రైతులకు ప్రయోజనం లేనందువల్ల, షరతులు లేకుండా వ్యవసాయ రుణాలన్నింటినీ మాఫీ చేయవలసినదిగా కేంద్రాన్ని కోరుతూ, తీర్మానం చేయాలని మేము డిమాండ్ చేస్తూ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించగానే ఇక్కడ మా విశాఖపట్నం జిల్లాలో చూసినట్లయితే, సహకార బ్యాంకులలోనే కోటి రూపాయల కంటే హెచ్చు మాఫీ అయ్యేటట్లు ప్రయోజనం కనిపించడం లేదు. ఎందుచేతనంటే, బుక్ అడ్జెస్ట్‌మెంట్స్ చేసేశారు. పేమెంట్స్ చేసినట్లు వ్రాసేశారు, అందుచేత ఎరియర్స్ కనబడవు. అందుచేత, రైతుల ఋణాలన్ని మాఫీ చేయాల్సిందిగా మొత్తం రైతులందరూ కోరుతున్నారు.

దీనివల్ల కేంద్రం ఆశించిన ప్రయోజనాలు చేకూరవనే ఉద్దేశంతో మన సిం.యం గారు కూడా ఒకసారి చెప్పినారు. దీని వల్ల ఎక్కువ ప్రయోజనం ఉండే అవకాశం లేదు కాబట్టి. అందరి రైతులకు కూడా ఈ మాఫీ వర్తించాలని మనం తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపించినట్లయితే. ఇప్పుడు బడ్జెట్ సెషన్‌లో కేంద్రం ఒకసారి పునఃసమీక్ష చేయడానికి అవకాశం ఉంటుంది. దీని మీద చర్చ జరిగి, లేదంటే చర్చలేకుండానే తీర్మానానికి ప్రభుత్వం ముందుకు వస్తే సంతోషిస్తాము.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావు గారు ఈరోజు ఇదే ఐటం మీద, మీరు ఇచ్చారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు ఇచ్చారు. We will discuss this matter to-day. It is in the Agenda. రైతుల గురించేకదా, స్వామినాథన్ రికమండేషన్స్ అని క్లియర్‌గా 311 క్రింద ఈ రోజు

తెచ్చుకున్నాము. ఆ రికమండేషన్స్‌లో దీనిని కూడా చర్చించవచ్చు. I will give you time. Any how I will disallow this motion.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఋణాల తాలుకు మాఫీ సార్, కేంద్ర ప్రభుత్వం తాలూకు వాటిని రికమండ్ చేస్తూ, మన అందరం కలిసి ఒక తీర్మానం పాస్ చేసినట్లయితే బాగుంటుంది. దీనిని అనుమతించాల్సిందిగా కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: దీంట్లో క్లియర్‌గా ఉందండి, రైతుల సమస్యలు అన్నీ ఉన్నాయి. any how I disallow this adjournment motion.

(రైతుల రుణాల మాఫీ చేయాలని నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావుగారు నేను disallow చేసినాను. You have mentioned twice. Your submission is very effective. I have given you time also. I told that it is in to-day's agenda under 'other problems of the farmers—Swaminathan's report' It is very clear. Then you can make your suggestions.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మెన్షన్ చేయడానికి అవకాశం ఇచ్చారు చాలా ధన్యవాదాలు. ప్రభుత్వం ఒక తీర్మానంతో ముదుకువచ్చినట్లయితే, చాలా ఉపయోగకరంగా వుంటుంది. వారు ముందుకు రావాల్సిందిగా కోరుతున్నాము.

(రైతుల రుణాల మాఫీ పై తీర్మానం చేయాలని ప్రతిపక్షనాయకులచే అంతరాయం)

శ్రీ యన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే, తమరు వాయిదా తీర్మానంను తిరస్కరించినారు. అయినా గౌరవ సభ్యులకు మెన్షన్ చేయడానికి అవకాశం ఇచ్చినారు. మన సాంప్రదాయం ఏమిటంటే మెన్షన్ చేసి వదిలేయాలి. కాని పూర్తి సబ్జెక్ట్‌లోకి వెళ్లారు. మళ్లీ రిజల్యూషన్‌దాక, దాని అంశాలలోతుల్లోకి పోయేటువంటి పరిస్థితి. మాకున్న అభిప్రాయం ఏమిటంటే, ఒకసారి వాయిదా తీర్మానం తిరస్కరించిన తరువాత, మెన్షన్ చేయడానికి ప్రత్యేకమైన పరిస్థితులలో మీరు అనుమతివ్వవచ్చు. కాదని కాదు, కాని దానికి పరిమితం చేయాలి. మీరు కూడా చెపుతూవున్నారు.

మిస్టర్ ఛైర్మన్: Disallow కాకముందే నేను allow చేశాను. After my ruling, further discussion shall not be there.

శ్రీ యన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, అందుకోసమే నేను కోరేదేమిటంటే, ఏ సబ్జెక్ట్ అయిన తమరు అనుమతించి, ఎప్పుడు ఏ డిస్‌కషన్ పెట్టినా ప్రభుత్వం తయారుగా వుందని, మేము గౌరవ సభ్యులకు చెప్పదలచుకున్నాము. దయచేసి క్వశ్చన్ హవర్‌కి వెళ్లండి. మీరు ఎప్పుడు అనుమతించి, ఏ ప్రకారం మీరు డిస్కషన్ పెట్టినా ప్రభుత్వం తయారుగా వుంది on any issue.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, నేను వచ్చిన తరువాత పెద్దలు వీరభద్రరావుగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. తీర్మానం పెట్టండని, చూద్దాం, తీర్మానానికి మేమేమి విముఖం కాదు. రైతులకు గాని ప్రజానీకానికిగాని, ఇతోధికమైన సహాయం కేంద్ర ప్రభుత్వం అందించేదానికి అవకాశం ఉన్నప్పుడు, అందించమని మేము అందరికంటే కూడా గట్టిగా కోరతాం.

ఇప్పుడు వచ్చిన రు.60 వేల కోట్ల ప్యాకేజి ఏదైతే వుందో, ఎన్నేళ్లు ఎందరి కృషి ఫలితంగా వచ్చిందో కూడా, మనం గుర్తుపెట్టుకోవాలి. ఇదివరలో ఎప్పుడైనా క్రింద సభలోగాని ఇక్కడగాని, అలా తీర్మానాలు ఒక ప్యాకేజి వచ్చినతరువాత. మరలా ఇమీడియట్‌గా ఇంకోరకమైన తీర్మానం పెట్టడం జరిగిందేమే కూడా చూద్దాం. అట్లాటి ప్రిసిడెంట్స్ ఉంటే పెట్టుకోవచ్చు, లేనిపక్షంలో మనం ఇచ్చిన దానికి కృతజ్ఞత చెప్పాలి. చెప్పి అనుభవంలో మరికొంత కాలం అయిన తరువాత, మాకు ఇంకా ఇబ్బందులున్నాయని అడగడంలో ప్రభుత్వం ఎప్పుడు ఎవరికంటే వెనుకుండదు.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వాన్ని బడ్జెట్ సందర్భంలోనే మనం అడిగినట్లయితే దానిమీద ఇంప్యాక్ట్ ఉంటుంది. తరువాత కంప్లీట్‌అయిపోయిన తరువాత, ఇక్కడ మనం డిమాడ్ చేసినా, అక్కడ మనకు ఫలితం ఉండే పరిస్థితి ఉండదు.

కాబట్టి, ఇప్పుడు మీరేమైనా స్టడీ చేశారా? ఎంతమందికి ఇది వర్తిస్తుంది? మొట్టమొదట రూ.12 వేల కోట్లు వర్తిస్తాయని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని జిల్లా తాలుకు స్టడీ చూసినట్లయితే రైతులు చెప్పిన ప్రకారంగా, బ్యాంకర్స్ చెప్పిన ప్రకారంగా జిల్లాకు రూ.3, రూ.4 కోట్ల కంటే హెచ్చు రాయితీ వర్తించదని చెపుతున్నారు. ఈ రెండు రోజుల్లో మీరేమైనా స్టడీ చేసినారా? మొట్టమొదట, రు.12 వేల కోట్ల మాఫీ అవుతాయని అనుకొంటున్నారు. మీరు మొత్తం తీసుకొచ్చి స్టడీ చేశారా? దాని ప్రకారం ఎంత మాఫీ అవుతుందని మీరు అనుకొంటున్నారు. నిజంగా రు.12 వేల కోట్లు మాఫీ అవుతాయని మీరు ఏమైనా అంచనా వేశారా? వివరంగా చెప్పవలసినదిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ఇది డిస్కషన్‌కి తమరు అనుమతించినది కాదు. ఎవరో ఒక మాటంటే ఆ మాటకు సమాధానం చెప్పాను. మీరేమైనా లెక్క వేశారా అంటే, అసలు ప్రాపర్‌గా డీటేయిల్‌గా గైడ్‌లైన్స్ ఇంతవరకు రాలేదు. స్థూలంగా ఉన్న మాటలను బట్టి అంచనా వేస్తున్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పినది, ఏరకమైన అంచనా లేకుండా తనకు తోచిందేదో చెప్పిన మాట కాదు. అధికారులతో మాట్లాడి, వారి ప్రాథమికమైన అంచనాల ప్రకారం చెప్పిన అంఖ్య.

అధ్యక్షా, నేనేమంటున్నానంటే, ఇప్పుడే అడిగితే ఉపయోగం ఉంటుందేమేనని అంటున్నారు. వారు కూడా మంత్రివర్గంలో పనిచేశారు. బడ్జెను ప్రతిపాధించిన తరువాత, ఆ బడ్జెట్‌ని వెంటనే సవరించండి, ఇలా కాదు అని చెప్పి, మనల్ని ఎవరైనా రాష్ట్రంలో కోరితే మనం ఏమేరకు సవరిస్తున్నాం. అలాగే, కేంద్ర ప్రభుత్వానికి కూడా ఉంటుంది.

మొదటిగా దీని ఇంప్లికేషన్స్, డీటేయిల్ గైడ్‌లైన్స్ వచ్చిన తరువాత అవి ఏవిధంగా ఉన్నాయో చూడాలి. చాలా కాలంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల మీద పడిన ఋణ భారాన్ని తగ్గించుకోవాలని, మనకు చేతనైనంత మనం చేస్తున్నాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కూడా అడుగుతున్నాం. లాస్ట్ టైం స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ప్రకారం మనం రు.900 కోట్లు, వాళ్లు కూడా రు.900 కోట్లు పెట్టి ఆదుకున్నాం. అలాగే ఎప్పటికప్పుడు చేస్తున్నాం. ఇంకా చాలదని, గట్టిగా ముఖ్యమంత్రిగారు, మన రాష్ట్ర ప్రభుత్వం తరుపున వెళ్లి వత్తిడి చేస్తే, వారికి కూడా ఆలోచన కలిగి కొంత వెసులు బాటు కలిగింది. నేనేమంటున్నానంటే, మీరు కూడా స్టడీ చేయండి మేము కూడా స్టడీ చేస్తాం.

ఉ. 10.10

కనుక ఇంకా స్టడీ చేసి ఎక్కడైనా అవకాశం ఉంటే ఇప్పటికిప్పుడు మనం తీర్మానం చేస్తే రేపు ఒకవేళ బడ్జెట్‌ను సవరించడం ఆచరణలో వుంది అది మీకు తెలియనిది కాదు, జరిగేది కాదు but practicalగా వుండాలి, ప్రాక్టికల్‌గా కాకుండా ఒక జస్టిఫికేషన్ ఉండాలి మనం చేసేదానిమీద. కనుక మనం తొందర పడవలసిన అవసరం లేదు. మనం ఆలోచించి చేయవలసిన అవసరం ఉంటే మేం ఎప్పుడూ వెనకాడం.

MR.CHAIRMAN:-I am going to the question hour, Mr.Reddappa Reddy. I am not allowing any discussion.

**నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు**

**రైతుల ఉత్పాదక వ్యయం**

(రైతుల ఋణ మాఫీపై తీర్మాణం చేయాలి అని టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.)

ప్రశ్న నెం. 151 (1275)

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప పెడ్డి,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రైతులకు ఇన్‌పుట్ల భారాన్ని తగ్గించడానికి గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి)**

అ,ఆ) ప్రభుత్వం, రైతాంగంపై ఇన్‌పుట్ భారాన్ని తగ్గించడానికి పెక్కు చర్యలు తీసుకున్నది, అవేవంటే:-

1. రైతులకు ఉచిత విద్యుత్
2. 16 జిల్లాలలో వడ్డీ మాఫీ చేయటమే కాకుండా సబ్సిడైజ్డ్ వడ్డీ రేటు చొప్పున పరపతి .
3. జలయజ్ఞం ద్వారా వ్యక్తిగత పెట్టుబడి లేకుండా, సాగు చేసుకోవడానికి రైతులకు వీలు కల్పించడం .
4. మైక్రో ఇరిగేషనులో పెద్ద ఎత్తున సబ్సిడీ

5. విత్తనాలు, క్షేత్ర పరికరాలు, మైక్రో న్యూట్రియంట్లు, పచ్చి గడ్డి వంటి కీలకమైన ఇన్‌పుట్లపై సబ్సిడీ
6. పొలంబడి, ఐ.పిఎం., ఎన్.పి.ఎం ., ఇతర విధానాల ద్వారా చీడల మందులు వంటి అధిక ఖర్చు కాగల ఇన్‌పుట్ల వినియోగాన్ని విరమింపచేయడానికి ప్రత్యేక చర్యలు .
7. బిటి పత్తి విత్తనాల ధరను తగ్గించడానికి ప్రత్యేక చర్యలు
8. ఎన్.ఆర్.ఇ.జి.పి తో పాటు హార్టికల్చర్ మిషను క్రింద తోటల పెంపకం కోసం పెక్కు సబ్సిడీలు .

**సభా కార్యక్రమం**

**టి.డి.పి. సభ్యుల సస్పెన్షన్ గురించి**

(రైతుల ఋణ మాఫీపై తీర్మాణం చేయాలి అని టిడిపి సభ్యులు నినాదాలు చేశారు.)

MR.CHAIRMAN:- Please resume your seats.

శ్రీ కె.రోశయ్య:- అధ్యక్షా, ఇవ్వాళ ప్రశ్నోత్తరాలలో చాలా ప్రధానమైన అంశం రైతాంగానికి సంబంధించినటువంటి ప్రశ్న ఉంది .

మిస్టర్ ఛైర్మన్ :- ప్రశ్న ఉంది . 311 కూడా ఉంది .

శ్రీ కె.రోశయ్య :- జవాబులు చెప్పేదానికి మీరు వినే దానికి కూడా తయారు లేకపోతే కష్టం . మీకెక్కడినుంచైనా ఆదేశాలు ఉండి కాదు మీరు అడ్డం తగలండి మేం బయటికెళ్లాలి అని ఏమైనా ఉంటే ఇక దానికి మేమేం చేయలేం. వీళ్లకి ఒక మాట వాస్తవం చెబితే మింగలేరు కక్కలేరు. తొమ్మిది ఏళ్లు పరిపాలన చేసినటువంటి వాళ్లు రైతులకు ఏం చేశారో, ఎంత పెద్ద కిరీటం పెట్టారో దేశానికంతా తెలుసు . రైతులకు ఏం ఇచ్చారో మీకు తెలుసు. అందుకనే నిన్న మీ నాయకుడు చెప్పాడు. ఇదివరలో రైతులను విస్మరించాం, ఆ తప్పు సరిదిద్దుకొని ఇప్పుడు మేం చేస్తున్నామని. నేను ఇంకొక మాట చెబుతున్నాను వీరభద్రరావు గారు మీరు ఆలోచించి మాట్లాడండి. ఇది ప్రభుత్వం చేసిన వత్తిడి కాదు. సార్ వాళ్లు వినడానికి తయారుగా లేకపోతే సభను నడిపించడానికి మేము తయారుగా లేము. సభను ఆర్డర్లీగా నడపాలి. ఇది చట్ట సభ. రాజ్యాంగ సూత్రానికి అనుగుణంగా ఏర్పాటు చేసుకున్నటువంటి సభ. వీటన్నింటినీ ఉల్లంఘించి మేం ఏం చెబితే అది నడవాలి, కాదు అంటే కాదు. మేం కూర్చోము. ఛైర్మన్‌గారి ఆదేశాలను మేం శిరసా వహించం. మేం బయటికి వెళ్లాలి అంటే హాయిగా వెళ్లి రెండు రోజులో మూడు రోజులో రెస్టు తీసుకుని రండి, దానికి ఎవరూ వద్దనలేదు. అంతే కాని లోపల కూర్చుని సభా కార్యక్రమాలకు అడ్డం రావడానికి వీలు లేదు. ఈ విధంగా అడ్డగించడాన్ని అంగీకరించము. ఇలా సభ నడవడానికి మేం భాగస్వామ్యులం కాలేము.

సార్, ఒకవైపున బయట మేం చేసిన కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని వాళ్ల నాయకుడే తీర్మానం ఇచ్చారు. చూడండి మేం చేసిన కృషి వల్లే బెజవాడలో గర్జన పెట్టాడు, బెజవాడలో గర్జన పెడితే వచ్చిందన్నాడు. కాదు మీరు చేసిన కృషి వల్ల వస్తే మరల ఇంకొకటి వరంగల్‌లో గర్జన పెట్టండి.

(From Congress Members, "shame, shame")

MR.CHAIRMAN:- Please sit down. I am finally requesting you not to waste the time. You have already wasted 15 minutes. No more wasting time. Wasting of time is not good. Sri Veerabhadra Rao, please resume your seat, allow the proceedings to go on according to the agenda. I am not giving mike to anybody.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, చాలా దురదృష్టం . In spite of repeated requests from the Chair and Legislative Affairs Minister , ఈ విధంగా సభను అడ్డుకోవడం అనేది చాలా బాధాకరమైన అంశం . సభను జరుపుకోవాలి . మొదటి ప్రశ్న రైతులకు సంబంధించి 311లో స్వామినాథన్ గారి కమీషన్‌కి సంబంధించిన అంశం ఉంది . వాటి గురించి చర్చించడానికి కూడా వారు తయారుగా లేకుండా వారికి బయటి నుంచి ఆదేశాలు వచ్చినట్టున్నాయి, వారు బయటకు వెళ్లాలనుకుంటున్నారు . With all pains, with your permission, Sir I beg to move :

"That U/r. 308 (2) of Adhoc Rules of Proceedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following members be suspended from the service of the House for one day .

1. Sri Bommidi Narayana Rao,
2. Sri Chigurupati . Vara Prasad,
3. Sri Chennadi. Sudhakar Rao
4. Sri Dadi Veerabhadra Rao,
5. Sri Ibrahim Bin Masquati
6. Smt. Masala Padmaja,
7. Sri M.Laxmi Narayana,
8. Sri Nimmakayala China Rajappa,
9. Sri Palle Raghunatha Reddy,
10. Sri M.Venkata Siva Reddy,
11. Sri Pogaku Yadagiri,
12. Sri Y.Venkata Babu Rajendra Prasad
13. Sri A.Revanth Reddy "

MR.CHAIRMAN;-Motion moved. The question is -
"That under rule 308 (2) of Ad-Hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following members be suspended from the service of the House for one day :

1. Sri Bommidi Narayana Rao,
2. Sri Chigurupati . Vara Prasad,
3. Sri Chennadi. Sudhakar Rao
4. Sri Dadi Veerabhadra Rao,
5. Sri Ibrahim Bin Masquati
6. Smt. Masala Padmaja,
7. Sri M.Laxmi Narayana,
8. Sri Nimmakayala China Rajappa,
9. Sri Palle Raghunatha Reddy,
10. Sri M.Venkata Siva Reddy,
11. Sri Pogaku Yadagiri,
12. Sri Y.Venkata Babu Rajendra Prasad
13. Sri A.Revanth Reddy " (PAUSE)

The motion was adopted and the members were suspended.

MR. CHAIRMAN : Please clear the House. Please move. Please vacate the House.

(టి.డి.పి సభ్యులు "ఎలాంటి షరతులు లేకుండా రైతు ఋణాలను మాఫీ చేయాలని'' నినాదాలు చేశారు.)

(ఛైర్స్ సభ నుంచి నిష్క్రమించారు.)

ఉ. 10.20

## నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు)

## రైతుల ఉత్పాదక వ్యయం (కొనసాగింపు)

ప్రశ్న నెం. 151 (1275)

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి : సార్, కాంగ్రేసు ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతుల్లో నూతన ఉత్తేజం వచ్చింది. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం మీద పూర్తి విశ్వాసం ఈరోజు రైతుల్లో రాష్ట్రమంతటా వచ్చింది. So, ఈ మినిష్టరు గారిని ఇప్పుడు ప్రస్తుతం ఈ బడ్జెటులో ముఖ్యంగా రైతులకు శాశ్వితంగా వాళ్లకు ఉపయోగపడేవి, వారి జీవితాల్లో మార్పు రావడానికి ఏమి పథకాలు పెట్టారని చెప్పి, రెండవది అగ్రికల్చరల్ లో ఇప్పుడు ఎన్నో టెక్నాలజీస్ వచ్చాయి. ఇప్పుడు గ్రీన్ హౌస్ టెక్నాలజీ బాగా పాపులర్ అవుతుంది. గ్రీన్ హౌస్ టెక్నాలజీకి స్విచ్ ఓవర్ అయితే, ఈవెన్ చిన్న రైతులు కూడా ఎగుమతులకు వాల్యు ఎయిడెడ్ ప్రోడక్ట్స్ ఉత్పత్తి చేసి, ఎగుమతులకు అనుకూలంగా వుంది, ప్రైవేటు పార్టనర్‌షిప్పులో అటువంటివి ఏదన్నా పెడితే, తమిళనాడులో కూడా కొన్ని చోట్ల ప్రారంభించారు. అది పెడితే ఇక్కడ కూడా రైతులకు శాశ్వితంగా అనుకూలంగా వుంటుందని అనుకుంటున్నాం . ఆ ప్రతిపాధన ఏమన్నా వుందా. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెటులో కూడా రైతులకు అనుకూలంగా వుండే పథకాలన్ని కూడా మంత్రి గారు చెబితే కొంచెం మేమంతా కూడా, we can be enlightened.

శ్రీ యన్.ర ఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్టు, ఈ నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం పూర్తిగా రైతులకు అంకితమయింది. నడ్డి విరిగిన రైతుకు పూర్తి ఆత్మ స్థైర్యం కల్పించి, రైతంటే కేవలం ఒక్క వ్యవసాయమే కాదు. వ్యవసాయ ఆధారితమైనటువంటి అన్ని డిపార్టుమెంట్ల నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తున్నాం . కేవలం వట్టి మాటలతోనే కాదు. బడ్జెటులో కూడా భారీ కేటాయింపులు, ఒక రెండు,మూడు మాత్రం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 2003-04లో ఆనాడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు, ఎన్నికల సంవత్సరం, చివరి సంవత్సరం వ్యవసాయానికి, అంటే Agriculture Department కు 310 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ 2007-08 మరో 28 రోజులల్లో పూర్తి అవుతున్నటి, ఈ సంవత్సారానికి 2007-08 సంవత్సరానికి 855 కోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. 310 కోట్ల నుంచి 855 కోట్ల రూపాయలకు పెంచింది. హార్టికల్చర్‌కు 2003-04లో 45కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ సంవత్సరం 2007-08లో 880కోట్ల రూపాయలు పెడుతున్నాం . అదేవిధంగా రూరల్ డెవెలప్‌మెంటు ద్వారా అంటే ఈ వాటర్ షెడ్స్‌కు కాని, లేకపోతే రైతుల పొలాలకు ఉపయోగపడేదానికి, 2003-04లో 186 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే, ఈరోజు 1437 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం .

Animal Husbandryలో, ఆనాడు 2003-04లో కేవలం 53 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెడితే సంవత్సరానికి, ఈ 2007-08వ సంవత్సరంలో 769 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం . ఒక్క ఇరిగేషన్‌కు చూసుకుంటే, ఆనాడు ఎన్నికల సంవత్సరంలో, ఎవరైనా, ఏ ప్రభుత్వమైన, ఏ పార్టీలైన ఎన్నికల సంవత్సరంలో రైతులంటే కొంచెం వళ్లు దగ్గరపెట్టుకుంటారు, అంతకు ముందు విస్మరించినా, అలాకాకుండా, ఆ ఎన్నికల సంవత్సరంలో కూడా కేవలం 1,679 కోట్ల రూపాయలు పెట్టారు. అంతకు ముందు మరీ భయంకరంగా వుంది. ఈ సంవత్సరం 13014 కోట్ల రూపాయలు ఇరిగేషన్ కోసం ఖర్చుపెడుతుంది. ఈ విధంగా ఒకసారి చూస్తే రైతు కోసం ఆనాటి ప్రభుత్వం ఖర్చు పెట్టినటువంటి మొత్తం సొమ్ము, 4230 కోట్ల రూపాయలు మాత్రమే ఒక సంవత్సరానికి రైతుల కోసం ఖర్చుపెడితే, 2007-08 లో 22,647 కోట్ల రూపాయలు ఈ కాంగ్రెసు పార్టి ప్రభుత్వం, రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. (చప్పట్లు ) ఒక్క సారి గౌరవసభ్యులందరిని అర్థం చేసుకోమ్మని చెబుతున్నాను. 4000 కోట్ల నుంచి కేవలం నాలుగు సంవత్సరాలల్లోనే 22000 కోట్ల రూపాయలకు భారీ కేటాయింపులు పెంచినాము. అదే కాకుండా, క్రెడిట్‌కు కూడా సంబంధించి, ఆనాడు కేవలం 2003-04 లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు మాత్రమే రైతులకు ఋణాలు ఇస్తే, 2007-08 లో 22,650 కోట్ల రూపాయలు బ్యాంకులనుంచి రైతులకు అప్పు ఇప్పించాం. ఆనాడు అప్పులు పొందినటువంటి రైతులు కేవలం 50 లక్షలు మాత్రమే వుంటే, ఈ రోజు 89 లక్షలు, కేవలం ఈ నాలుగు సంవత్సరాలలో దాదాపు 40 లక్షల మంది క్రొత్తగా రైతులకు అప్పులు ఇప్పించాం . వడ్డీ కూడా 13 శాతం నుంచి దాన్ని 7 శాతానికి తగ్గించినా, వచ్చే సంవత్సరం నుంచి దాన్ని 3 శాతం, అంటే పావల వడ్డీ కే రైతులకు ఋణాలిచ్చేటువంటి గొప్ప కార్యక్రమాన్ని దానికి 310 కోట్ల రూపాయలు ఈ రోజు బడ్జెటులో కేటాయింపులు కూడా చేయడం జరిగింది. ఈ ఎరువుల కోసం కూడా ఈ బడ్జెటులో అంటే 2008-09లో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరానికే 4500/- కోట్ల రూపాయల సబ్సిడి భరిస్తుంది కెమికల్స్ ఫర్టిలైజర్సుకు. కొంత టైట్‌గా వుందంటే 500 కోట్ల రూపాయలు మనం మార్క్‌ఫెడ్‌కు ఇచ్చి ఎరువులు అడ్వాన్స్‌గా కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చేసేటటువంటి కార్యక్రమాన్ని చేస్తున్నాం . మైక్రో ఇరిగేషన్ విషయానికి వస్తే, ఈ భారత దేశానికి అంతా కలిపి మూడు లక్షల ఎకరాలలో మాత్రమే మైక్రో ఇరిగేషన్ ఇస్తే, మనం ఇప్పటికే ఆరున్నర లక్షల ఎకరాలలో మైక్రో ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టడం జరిగింది 70 శాతం సబ్సిడితో, ఆంధ్ర రాష్ట్రంలో. సీడ్ సబ్సిడి కోసం 186 కోట్ల రూపాయలు ఈ ఒక్క సంవత్సరం కోసం ఖర్చుపెట్టినాము. farm mechanization కైతే మనం ఎంత ప్రయత్నం చేస్తున్నా, కూలీలు బాగా పెరిగిపోతున్నాయి. ఈరోజైతే మాలాంటి ప్రాంతాల్లో కూడా 120/-, 130/- రూపాయలకు రైతు కూలీలు పెరిగినటువంటి పరిస్థితి. కూలీలు దొరకనటువంటి పరిస్థితి. మహబూబ్‌నగర్ జిల్లా మీకు తెలుసు. లక్షలాది మంది భారతదేశం అంతట వలసలు వెళ్లే జిల్లా. మొన్న ముఖ్యమంత్రి గారు, నేను ఏదో ఒక ప్రోగ్రాంకు వెళ్లితే అక్కడ రైతులు వచ్చినారు. Sir, మాకు కూలీలు దొరకడం లేదు అన్నారు. ఎందుకు దొరకడం లేదయ్యా అంటే, sir, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా జరపడం కాని, ఇరిగేషన్ projects కాని చేస్తున్నారు, కూలీలు దొరకడం లేదు, అదికాకుండా బీహార్ లాంటి రాష్ట్రాల నుంచి మా జిల్లాకు వచ్చి ప్రజలు పనిచేస్తున్నారని అని మహబూబ్‌నగర్‌లో చెప్పేటటువంటి పరిస్థితి వచ్చింది. అందువల్ల అటువంటి రైతులను ఆదుకోవడానికి ఈ రోజు farm mechanization కోసం 500 కోట్ల రూపాయలు 2008-09 వ సంవత్సరాని కోసం పెద్ద యెత్తున డబ్బులు కూడా కేటాయిస్తున్నాం. భారత ప్రభుత్వం కూడా. ఈరోజు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన క్రింద దాదాపు 25,000 కోట్ల

రూపాయలు ఈ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టబోతున్నారు. ఫుడ్ సెక్యూరిటీ క్రింద ఖర్చు పెట్టబోతున్నారు. ఈ కార్యక్రమానికి కూడా చాలా పెద్ద యెత్తున నిధులు రాబోతున్నాయి. గౌరవ సభ్యులు మరి ప్రత్యేకంగా అడిగినారు వాల్యు అడిషన్ కోసం కోసం మీరు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఏమిటి అని అడిగారు. మొన్ననే గౌరవ ముఖ్య మంత్రి ఒక నిర్ణయం తీసుకున్నారు. మన రాష్ట్రంలో ఈ ఫుడ్ processing కు బాగా ప్రాధాన్యత నివ్వాలి. ఒక ప్రత్యేకమైనటువంటి ఒక డిపార్టుమెంటును తయారుచేయాలనేటటువంటి ఆలోచన చేశాం. ఇతర రాష్ట్రాలల్లో కూడా ఏవిధంగా జరుగుతుందో చూసినాం. భారత ప్రభుత్వం తో కూడా మాట్లాడిన తరువాత నన్ను, కొంత మంది అధికారులను పంపినారు. పోయి వచ్చిన తరువాత మేము రెకమెండీషన్స్ ఇచ్చినాము. మార్కెటింగ్ శాఖతో ఈరోజు value additions సంబంధించి ఫుడ్ processing సంబంధించి ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకుని ఈరోజు దాన్ని strengthen చేయాల్సినటువంటి అవసరం వుంది. భారత ప్రభుత్వం దగ్గర కూడా ఈరోజు 5,000 కోట్ల రూపాయలు డబ్బులు వున్నాయి. దాన్ని పెద్ద యెత్తున తీసుకువచ్చి ప్రవేటు వాళ్లను కూడా ప్రోత్సహించి రైతులకు వాల్యు అడిషన్స్ వచ్చేటటువంటి విధంగా చేయాలనేటువంటి ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నాం. మేము అధికారంలోకి వచ్చిన సంవత్సరం దాదాపు తొమ్మిది సహకార బ్యాంకులు మూత పడ్డాయి. వాటి revival కోసం దాదాపు 900 కోట్ల రూపాయలు ఈ రాష్ట్రం ఖర్చుపెట్టినాము. Revival చేసినాము. అంతే కాకుండా వైద్యనాథన్ కమీషన్ నుంచి దాదాపు 1200 కోట్ల రూపాయల డబ్బు తీసుకుని వచ్చి ఈరోజు అన్ని సహకార బ్యాంకులు బాగా పనిచేసేటట్టు రైతులకు మేము అందుబాటులోనికి తెచ్చాం . Stamp duty కూడా మూడా లక్షల రూపాయల వరకు కూడా రైతులు అప్పులు తీసుకోవడానికి stamp duty క్రింద ఒక్క రూపాయి కూడా కట్టే పని లేదు. సీడ్ మీద VAT వుండేది. నాలుగు శాతం వుండేది. దాన్ని మాఫీ చేసినాం. మార్కెట్ సెస్ వుండింది. దాన్ని కూడా మాఫీ చేసినాం. ఈ విధంగా రైతులకు కావల్సినటువంటి అన్ని సహకారాలను కూడా ఈ ప్రభుత్వం అందిస్తుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.30

స్టాంపు డ్యూటీ రూ.3 లక్షల వరకూ రైతులు అప్పు తీసుకున్నది ఒక్క రూపాయి కూడా కట్టే పని లేదు. ఎగ్జంప్ట్ చేశాము. సీడ్ మీద వ్యాట్ 4% ఉండేది. దానిని మాఫీ చేశాము. మార్కెట్ సెస్సును మాఫీ చేశాము. ఈ విధంగా రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలనూ ఈ ప్రభుత్వం అంది స్తోందని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. కమలాకర రావు : సార్. మీ ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేసేది, విత్తనాలు, ఎరువులు, భూమి సాంద్రత గురించి గ్రామాలలో, మండలాలల్లో ల్యాబ్స్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా? వాటి అవసరం ఉంది. పరిశీలిస్తారా? కిసాన్ క్రెడిట్ అని సెంట్రల్ గవర్నమెంటు స్కీము ఉంది. దాని అవసరం పెద్దగా లేదని మంత్రి గారు ఒక సందర్భంలో అన్నారు. దానిని రివైవ్ చేయ వచ్చా? రివైవ్ చేస్తే సామాన్య ప్రజలకు అనుకూలంగా ఉంటుంది.

శ్రీ డి. రామిరెడ్డి : మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు, సంతోషం. అగ్రికల్చర్‌ను ప్రోత్స హిస్తున్నందుకు సంతోషం. కొన్ని గ్రామాలలో ప్రస్తుతం ఎట్లా వుందంటే, క్వాలిటీ స్టాఫ్ గ్రామాలలో

సలహా లిచ్చేవారు లేరు. అగ్రికల్చర్ మీద తక్కువగా ఉన్నారు. కారణం, ఈ మధ్యకాలంలో కోస్టల్‌లో వచ్చిన ఇబ్బంది కావచ్చు. ఇప్పుడైనా సరే. క్వాలిఫైడ్ అధికారులు అగ్రికల్చర్ మీద , హార్టీ కల్చర్ మీద వేయడానికి చర్యలు తీసుకుంటారా? అలాగే, నకిలీ విత్తనాలకు గుంటూరు జిల్లా బాగా ప్రసిద్ధి. దాని మీద తగు చర్యలు తీసుకుని, నకిలీ విత్తనాలు రాకుండా, నకిలీ క్రిమిసంహారక మందులు రాకుండా ఏం చర్యలు తీసుకుంటారు?

డా. కె . నాగేశ్వర్ : మద్దతు ధర గురించి, అందరం అడుగుతున్నాం. కాని రాష్ట్ర రైతాంగంలో 80 నుంచి 86 శాతం సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. వీరికి మద్దతు ధర ఉపయోగ పడదు. కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ ఉపయోగపడుతుంది. నేను ప్రభుత్వాన్ని అడిగేది, మీరు అధికారంలోకి వచ్చేక వరికి గాని, పసుపు, మిర్చి వాటికి ఎకరానికి ఖర్చు ఎంత పెరిగింది, ఏఏ ఉత్పాకాల మీద వ్యయం ఎంత పెరిగింది, ప్రభుత్వం వాటి మీద తీసుకున్న చర్యలు ఏమిటి? గవర్నమెంటు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు చాలా సంతోషం. ఆర్థిక సర్వే 11వ ప్రణాళికలో 2007-08 లో 5% వ్యవసాయరంగంలో వృద్ధి రేటు సాధించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. గవర్నరు గారి ప్రసంగంలో 4.5% వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు అని పేర్కొంది. బడ్జెటు ప్రసంగంలో అచీవ్డ్ టార్గెట్ 4% గ్రోత్ రేట్ అన్నారు. నాకు అర్థం కానిది, ఈ ప్రభుత్వం 3 డాక్యుమెంట్సులో 3 రకాల వృద్ధి రేట్లు ఉంటాయా? రేపు వచ్చే డాక్యుమెంట్సులో 3.5% కి తగ్గే ప్రమాదం ఉందా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, సాయిల్ టెస్టింగ్ కోసం గౌరవ సభ్యులు ప్రస్తావించారు. అన్ని జిల్లాలలో సాయిల్ టెస్టింగ్ లేబరేటరీలను అధునాతనం చేయడం జరిగింది. ఇటీవల భారత ప్రభుతం కూడా మొబైల్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్‌కు తోడ్పాటు ఇస్తామని చెప్పారు. దాదాపు రూ.75 కోట్లు దానికి కేటాయించడం జరిగింది. మన రాష్ట్రానికి కూడా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాము. అదీ కాకుండా సాయిల్ టెస్టింగ్ కిట్స్ ఇప్పటికి 25 వేలు ఇచ్చాము. ఆదర్శ రైతులకు మరో 25 వేలు ఇవ్వబోతున్నాం. అంటే ఈ రాష్ట్రంలో 50 వేల సాయిల్ టెస్టింగ్ కిట్స్ క్షేత్ర స్థాయిలో, గ్రామాలలో ఉంచబోతున్నాము. రూ.5 నుంచి రూ.10 కంటే ఎక్కువ ఖర్చు రైతుకి కాదు. దాని మీద పూర్తి ట్రైనింగ్ ఇచ్చి చేయడం జరుగుతుంది. చాలా సింపుల్ టెస్టు. పెద్ద ఎనాలసిస్ కావాలంటే ల్యాబ్స్‌కి తీసుకువచ్చి చేయడానికి అవకాశం ఉంటుంది.

కిసాన్ క్రెడిట్ కార్డ్సు గురించి అడిగేరు. ఇప్పటికే నా వద్ద లెక్కల ప్రకారం 70 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం జరిగింది. 1 కోటి 15 లక్షల మంది రైతులు స్టేట్‌లో ఉంటే దాదాపు 90 లక్షల మంది అప్పులు తీసుకున్నారు. 70 లక్షల మందికి కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం జరిగింది. మిగిలిన వారికి కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాం.

స్టాఫ్ గురించి అడిగేరు. గత 9 సంవత్సరాలలో ఒక్క అగ్రికల్చర్ ఆఫీసరు పోస్టుని కూడా ఫిలప్ చేయలేదు. యూనివర్సిటీలలో చేయలేదు. మా ప్రభుత్వం వచ్చేక అగ్రికల్చర్ ఆఫీసర్సు పోస్టులన్ని ఫిలప్ చేశాము. ఏఇవోల పోస్టుల్ని ఫిలప్ చేశాము. దాదాపు 400 పోస్టులను యూనివర్సిటీలలో ఫిలప్ చేయడం జరిగింది. మళ్లీ రిటైర్ అయిన వాళ్ల పోస్టులు ఖాళీ అయ్యాయి. మొన్ననే ముఖ్య

మంత్రి గారు ఒక సమావేశంలో విధాన పరమైన నిర్ణయాన్ని ప్రకటించారు. మళ్లీ ఖాళీ అయిన పోస్టు లన్నీ భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకున్నాము.

నకిలీ విత్తనాల గురించి ప్రస్తావించారు. నకిలీ విత్తనాలు లేకుండా చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నాము. క్రిమినల్ కేసులు పెట్టి, 57 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఎవ రినీ విడిచిపెట్టే ప్రసక్తే లేదు. ఎవరినీ విస్మరించడం లేదు. అందువల్ల అవి బాగా తగ్గేయి. కారణం, ఒక పక్క మేము కఠినంగా వ్యవహరించడమే. రెండవది, రైతులలో అవగాహన తీసుకురావడం. కాబట్టి, ఈ విత్తనాల వల్ల నష్టపోయాము అంటే ఏమీ చేయలేము. ఎప్పుడు మేము సహాయం చేయ వచ్చునంటే, ధృవీకరణ బిల్లుతో సహా వస్తే, మేము తప్పకుండా ప్రొటెక్షను ఇస్తాము. ఇప్పటికే కోట్ల రూపాయలతో రైతు సదస్సులు, రైతు చైతన్య యాత్రలు పెట్టి రైతులలో మేలుకొలుపు తీసుకురావడా నికి జరిగింది. అందువల్ల, సన్న, చిన్నకారు రైతులు కూడా బిల్లులు లేకుండా విత్తనాలు కొనడం లేదు. అందువల్ల వాళ్ల ఇంట్రెస్టులను ప్రొటెక్టు చేయడానికి అవకాశం ఉంది.

ఈ రోజు ఒకటి మనవి చేయాలి. బి.టి. పత్తి విత్తనాలకు రూ.1850 దోచుకునేవాళ్లు. వాళ్ల మెడలు వంచి, రూ.750 కి ఆ విత్తనాలు అమ్మించే విధంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నాం. కేవలం ఈ ఒక్క రాష్ట్రంలోనే దీని వల్ల సంవత్సరానికి రూ.250 కోట్లు రైతులకు ఆదా అవుతోంది. ఇది ఒక గొప్ప ప్రయత్నం. దీనిని డా.రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం చేసింది.

అలాగే గ్రోత్ రేటు గురించి అడిగేరు. ఒక చోట 5% అని, 4.5% అని, ఇంకోచోట 4% ఉందని అన్నారు. దీని పరిస్థితి ఏమిటని అడిగేరు. అధ్యక్షా, భారత ప్రభుత్వం 4% కి అగ్రికల్చర్ గ్రోత్ రేటును తీసుకువెళ్లాలని దృఢ నిర్ణయంతో ఉంది. అందుకోసం దానికి సహకారం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ప్రత్యేకమైన నిధులు కూడా ప్రభుత్వం ఇవ్వాలని.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నేను అడిగింది, ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు. 2007-08 సంవత్స రంలో వ్యవసాయ వృద్ధి రేటు చెప్పమనండి. ఆర్థిక సర్వేకి, వృద్ధి రేటుకు తేడా వుంది. ఎట్లా నమ్మ మంటారు? వ్యవసాయ మంత్రి గారిని చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయచేసి మొన్న ఈ పరిస్థితి వచ్చినపుడు నేను రిలవెంట్ బుక్స్ తీసుకుని చెప్పాను. ప్రింటర్స్ మిస్టేక్ అని. ఎట్లా అంటే 4 పడాల్సిన చోట 4.5 పడింది. 9.5 పడా ల్సిన చోట 5, పాయింట్ 5 పడాల్సిన చోట 9.5 పడి క్రింద లైన్లో 4.5 పడింది. అది ప్రింటర్సు మిస్టేక్ అని నేను మొన్న చెప్పాను. తర్వాత ఎకనామిక్ సర్వేలో, ఏ సంవత్సరం అయినప్పటికి మీకు బాగా తెలుసు, 2 రకాల స్టడీస్ ఉంటాయి. మామూలు అంచనాలు వేసి చేయడం ఒకటి. రెండవది, క్విక్ సర్వేస్. ఆ సంవత్సరానికి సంబంధించి క్విక్ సర్వే అని ఏదో చేశారు. అందువల్ల కొంత వ్యత్యాసం వస్తుంది. ఈ ప్రభుత్వం కొన్ని అంకెలను తగ్గించి గాని, పెంచి గాని మోసం చేసే ఉద్దేశ్యం గాని కానే కాదు. ఉన్న వాస్తవాలను అందరూ అంగీకరించేలా మీ అందరి సలహాలు తీసుకుని ప్రభుత్వం తన కున్న ఆలోచన కూడా చెప్పి, వ్యవసాయ రంగాన్ని లాభదాయకమైన వృత్తిగా మార్చాలని కృషి చిత్తశు ద్ధితో చేస్తున్నాము.

ఉ. 10.40

ఇందాకే చెప్పాను. .5 అనేది 9. 5 పడాల్సిన చోట 9 పడి 4.5 పడాల్సిన చోట 4 పడింది. మీకు కావాలంటే, రేపు కానీ, మరెప్పుడైనా మా ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వారిని తీసుకువచ్చి మీతో మాట్లాడిస్తాను.

శ్రీ డి. రామిరెడ్డి : నకిలీ క్రిమిసంహారక మందులు తయారుచేసే ఫ్యాక్టరీలపై దాడి చేయించి, క్లోజ్ చేయించాలి. ఈ ఫ్యాక్టరీలను మూసివేయించడానికి ప్రభుత్వ చర్యలు తీసుకోవాలి.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నేను చెప్పేది ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ప్రింట్ ఎర్రర్ అంటే నేను కూడా అర్థం చేసుకొంటాను. కానీ మీరు దయచేసి చూడండి . మీరు రాష్ట్ర గ్రోత్‌రేటు 10.37అన్నారు. అది కరెక్టు ఉంది. సర్వీస్ సెక్టార్‌లో 11.57 ఉంది. ఎకనామిక్ సర్వేలో, బడ్జెట్ స్పీచ్‌లో సరిగానే ఉంది. కానీ, అగ్రికల్చర్ గ్రోత్ రేట్ కి వచ్చే సరికి, ఎకనామిక్ సర్వేలో 9.76 ఉంది. బడ్జెట్ స్పీచ్‌లో 8.3 ఉంది. ఇండస్ట్రియల్ సెక్టర్‌లో ఎకనామిక్ సర్వే ప్రకారం 8.26 బడ్జెట్‌లో 9.88 ఉంది. The discrepancy does not suggest an error. ప్రింట్ ఎర్రర్ ఉంటే I can understand. 4, 4.5 ఉంటే పదకండవ ప్రణాళికలో ఓవరాల్ గ్రోత్ రేటు 9.5% అని ఎకనామిక్ సర్వేలో ఉంది. తొమ్మిది శాతం అని గవర్నర్‌గారి స్పీచ్‌లో ఉంది. అగ్రికల్చర్ 5% ఉంది. 4.5 శాతం ఉంది. రెండు దిక్కుల ఎర్రర్ రాదు. నేను Planning Department వారిని అడిగాను. అడిగితే I stand by my economic survey అని వారి అభిప్రాయం చెప్పారు. Finance Department వారిని అడిగాను, We do not know about economic survey it is the business to the Planning అన్నారు. మీ రెండు శాఖలకు సంబంధం లేకపోయి ఉండవచ్చు కానీ మా రోశయ్య గార్కి ఇద్దరితో సంబంధం ఉందని చెప్పాను. మరి ఆయనేమి చేయాలని అన్నాను. అప్పుడు వారు you raise it in the Council అన్నారు. అందుకనే కౌన్సిల్‌లో రెయిజ్ చేశాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఒక వేళ పొరపాటు ఉంటే అంగీకరించడంలో మొట్టమొదటి వాడిని ఒకసారి మీతో కూర్చొని వారిని పిలిపిస్తాను. We will sit together, If necessary I will come prepared with a statement correcting my self. నాకు భేషజం లేదు. దీంట్లో ఏమైందంటే, అగ్రికల్చర్ అండ్ అల్లాయిడ్ సర్వీసెస్ కలిపితే ఒక పర్సంటేజీ వస్తుంది. ప్యూర్‌లీ అగ్రికల్చర్, అలాగే హార్టీకల్చర్ కలిపితే ఒక పర్సంటేజీ వస్తుంది. దీంట్లో అంత క్లారిటీ లేకుండా వచ్చింది. Agriculture and allied services కలిపితే 8.8 గ్రోత్ రేటు, హార్టికల్చర్ కలిపితే10.08% వచ్చింది. అంచనాలు వేయడంలో అప్పుడప్పుడు హ్యూమన్ మిస్టేక్స్ ఉంటాయి. రెండవది, అగ్రికల్చర్ ఇన్‌క్లూడింగ్ హార్టీకల్చర్ 10.78 this is for the year 2007-08 అలాగే, live stock 6.52, Forestry 2.15, fishing 5.19, Agriculture and allied services 8.38 టోటల్ కలిపితే GSDP 10.00 2006-07లో 8.87 ఉంది. నాదగ్గర ఇప్పుడు సమాచారం పూర్తిగా లేదు. తెప్పించుకొని మనం కూర్చొని సరిదిద్దుకొందాము.

MR.CHAIRMAN : Minister will have a discussion with you. Next Question

శ్రీ డి.రామిరెడ్డి : నకిలి ఎరువుల గురించి చెప్పాలి.

MR.CHAIRMAN : Next question. 152.

**ఓ.ఎన్.జి.సి. భారీ వాహనాల వల్ల రోడ్లు దెబ్బతినుట**

ప్రశ్న నెం. 152 (697)
శ్రీ గిడుగు రుద్ర రాజు

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 50 టన్నుల పైగా లోడ్‌తో ఓఎన్‌జిసి భారీ వాహనాలు నడుపుతున్నందున కోనసీమ ప్రాంతం రోడ్లు బాగా దెబ్బతింటున్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, అట్టి వాహనాలను నియంత్రించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ) అట్టి రోడ్లు, కల్వర్టుల నిర్వహణ కోసం ఒఎన్‌జిసి నుండి నష్టపరిహారాన్ని వసూలు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?

<u>రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ టి. జీవన్‌రెడ్డి )</u>

అ ) అవునండీ.

ఆ) మోటారు వాహనాల చట్టం క్రింద భారీ వాహనాలను నడపడం పై ప్రభుత్వం రవాణా శాఖ చర్య తీసుకుంటున్నది.

ఇ) లేదండి.

★★★

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, కోనసీమ ప్రాంతం గోదావరి పాయల మధ్య ఉంటుంది. ఈ ఏరియాలో లుజ్ సాయిల్ ఉంటుంది. ఓఎన్‌జీసీ వారు 50 నుండి 150 టన్నుల వాహనాలను ఇక్కడ ఉన్న రోడ్లపై తిప్పిడం వల్ల రోడ్లు అధ్వాన్నంగా తయారౌతున్నాయి. ధవళేశ్వరం నుండి క్రింద ప్రాంతంలో ఒక ప్రక్క కెనాల్, మరో ప్రక్క రోడ్డు ఉంటుంది. లూజ్ సాయిల్ కావడం వల్ల రోడ్లు పాడై పోతున్నాయి. దీని విషయంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆర్ అండ్ బి వారు రోడ్లు వేస్తు న్నారు, వేసిన కొద్ది రోజులకే అవి హెవీ వెహికిల్స్ వెళ్లడం వల్ల పాడైపోతున్నాయి. మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం కేసుల పెడుతున్నట్లు వారు చెప్పారు. ఇప్పటి వరకు ఎంతమందిపై కేసులు పెట్టడం జరిగింది. పెడితే ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నారు. ఓఎన్‌జీసీ. వారు రాయల్టీ ఏమైనా చెల్లిస్తున్నారా? స్టేట్ వైడ్‌గా రాయల్టీని తీసుకోవడం వల్ల, ఇక్కడ వచ్చిన సొమ్ము వేరే చోట ఖర్చు చేయడం జరుగుతోంది. మా ప్రాంత రోడ్లని డెవలప్ చేయడానికి ఈ సొమ్ము ఖర్చు చేయడానికి ఇస్తారా. గతంలో ఒక్కో నియోజకవర్గానికి ఇన్ ప్రిన్సిపుల్ రూ. 50. లక్షలు ఇస్తామని ముఖ్యమంత్రి గారి వద్దకు వారు వచ్చి అంగీకరించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు అటువంటి చర్యలు ఏమీ జరగలేదు. కోనసీమలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు, కల్వర్ట్స్ పాడైనాయో చెప్పాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఓఎన్‌జీసికి సంబంధించిన భారీ వాహనాలను నడపడం వల్ల రోడ్ల నాణ్యత దెబ్బతింటున్నమాట వాస్తవం. ప్రత్యేకించి రోడ్ల మరమ్మత్తులకుగాను ఏ విధమైన సెస్ చెల్లించడం లేదు. ఓఎన్‌జీసి వాహనాలు కోనసీమలో 21 రోడ్లపై 191.78 కి.మీ. లెంథ్ వరకు వారు వాహనాలు నడపడం జరుగుతోంది. వాస్తవంగా దెబ్బతిన్న రోడ్లకి గాను ప్రస్తుతానికి 66.63 కి.మీ.లకి సంబంధించిన రోడ్లను 10.25 కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేయడం జరిగింది. ఇంకా16.45 కి.మీల లెంథ్‌కి సంబంధించి రూ. 3.30 కోట్ల రూపాయలతొ రోడ్ల మరమ్మత్తులు పురోగతితో ఉన్నాయి. ఓవర్‌లోడ్‌తో వస్తున్న వాహనాలపై చర్య తీసుకొనే అధికారం రవాణా శాఖకే ఉంది. అది వేరే శాఖకు సంబంధించింది కాబట్టి వారు తీసుకొంటున్న చర్యల వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. భారీ వాహనాలు ఆపరేట్ చేయడం వల్ల ఆర్ అండ్ బి శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. రోడ్డుని ఏ విధంగా రిస్ట్రిక్ట్ చేయాలా అన్నది ఒకటి. రెండవది ఈ దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు ప్రత్యేకించి ఓన్‌జిసి నుండి ఏదైనా ఆర్ అండ్ బి శాఖకి సెస్ రూపంలో, లేక రోడ్ల మరుమ్మత్తు భారం ఓఎన్ జీసి భరించే విధం పరిశీలిస్తున్నాము. రోడ్డు నిర్వహణకి ఆర్ అండ్ బి శాఖ చిత్తశుద్ధితో వారి భారం ప్రభుత్వం పై పడుతోంది. ప్రత్యేకంగా ఆర్ అండ్‌బి శాఖకు ప్రత్యేకమైన సెస్ రాకుండా ఉన్నప్పటికి ఉన్న రోడ్లను కాపాడడం అన్నది బాధ్యతగా భావించి 13.55 కోట్లు వెచ్చించి 83కి.మీ. రోడ్డు తీర్చిదిద్దడం జరిగింది. వంద కి.మీ. మాత్రం ఆర్డినరీ రిపేర్స్ చేయడం జరిగింది. ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తాము.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, అనంతపూర్ జిల్లాలోని కళ్యాణదుర్గం, గుత్తి, అనంతపురం లలో హెవీ మైనింగ్ లారీలు వెళ్లడం వల్ల రోడ్లు పాడౌతున్నాయి. ఆర్ అండ్ బి వారు మెయింటేన్ చెస్తే ఆరు నెలల్లో రిపేర్స్‌కి రావడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతోంది. మంత్రిగారు ప్రత్యేకమైన చర్యలు తీసుకొని వారి బారి నుండి ఈ రోడ్లను కాపాడడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ బి. చెంగల్‌రాయుడు: అధ్యక్షా,రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మంత్రి గారు 50 టన్నుల వరకు లోడ్ తీసుకొని వెళుతున్నట్లు చెప్పారు. అంత లోడ్ తీసుకువెళ్లడానికి చట్టం పర్మిట్ చేస్తుందా? దానికి ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ గారు ప్రక్కనే ఉన్నారు. వారు సమాధానం చెపితే బాగుంటుంది. ఈ ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయలు ఆదాయం రావడానికి అవకాశం ఉంటుంది.

ఉ.10.50

9 టన్నులు, 17 టన్నుల లోడ్ రెస్ట్రిక్ట్ చేసి ట్రాన్స్‌పోర్టు జరుగుతున్నది. యూజ్యువల్‌గా తీసుకుపోతే ప్రభుత్వానికి రూ. 5 వేల కోట్లు ఆదాయం వచ్చే అవకాశం వుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అధ్యక్షా, కృష్ణాజిల్లాలో ఎన్ని కిలోమీటర్లు ఓఎన్‌జిసి వాహనాలు నడుస్తున్నాయి? ఆ రోడ్ల పరిస్థితి ఎలా ఉంది? ఆ రోడ్లను బాగు చేయడానికి ఏమైనా మంత్రి గారు ఏమైనా ఆలోచన చేస్తున్నారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇప్పటి వరకూ ఇలాంటి నష్టం చేసిన వారిపైన ఏవైనా చర్యలు తీసుకున్నారా అన్న విషయాన్ని మంత్రి గారిని అడుగుతున్నాను. ఉదాహరణకు మా నల్గొండ జిల్లా వలిగొండలో పురాతనమైన బ్రిడ్జీలు ఉన్నాయి. ఓవర్ లోడ్ వేసుకున వాహనాలు పోవడం వల్ల అక్కడ బ్రిడ్జ్ కూలిపోయింది. అది కూలి పోవడానికి కారకులైన వారిపైన ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఇది చాలా దారుణమైన విషయం దీని గురించి మంత్రి గారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ టి. జీవన రెడ్డి : అధ్యక్షా, కోస్తా ప్రాంతంలో ఓఎన్‌జిసికి సంబంధించి గాని, రాయలసీమలో మైనింగ్‌కు సంబంధించి గాని, తెలంగాణా ప్రాంతంలో సాండ్‌కు సంబంధించి గాని, ఓవర్‌లోడింగ్ వెహికల్సు మూవ్‌మెంట్ వల్ల రోడ్ల నాణ్యత దెబ్బతింటుందనే మాట వాస్తవం. లోడ్ రిస్ట్రిక్ట్ చేయడానికి కొంత మేరకు రవాణాశాఖకు నిబంధనలకు అనుగుణంగా అధికారాలున్నాయి. సింగిల్ యాక్సిల్, అలాగే డబుల్ యాక్సిల్ వెహికల్సుకు ఏ విధంగా లోడ్ క్యారీ చేయవచ్చు అనే నిబంధనలు రవాణాశాఖకు ఉన్నాయి. రవాణా శాఖ వారు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నప్పటికీ కూడా, రోడ్ల నాణ్యతకు సంబంధించి మనం గమనించాలి. ప్రత్యేకమైనటువంటి సెస్సు విధించగలిగితే బాగుంటుందని, ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమే.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, వెహికల్సు లోడ్ క్యారీ చేయడంలో 2 యాక్సిల్స్, 4 యాక్సిల్స్, 6 యాక్సిల్స్, 8 యాక్సిల్స్ వరకూ ఉంటాయి. ఆ విధంగా 8 యాక్సిల్సు వరకూ ఉన్నప్పుడు 80 టన్ను వరకూ లోడ్ క్యారీ చేయవచ్చు. దానిన రిస్ట్రిక్ట్ చేయడానికి చట్టంలో నిబంధన ఏమీ లేదు. అయితే అక్కడ రోడ్సు వెయిట్ 10 టన్ను క్యారీ చేయడానికి అవకాశం ఉంటే, ఈచ్ యాక్సిల్ కెన్ బేర్ 10 టన్ను . ఈ క్వల్‌గా డిస్ట్రిబ్యూట్ అవుతుంది కాబట్టి రోడ్సుకు దానివల్ల యాక్సిల్సు కనుక ఎక్కువ ఉండి , వెయిట్ రోడ్సు క్యారీ చేయగలిగే పర్మిజబుల్‌గా ఉంటే మాత్రం ఖచ్చితంగా దానివల్ల రోడ్సు డ్యామేజ్ అయ్యే అవకాశం లేదు. ఎందుకంటే ఈచ్ యాక్సిల్‌కు 10 టన్స్ లోడ్ పర్మిజబుల్ కాబట్టి . అంతకు మించి వెయిట్ వేస్తే మాత్రం యాజ్ పర్ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఖచ్చితంగా రవాణా శాఖ వెహికల్సును సీజ్ చేయవలసి ఉంటుంది. ఈ మధ్య మీరు చూశారు. సాండ్ గానీ, మైనింగ్ గానీ ఈ విధంగా చేసిన వాటిపై కేసులు పెట్టడం చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కాబట్టి ఈ విధంగా మనం చూసి ఖచ్చితంగా అలాంటి వాటిపై కేసులు పెడుతున్నాం .

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు పాత రోడ్లన్నీ కూడా 10 టన్నులు, 15 టన్నులకు సరిపోయే రోడ్సు ఫార్మ్ చేశారు. కానీ ఈ రోజు గవర్నమెంటు ఆపరేటర్సే ఒకేసారి ఎక్కువ లోడ్ ఒకే సారి తీసుకు పోవడానికి హెవీ వెహికల్సు కొనుక్కుంటున్నారు. దానివల్ల ఆ బరువును మోసే సామర్థ్యం పాత రోడ్లకు లేదు కాబట్టి, కొత్తగా వేసే రోడ్సు అయినా బాగా స్ట్రెంగ్త్‌న్ చేస్తే బాగుంటుంది. ఇంక పెట్రోల్ రేట్సు , డీజిల్ రేట్సు పెరుగుతున్నాయి. శాలరీలు పెరుగుతున్నాయి. యాక్సిల్స్ పెరుగుతున్నాయి కాబట్టి , పెద్ద పెద్ద రోడ్లు ఉండేలా, రోడ్సును స్ట్రెంగ్త్‌న్ చేసి, అవి పాడుకాకుండా, ఎక్కువ బరువు మోయగలిగే విధంగా రోడ్సును డిజైను చేయాలని , కాబట్టి రోడ్సు డిజైనులో మార్పు చేసేందుకు ఆర్ అండ్ బి శాఖ చర్యలు తీసుకోవాలి.

అధ్యక్షా, మొన్నటి వరకూ 10 టైర్సు, 12 టైర్సు వెహికల్సు పాస్ చేసే అవకాశం ఉండేది. ఇప్పుడు 12 టైర్సు వేసి 25 టన్నుల వరకూ లోడ్ క్యారీ చేస్తున్నారు. కాబట్టి రోడ్లు డ్యామేజ్ అవుతున్నాయి. కాబట్టి రోడ్సును ఆర్ అండ్ బి వారు ఆ లోడ్‌ను క్యారీ చేయగలిగే విధంగా డిజైన్ చేయాలి. బాగా లేయర్సు వేయడం కాని, కొత్త కొత్త టెక్నాలజీ గానీ ఉపయోగించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోడ్సు తవ్వడం నిరంతరం జరుగుతోంది. ఎప్పుడో ఒకప్పుడు తవ్వడం అంటే ఫర్వాలేదుగానీ, సంవత్సరం పొడవునా రోడ్లను తవ్వుతూనే ఉంటారు. ఈరోజు సభలో ఇద్దరు మినిస్టర్స్ ఉన్నారు. రవాణా మంత్రి గారు మరియు ఆర్ అండ్ బి మినిష్టర్సు. మొన్న విజయవాడలో రోడ్ యాక్సిడెంట్ అయితే, 12 గంటల పాటు ట్రాఫిక్ ఆగిపోయింది. చాలా మందికి ఇబ్బంది అయింది. పది , పదిహేను కిలో మీటర్సు కూడా వెళ్లలేకపోయాం . వెనుకకు రావడం జరిగింది. ఎందుకు చెబుతున్నానంటే అధ్యక్షా, ఈ విధంగా రోడ్డు ప్రమాదం జరిగితే , అక్కడ ట్రాఫిక్ ఇబ్బంది తొలగించేందుకు గాను ముందుగానే వ్యవస్థ అక్కడ ఉండాలి. వెంటనే ఆ వ్యవస్థ ఉంటే అక్కడ ట్రాఫిక్ క్లియర్ చేయడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాని అలా కాకుండా తర్వాత రావడం జరుగుతోంది. అందువల్ల ప్రమాదంలో చాలా మందికి చాలా ఇబ్బంది కలుగుతోంది. లేదా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తున్నది. తగు చర్యలు తీసుకుంటే బాగుంటుంది. రోడ్సును బాగు చేయడంలో కూడా ఒక ప్రణాళిక వేసుకుని చేస్తే బాగుంటుంది. దీనిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. జీవన రెడ్డి : అధ్యక్షా, సభ్యులు మోహన రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు హోం మినిష్టరు గారు వచ్చి సమాధానం చెప్పవలసి ఉంది. ఎందుకంటే, రోడ్ల తవ్వకానికి సంబంధించో, మరమ్మత్తులకు సంబంధించో , ఓవర్‌లోడుకు సంబంధించో ప్రశ్న మీరు అడిగితే మా ఇద్దరిలో ఎవరో ఒకరు సమాధానం చెప్పగలుగుతాము. కాని వారు యాక్సిడెంటు, అనుకోని పరిస్థితులలో సంభవించి ట్రాఫిక్ నిలచి పోతే మరి హోం మినిష్టరు గారు క్లియర్ చేయవలసి ఉంటుంది. ఇది తప్పకుండా వారి దృష్టికి తీసుకు పోతాను. ఎక్కడెక్కడ అనుకోని విధంగా ప్రమాదాలు జరిగి , ప్రత్యేకమైన పరిస్థితులలో ట్రాఫిక్ నిలచిపోతే వాటిని వెంటనే క్లియర్ చేయడానికి క్రేన్స్ అవీ ఏర్పాటు చేయడానికి మోర్ పర్టిక్యులర్ ఆన్ నేషనల్ హైవేస్‌లో తప్పకుండా నేను మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది. తగు చర్యలు తీసుకోవలసిందిగా తెలియజేస్తాము. ఇలాంటి పరిస్థితులలో ట్రాఫిక్ నిలచి పోకుండా , క్రేన్సు అవీ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకో వలసిందిగా తెలియజేస్తాము. ఎలాగైతే మెడికల్ సర్వీసెస్‌లో 108 మనం ఎమర్జెన్సీ సర్వీసులో ఉపయోగించుకుంటున్నామో , ఆ నెంబరును ఇంట్రడ్యూస్ చేసుకున్నామో , అలాగే ఈ ట్రాఫిక్ నిలచిపోయే సందర్భంలో కూడా వియ్‌విల్ ఆస్క్ హోం మినిష్టర్. అలాగే రోడ్ల నాణ్యతకు సంబంధించి , లోడ్ క్యారీయింగ్ లో రిస్ట్రిక్ట్ చేసే విధంగా ఈచ్ యాక్సిల్ ఎంత లోడును క్యారీ చేయగలుగుతుందో , ఆ లోడును డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. రోడ్ల నాణ్యతకు సంబంధించి, అది ఎంత లోడును మోయగల సామర్థ్యం కలిగి ఉందో, అంతమేరకే లోడును క్యారీ చేసే విధంగా వెహికల్సు రవాణాను రిస్ట్రిక్ట్ చేయగలిగితే, రోడ్సు దెబ్బతినకుండా ఉంటాయి. రోడ్సు డిజైనింగ్ ప్రకారం లోడును క్యారీ చేయగలిగేలా రవాణాను రిస్ట్రిక్ట్ చేస్తే బాగుంటుంది. ఓవర్ లోడ్ మూలంగా రోడ్లకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రత్యేకంగా

కోస్తాలో ఓఎన్‌జిసి, రాయలసీమ ప్రాంతంలో మైనింగ్, తెలంగాణాలో ఇసుక రవాణాల మూలంగా రోడ్లు దెబ్బతింటున్న మాట వాస్తవం . రవాణా శాఖ ద్వారా లోడ్ క్యారీయింగ్ రిస్ట్రిక్షన్ పెడితే , ఆ విధంగా చర్యలు చేపట్టడం మంచిది. దానితోబాటు, వారు అడిగిన విధంగా కేసులకు సంబంధించి 2006-07 సంవత్సరానికి సంబంధించి 14 వేల ఓవర్ లోడ్ కేసులు బుక్ చేయడం జరిగింది. 3,413 వెహికల్సును సీజ్ చేయడం జరిగింది. 1,800 కేసులు ట్రాన్స్‌మిషన్ లాక్ చేయడం జరిగింది. వీటిపై 87.78 లక్షల రూపాయల పెనాల్టీ కూడా వేయడం జరిగింది. అలాగే కోర్టు ఫీజు దాదాపు రూ. 10 కోట్లు వరకు కలెక్టు చేయడం జరిగింది. రెవెన్యూ సెస్సు దాదాపు రూ. 11.25 కోట్లు వరకూ సమకూరింది.

ఉ. 11.00

Vehicles seized 2,945, No.of Procecution cases launched 1,008, పెనాల్టీ ఇంపోజ్ చేసింది రూ.85.97 లక్షలైతే, కోర్టు ఫీజ్ కలెక్ట్ చేయడం జరిగింది రూ.7.94 కోట్లు. ఈవిధంగా 2006-07 సంవత్సరానికి గాను రూ.8.80 కోట్ల వరకు రెవెన్యూ సమకూర్చుకోవడం జరిగింది. ఈ విధంగా 2007-08 సంవత్సరానికి సంబంధించి జనవరి వరకు రూ.21,088 కేసులు బుక్‌చేయడం జరిగింది. అట్లాగే, 9,922 వెహికల్స్‌ను సీజ్ చేయడం జరిగింది. With regard to collection of penalty amount in the case of vehicles already seized, కోర్టు ఫీజ్ కలెక్ట్ ఏదైతే వుందో, రూ.13.94 కోట్లు అంటే మొత్తం రూ.14.60 ఇవన్నింటికీతోడు ఏదైతే వుందో, దీనితోనే ఈ సమస్య పరిష్కారమని కాదు. ప్రధానంగా ఈ విధమైన హెవీ వెహికల్స్‌లు రోడ్డును రిస్ట్రిక్ట్ చేయడం ఒక వైపు, ఇంకొకవైపు ఇటువంటి movement పై ఏదైనా ప్రతేకమైన సెస్ విధించేటటువంటి అవకాశం ఉంటే, గౌరవ ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఈ సమస్యను ప్రత్యేకంగా పరిశీలింపజేసిటువంటిది ఏదైనా వారు కనుగొన్నట్లయితే రోడ్లు బెటర్ మెయిటెంగ్ చేసేదానికి అవకాశం ఉంటుంది. దానిని కూడా తప్పకుండా పరిశీలిస్తామని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః వలిగొండ బ్రిడ్జ్ గురించి చెప్పండి సార్.

SRI T. JEEVAN REDDY : With the permission of the Chair, వలికొండ బ్రిడ్జ్‌కి సంబంధించి, అది లైఫ్ అయిపోయింది. లైఫ్ అయిపోవడంతో, అక్కడ ఒక నూతన వంతెనను కూడా మేము మంజూరు చేయడమేకాదు, work is also in progress. సాధారణంగా, ఆ వంతెన పై వెహికల్స్‌ను allow చేయాల్సింది కాదు. అన్-టైమ్‌లో వెహికల్ movement కావడంతో ఆ బ్రిడ్జ్ పడిపోయింది. But in fact, ఆ వంతెన లైఫ్ అయిపోయింది. దాని స్థానే క్రొత్త వంతెన మంజూరు పొంది, వర్క్ కూడా లాంగ్ బ్యాక్ అబౌట్ 6 నెలల క్రితం వర్క్ కూడా ప్రారంభించాము. Work is also in progress. రాబోయే మూడు, నాలుగు మాసాల లోపల నూతన వంతెన నిర్మాణం పూర్తిచేసుకొని దానిని రిపేర్‌చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఆ వంతెన కూలడానికి కారణమైన ఆ వాహన యాజమాన్యంపై ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి.జీవన్ రెడ్డిః ఆ వంతెన లైఫ్ అయిపోయిందని చెపుతున్నాను అండి.

శ్రీ చేరుపల్లి సీతారాములుః 20 సంవత్సరాల క్రితమే ఆ బ్రిడ్జ్ లైఫ్ అయిపోయింది. ఆ వాహనం ఓవర్ లోడ్‌తో రావడం వల్ల ఆ వంతెన కూలింది, వారిపై చర్య తీసుకోవాలి సార్.

శ్రీ టి.జీవన్ రెడ్డిః వెహికల్ ఏదైతే వుందో, ఓవర్‌లోడ్ మూవ్‌మెంట్ ఏపరిస్థితులలో చేయడం జరిగిందో, దానిపై కూడా తగువిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

Q.No. 153(754)

MR.CHAIRMAN: Question No. 153 postponed. Now, Question No. 154.

**జీవ క్రాంతి పథకం**

ప్రశ్న నెం. 154 (896)
శ్రీ రెడ్డిగారి వెంకటరామరెడ్డి,

గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పశు క్రాంతి పథకం మాదిరిగానే రాబోయే భవిష్యత్తులో జీవక్రాంతి పథకాన్ని (గొర్రెలు, మేకల కోసం) ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా వుందాః
ఆ) అయితే, ఈ పథకాన్ని ఎప్పటిలోగా ప్రారంభిస్తారుః
ఇ) పేద కుటుంబాలు ఎన్ని లబ్ధి పొందుతాయని ఆశించడమయింది?

గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ మండలి బుద్ధ ప్రసాద్)

అ) అవునండీ.
ఆ) ఈ పథకాన్ని ఫిబ్రవరి నెల నుండి అమలు చేస్తున్నాము. అమలు కాలం 2007-08, 2008-09.
ఇ) దారిద్ర్య రేఖకు దిగువన వున్న బి.పి.ఎల్ ఫ్యామిలీలు మొత్తం 48,333 కుటుంబాలు లబ్ధి పొందుతాయని ఆశించడమయింది.

శ్రీ రెడ్డిగారి వెంకటరామరెడ్డిః అధ్యక్షా, దీంట్లో 2007-08 నుంచి ఇంప్లిమెంటేషన్ అవుతుందని చెప్పారు. 2007-08లో ఏమైనా ఫ్యామిలీస్‌కి బెనిఫిట్ అయినాయా? రెండవది, ఈ స్కీము నిరుద్యోగులైన యువతకు అందేటట్లుగా చూస్తారా? తరువాత గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించి, మేకల పెంపకాన్ని తగ్గించినట్లయితే బాగుంటుంది కాబట్టి, ఆ విధంగా మీరేమైనా ప్రభుత్వం తరుపున చర్యలు తీసుకుంటారా?

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ః అధ్యక్షా, ప్రభుత్వం జీవక్రాంతి పథకం ద్వారా, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారి ఆర్థికస్థితిని మెరుగుపరచుటకై విత్తన పొట్టేళ్లను, గొర్రె పిల్లల పెంపక యూనిట్లను, అలాగే, గొర్రెల మరియు మేకల పెంపకం యూనిట్లను సరఫరా చేయుట ఈ జీవ క్రాంతి పథకం ద్వారా జరుగుతుంది. ఈ పథకం కూడా పశుక్రాంతి పథకంవలె గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీలో భాగం. దీనిని రాష్ట్రంలో నిర్ణయించబడిన కుటుంబాల వారి ఆర్థిక అభివృద్ధి కొరకు 50 శాతం సబ్సిడీతో మొత్తం 80 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నాము.

ఈ జీవక్రాంతి పథకంలో ప్రధానమైన అంశాలు ఏమిటంటే, గొర్రె పిల్లల పెంపకం యూనిట్లు 6 వేలు, విత్తన పొట్టేళ్ల యూనిట్లు 27 వేలు, అలాగే గొర్రెల మరియు మేకల పెంపకం యూనిట్లు 15,333 అంటే మొత్తం 48,333 మందికి లబ్ధి చేకూరేలాగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాము. దీనిలో ప్రత్యేకించి, లబ్ధిదారుల ఎంపిక అంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల నుండి, ముఖ్యంగా మొదటి నుండి గొర్రెల పెంపకాన్ని వృత్తిగా పెట్టుకొని, అంటే సాంప్రదాయ గొర్రెల కాపరులు వాటి యాజమాన్యంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత యిచ్చి ఎన్నిక చేస్తారు.

జిల్లాల వారిగా నిర్దేశించబడిన లబ్ధిదారుల సంఖ్య ప్రకారం, ప్రాథమిక గొర్రెల పెంపక సహకార సంఘం నుండి మరియు ఇతర కుటుంబాల వారినుండి కూడా లబ్ధిదారులను ఎంపిక చేయటం జరుగుతుంది. ఈ పథకాన్ని అమలు చేయటానికి జిల్లా స్థాయిలో, జిల్లా కలెక్టర్‌గారిని ఛైర్మన్‌గా పెట్టి. అలాగే ప్రాజెక్టు డైరెక్టర్‌గారిని జిల్లా గ్రామీణ అభివృద్ధి మెంబర్ కన్వీనర్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మండల స్థాయి కమిటీలను జిల్లా కలెక్టర్ గారు ఏర్పాటుచేస్తారు. ఈ మండల స్థాయి కమిటీలకి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి అధ్యక్షులుగా వుంటారు.

మొదట ఈ జీవక్రాంతి పథకాన్ని 25 శాతం సబ్సిడీ, అలాగే 10 శాతం మార్జిన్ మని ఇవ్వాలని నిర్ణయిండం జరిగింది. కాని ఎక్కువమంది గొర్రెల కాపరులు పేదవాళ్లు కావడంచేత, మరియు వారి అభ్యర్థన మేరకు సబ్సిడీని 50 శాతం వరకు పెంచాము. ఈ పథకం ఫిబ్రవరి-2008 నుండి అమలు చేయడం జరిగింది. అంటే లబ్ధిదారుల ఎంపిక ఫిబ్రవరిలో పూర్తిచేశాం. ఇప్పుడు మార్చి నెలలో ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. దానితోబాటు ఈ జీవక్రాంతి పథకం క్రింద గొర్రెల మార్కెట్ యార్డ్‌ల నిర్మాణం విత్తనపొట్టేళ్ల, గొర్రెపిల్లల పెంపకం మరియు గొర్రెల మరియు మేకల యూనిట్లసరఫరా జరుగుతుంది.

దీనిలో ప్రతి మార్కెట్ యార్డ్‌కి రూ.25 లక్షల గ్రాంట్‌గా, రాష్ట్రంలోని తూర్పు మరియు పశ్చిమ గోదావరి మినహా మిగతా అన్నీ జిల్లాలలో మార్కెట్ యార్డ్‌ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. దానిలో ప్రస్తుతం విత్తనపొట్టేళ్ల యూనిట్లకు గొర్రె పిల్లల పెంపకం యూనిట్లకు గొర్రెల మరియు మేకల యూనిట్లలన్నింటికీ 50 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. కనీసం 60 శాతం యూనిట్లు బి.సి కార్పోరేషన్ ద్వారా 40 శాతం యూనిట్లు డి.ఆర్.డి.ఏ ద్వారా అమలు చేయడం జరుగుతుంది.

## KOLLERU OPERATIONS

Q.No. 155 (1215)

MR.CHAIRMAN: With regard to Question No. 155, Members are not present. The answers are available on the Table of the House.

## విజయనగరం జిల్లా, కోడూరు గ్రామంలో మంచినీటి సమస్య

ప్రశ్న నెం. 156 (658)

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు

గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) విజయనగరం జిల్లా, బదంగి మండలం, కోడూరు గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య ఉన్నదన్న విషయం వాస్తవమేనాః

ఆ) సదరు గ్రామ ప్రజలు నీటి కోసం 5 కి.మీ ప్రయాణించాలన్న విషయం కూడా వాస్తవమేనాః

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటిః

ఈ) వేగవతి నది నుంచి నీటిని సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా ఉందాః అయితే, ప్రస్తుతం సదరు విషయం ఏ దశలో ఉన్నది?

గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు)

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ,ఈ) వేగవతి నది నుంచి నీటిని తీసుకోవడానికి రూ.90.00 లక్షల అంచనా వ్యయంతో ప్రాజెక్టు ప్రతిపాదనను తయారు చేయడమయింది. నిధుల లభ్యతనుబట్టి తదుపరి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ వాసిరెడ్డి వరదరామారావుః అధ్యక్షా, ఈ మంచినీటి పథకం కోడూరు గ్రామానికి 3 సంవత్సరాల నుంచి ఈ ప్రక్రియ జరుగుతుంది. ఈ రూ.90 లక్షల అన్నటువంటి ఎస్టిమేట్ 3 సంవత్సరాల క్రితం రూ.70 లక్షలు చేశారు, రూ.70 లక్షలు చేసిన తరువాత రు.10 లక్షల గ్రాంటు మంజూరు చేయడం జరిగింది. రూ.10 లక్షలతో పని చేయలేమని ఆ ఇంజనీర్ గారు ఆపివేస్తే, మళ్లా రూ.15 లక్షల ఇచ్చారు. రూ.15 లక్షలతో కూడా ఆ గ్రామానికి వీలుకానిదని చెపితే. మళ్లీ అడిగితే రూ.25 లక్షలు ఇచ్చారు. మొత్తం రూ.50 లక్షల ఇంజనీర్ దగ్గర పెట్టుకొని, ఇంతవరకు టెండర్ పిలవడం గాని, ఏవిధమైన చర్యలు తీసుకోలేదు.

తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, రూ.90 లక్షలు ఇవ్వడం జరుగుతుందా? పోనీ రూ.50 లక్షలతో టెండర్ పెలుస్తారా? ప్రతి సమ్మర్‌లో కూడా యం.ఆర్.ఓ టెండర్ ఇచ్చి, 5 కిలోమీటర్ల నుంచి మంచినీరు సప్లయి చేయడం జరుగుతుంది. అధికార పార్టీకి దాని వల్ల ఆ గ్రామంలో చాలా

నష్టం జరిగింది. ఆయన ఇన్‌చార్జ్‌గా ఆ జిల్లాలో ఉన్నారు. చాలాసార్లు వారి దృష్టికి కూడా తీసుకువెళ్లాము. దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఈ రూ.50 లక్షలకు టెండర్ పిలిపించే ప్రక్రియ చేస్తారా? లేదా మిగిలిన రూ.60 లక్షలు మంజురూ చేస్తారా? అన్న విషయాన్ని చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పనట్లుగా మొట్టమొదట రూ.10 లక్షలు 2005వ సంవత్సరంలో శాంక్షన్ చేయడం జరిగింది. రూ.10 లక్షలతో ఎటునుంచి పని మొదలుపెట్టాలో తెలియక, ఆ రోజున అధికారులు దాని మీద చర్య తీసుకోని మాట యదార్థం. దాని తరువాత మన ఏ.ఆర్.డబ్లు ప్రాజెక్ట్ క్రింద రూ.25 లక్షలు శాంక్షన్ చేశారు. మళ్లీ రీసెంట్‌గా ఇంకో రూ.15 లక్షలు ఏ.ఆర్.డబ్లు.యస్ క్రింద రిలీజ్ చేస్తున్నాము. దానితో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రూ.50 లక్షలు శాంక్షన్ అయ్యింది ఇప్పటికి. ఈ అమౌంట్‌తో pumping main వేగవతి నది నుంచి pumping main మొదలుపెట్టిస్తున్నాము. మిగతాది pumping main మొదలుపెట్టించి, దీనికి సంబంధించి అయిపోయిన తదుపరి next budget year ఏప్రిల్ నెల తరువాత వచ్చే బడ్జెట్‌లో స్లాగ్‌డాన్‌లో పెట్టి, బ్యాలెన్స్ రూ.40 లక్షలతో next seasonలో పూర్తి చేపిస్తామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

ఎందుకంటే ఇంతకుముందే రూ.50 లక్షల ఇచ్చేశాము కాబట్టి, ఈ pumping main అయిపోతుంది. ఓ.హెచ్.యస్.ఆర్ సంపు వాటికి సంబంధించిన బ్యాలెన్స్ రూ.40 లక్షలను కూడా తొందరలో చేపించి, ఆ ప్రాజెక్ట్ వచ్చే సీజన్‌లో, అంటే మరో 6,7 మాసాలలో పూర్తిఅయ్యేటట్లు ఏర్పాటు చేపిస్తాం.

ఉ. 11.10

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు:- ఈ వేసవి కాలానికి రూ.50 లక్షలతో ఇమ్మీడియట్‌గా చర్యలు తీసుకొని టెండర్లు పిలిచినట్లయితే డైరెక్టు పంపింగ్ ద్వారా వేసవిలో ఈ గ్రామానికి మంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. అది అయినా చేపడితే వచ్చే సీజన్ అంటే 2009 సీజన్ కాకుండా 2008 అంతంలోనైనా ఇది పూర్తి చేయాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను .

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు:- సార్, మూడు హబిటేషన్స్‌కు సంబంధించిన స్కీం ఇది. గౌరవ సభ్యులు కోడూరు గ్రామం గురించి అడుగుతున్నారు. కోడూరు విలేజ్ ముందు ఇంకా రెండు విలేజెస్ ఉన్నాయి. కోడూరు విలేజ్ చివరన ఈ స్కీంలో ఉన్న చివరి గ్రామం. అందువల్ల కోడూరు విలేజ్‌కి ఇమ్మీడియట్‌గా వాటరుకు ఆ డబ్బు ఖర్చు పెట్టి మిగతా రెండు గ్రామాలు కూడా NICC ఆపరేషన్స్‌లో ఉన్నాయి కాబట్టి ఆ రెండు గ్రామాలు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. తప్పకుండా మూడు హబిటేషన్స్‌కు సంబంధించి కూడా మేం తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులు అడిగింది కూడా పెద్ద విలేజే దాదాపు మూడు వేల పైన పాపులేషన్ ఉన్న విలేజ్. ప్రభుత్వం దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందులో సమ్మర్‌లో నీళ్లకు ఇబ్బంది లేకుండా గ్రామ ప్రజలకు నీళ్లు అందిస్తూ అలాగే స్కీంకు కూడా మేము ఇంపార్టెన్సు తీసుకుని వెంటనే పూర్తి చేయించడానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను, తప్పకుండా ఆ కార్యక్రమం పూర్తి అవుతుంది.

## RESERVATIONS TO DISABLED PERSONS

Q. NO. 157 (1343)

MR.CHAIRMAN:- Question No. 157 (1343) Members Ch.Vara Prasad, Pogaku Yadagiri , Palle Raghunatha Reddy, Members are not in the House. It is postponed and a copy of the answer is available on the Table of the House.

## అటవీకరణ కార్యక్రమం

ప్రశ్న నెం. 158 (1235)

సర్వశ్రీ

రుద్రరాజు పద్మరాజు,

పొంగులేటి సుధాకర్ రెడ్డి,

కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్

గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో రోజు రోజుకీ అటవీ ప్రాంతం వేగంగా క్షీణిస్తున్నదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి;

ఇ) అటవీకరణం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు) ః

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) అవునండీ

ఈ) 2002-2003 నుండి 2007-08 వరకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు క్రింద వన సంరక్షణ సమితీల ద్వారా కొన్ని చెట్లను పెంచడమయింది . తద్వారా, 92,462 హెక్టార్ల అటవీ ప్రాంతంలో పచ్చదనాన్ని వృద్ధి చేయడమయింది .

పైన పేర్కొన్నవే కాకుండా, ఉత్పాదకతను పెంచేందు కోసం 1,52,847 హెక్టార్ల అటవీ ప్రాంతంలో టేకు, టేకు కాని చెట్లు, వెదురు, ఎర్ర చందనం వంటి సహజ సిద్ధమైన అటవీ చెట్లను పెంచడమయింది .

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:- ఈ ఫ్రెష్ వాటరు తర్వాత అదే విధంగా సాల్ట్ వాటర్ మిక్స్ అయినటువంటి బ్లాకిష్ వాటర్‌లో పెరిగేటటువంటి మడడువులు Mangrove Forest అవి క్రిష్ణా గోదావరి డెల్టా ప్రాంతంలో ఉన్నటువంటి విస్తీర్ణం ఎంత తర్వాత ఈ మధ్య కాలంలో indiscriminated గా develop చేసినటువంటి shrink culture activity వల్ల ఈ మడడువులను నరికి వేశారనేటటువంటి వాదన గట్టిగా వినబడుతుంది. అది నిజమేనా? మూడవది Mangrove re-

generation activity క్రింద ఎక్కడైతే మడడవులుస నరికివేయబడ్డాయో ఆ ప్రాంతాలలో re-generation programme take-up చేయబడ్డది అనే మాట కూడా వినబడ్డది . అది ఎంత వరకు వాస్తవం? ఎంత విస్తీర్ణంలో చేయబడింది?

శ్రీ రుద్రరాజు పద్మరాజు:- అధ్యక్షా, అసలు రాష్ట్రంలో what is the extent of land at the moment in the entire state and రెండవది ఏమిటంటే ఈ మధ్య పత్రికలలో కూడా చూస్తున్నాం పుంఖాలు పుంఖాలుగా అనేక కథనాలు కూడా వస్తున్నాయి. ఈ అటవీ సంపదను అంతా కూడా అక్రమంగా రవాణా జరుగుతుందన్న విషయం మరియు దానికి సంబంధించిన డిపార్టుమెంటు ఏం చర్యలు తీసుకుంటోంది, వారి మీద తీసుకున్న చర్యలేమిటి, ఇప్పటి వరకు ఎంత స్వాధీనం చేసుకున్నారు అన్న విషయం కూడా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతుసన్నాను .

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు :- చైర్మన్ సార్, రాష్ట్రంలో 63,712 Sq.Kilo Meters పరిధిలో ఈ అటవీ విస్తీర్ణం చేసుకొని ఉన్నది. తర్వాత వారు వేరే ప్రశ్న అడిగారు సార్ స్మగ్లింగ్ రవాణా గురించి, దానికి సంబంధించిన రిప్లై లేదు. కేవలం అడవి విస్తీర్ణం గురించి ఉంది. మన అడవుల నుండి, మన ఫారెస్టు నుండి మొత్తం 50 వేల హెక్టార్లు అంటే 25,000 హెక్టార్లలో రీజనరేషన్ కోసం ఇప్పుడు తీసుకోవడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు నిధులతో ఆయిదు కోట్ల రూపాయలు మడ ఫారెస్టు అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:- అధ్యక్షా, అసలు మానవ మనుగడే ఈ అటవీకరణ Afforstation దీని మీదనే ఆధారపడి ఉంటుంది. నేను మంత్రిగారిని కోరేది ఇప్పుడు మా పద్మరాజు గారు అడిగిన దానికి కొద్దిగా రిలేటెడ్ . ఈ అడవి దొంగలు అంటే కలప దొంగలు వీటి మీద ఎందుకంటే related సంరక్షణకు Action Taken Report ఇప్పటి వరకు ఎంత చేశారు, అధికారుల మీద ఏం చర్యలు తీసుకున్నారు, నిఘా చర్యలేంటి, వణ సంరక్షణ వసతులను ఇంకా పెంచుతున్నారా? ఇంకా పెద్ద ఎత్తున ఏమైనా ప్రోత్సాహకాలు ఇస్తున్నారా? ఎఫార్ స్టేషన్‌కి FRI Stationకి ఎందుకంటే హరితాంధ్ర ప్రదేశ్ దిశలో ఒక పెద్ద రెవెల్యూషనరీ తీసుకు వచ్చి '"Each one, Plant one" అనే స్లోగాన్‌తో పెద్ద కార్యక్రమం పెడితే బాగుంటుంది. ఎందుకంటే ఇది concepts పై కూడా చెట్లు పెంచాలి, మొక్కలు పెంచాలి, ఈ అడవులను సంరక్షించుకోవాలి, అన్నింటిలో ఒకసారి దయచేసి మీద్వారా మంత్రిగారిని నేను కోరేది ఇది చాలా సీరియస్‌గా ఒక విప్లవాత్మకంగా చర్యలు తీసుకుంటే తప్ప ఈ సంరక్షణ జరుగదు. పెద్ద ఎత్తున దీని మీద స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలు జరుగుతున్నాయి. అందువల్ల మీరు తప్పని సరిగా అన్ని రకాలుగా చర్యలు తీసుకుని దీన్ని కంట్రోల్ చేస్తే తప్ప అది కంట్రోల్ కాదు. అధికారుల మీద కూడా నిఘా ఉండవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు :- అధ్యక్షా, I thank the Hon'ble Member for having recalled the slogan of "Each one Plant one" అనేది యువజన కాంగ్రెస్ తాలూకు స్లోగాన్. దాదాపు సంజయ్‌గాంధీ గారిని మళ్లా వారు ఈ సందర్భంగా గుర్తుకు తీసుకువచ్చారు.

ముఖ్యంగా ఇప్పుడు అటవీ సంపద డా.రాజశేఖర్‌రెడ్డి గారు ప్రభుత్వం వచ్చిన తర్వాత మేం చాలాట మెజర్స్ తీసుకున్నాం. ఇప్పుడు ఈ లెక్కలు మేం చెప్పింది కాదు. ఒక సెంట్రల్ గవర్నమెంటు ఆర్గనైజేషన్ ఒకటి ఉన్నది National Remote Sesing Agency (NRSA) వాళ్లు ఉపగ్రహం ద్వారా ఛాయా చిత్రాలు గీసుకు వస్తారు. దానికి సంబంధించి మీకు కావలసి వస్తే 1996 కి 2005 కు మధ్యన ఉన్నటువంటి statistics ఇవ్వడం జరుగుతుంది. ఉదాహరణకు దట్టమైన అడవులు అవి 1996లో 10302 Sq.kilo meters ఉంటే 2005 నాటికి అవి 16,000 Sq.Kilo Meters వరకు పెరిగింది . అంటే పెరుగుదల 5.696 Sq.Kilo Meters అంటే అంత దట్టం కాని అడవులు మధ్య మధ్యలో బ్లాంక్స్ ఉండినటువంటి అడవులు. అది 18,033Sq.Kilo Meters పరిధిలో ఉంటే 2005 వచ్చే సరికి అది 6,301 Sq.Kilo Meters పెరిగి 2,24,334 Sq.Kilo Meters అయింది. అదే scrubs అంటే ఈ చిన్న చిన్న తుప్పలు, పొదలు వంటివి 25,685 Sq.Kio Meters నుండి 19,884Sq.Kilo Meters 2005 కు తగ్గింది. అంటే ఈ తుప్పలు, పొదలు ఉండేటటువంటివి మధ్య తరగతి అడవులు అంటే వృక్షాలు ఆక్రమించుకున్నాయి. Plants 1996లో 9,347 Sq.Kilo Meters ఉంటే అది 2005 వచ్చే సరికి 462 Sq.Kilo Metersకు తగ్గింది. దీనికి సంబంధించి గడచిన నాలుగు అయిదు సంవత్సరాలలో ఎంత అభివృద్ధి చెందిందని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. అది వాళ్లు ఉపగ్రహ ఛాయా చిత్రం ద్వారా Remote Sensing Agency వాళ్లు ఇచ్చినటువంటిది. తర్వాత సభ్యులు వన సంరక్షణ సమితీల గురించి అడిగారు. ఈ రాష్ట్రంలో ఇప్పుడు 7,992 వన సంరక్షణ సమితిలు ఉన్నాయి. వాటి ద్వారా ఈ యొక్క ఫారెస్ట్ Joint Forest Management కూడా జరుగుతుంది.

ఇక కేసుల గురించి అడిగారు . కేసులు మొత్తం 41,248 కేసులు పెట్టి 73 కోట్ల రూపాయల విలువైనటువంటి టింబర్‌ను మేం వాళ్ల దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్నాం. ఈ వన సంరక్షణ సమితి ద్వారా 22 లక్షల హెక్టార్లలో ఇప్పుడు ప్రసుస్తతం అభివృద్ధి కూడా జరుగుతుంది. అంటే FRM Programme has been taken.

ఉ. 11.20

## ఉలవపాడు మండలంలో మార్కెటు యార్డుల నిర్మాణం

ప్రశ్న నెం. 159 (997)

సర్వశ్రీ దాచూరి రామి రెడ్డి, బాల సుబ్రమణ్యం విటపు, చుక్కా రామయ్య, డాక్టర్ కె. నాగేశ్వర్, ఎం.వి.యస్.శర్మ, కె.ఎస్.లక్ష్మ ణరావు, కచ్చా జార్జ్ విక్టర్,

గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మార్కెట్ యార్డులు, కోల్డ్ స్టోరేజిల నిర్మాణానికి, ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలంలోని మామిడి పెంపకందారులు కోరుతున్నారా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

మార్కెటింగ్ శాఖా మంత్రి (శ్రీ యం .మారెప్ప) :
అ) అవునండి .
ఆ) ప్రతిపాదన పరిశీలనలో వున్నది.

శ్రీ డి.రామిరెడ్డి : అధ్యక్షా, ఉలవపాడు ప్రాంతంలో సపోటా, మామిడి మన రాష్ట్రంలో చాలా మంచి ఎక్స్‌పోర్టు క్వాలిటి వుంది. ఈ మార్కెటు యార్డు కావాలని గత పది సంవత్సరాల నుండి రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మార్కెట్ యార్డు పెట్టడానికి పెద్ద కోట్ల రూపాయలు ఏమి ఖర్చు కాదు. స్థలం, కొన్ని షెడ్లు మాత్రము నిర్మించేదే, అదే కోల్డ్ స్టోరేజి అంటే కొంచెం టైమ్ పట్టొచ్చేమో. మీరు immediate గా కనీసం ఈ సంవత్సరం అయినా సరే, ప్రతి సంవత్సరం రైతులు దగా పడుతున్నారు, రేటు రావడం లేదు. మీరు కనుక ఎప్పుడన్న తిరుపతి వెళ్లె రోడ్డు మార్గంలో వెళ్లినట్లయితే, రెండు కిలోమీటర్లు దూరం రోడ్డుపైన పండ్లు పెట్టుకుని అమ్ముకునే దుస్థితిలో వున్నారు కాబట్టి అత్యంత ప్రాముఖ్యమైన అంశంగా గుర్తించి ఈ సంవత్సరమైనా మార్కెటు యార్డు కట్టి నెక్టు కోల్డ్ స్టోరేజికి సంబంధించి సభాముఖంగా కొంచెం ఏదైనా హామీ ఇస్తారని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం . మారెప్ప : ఛైర్మన్ సార్, ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు సబ్ యార్డ్ అంటే మన కందుకూరు నియోజకవర్గంలోనే సబ్ యార్డ్ క్రిందికి వస్తుంది ఇది. రెవిన్యూ డిపార్టుమెంటుకు మేము ఫీజిబిలిటి కొరకు పంపించాం. మూడు ఎకరాలనుంచి ఐదు ఎకారల లోపు స్థలం పరిశీలనలో వుంది. ఈరోజే ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. తరువాత కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు మార్కెట్ యార్డులో పరిధిలో పండే మామిడిపండుకూ చాలా ప్రత్యేకత వుంది రాష్ట్రంలోనూ. చాలా టేస్టుఫుల్. తరువాత కొంచెం ఆదాయం వచ్చే పంట. బంగినపండ్లు. ఈ బంగినపండు మీద సినిమాలో ఇదివరకుప్రత్యేకంగా ఒక పాట కూడా వ్రాయడం జరిగింది గాయకులు, రచయితలు. కాబట్టి కందుకూరు వ్యవసాయ మార్కెటు కమిటి పరిధిలో దాదాపు 20,300 ఎకరాలలో మామిడిపంటను సాగుచేస్తున్నారు. జిల్లా కలెక్టరు అధ్యక్షతన 27.7.2007వ తేదిన జిల్లా హార్టికల్చర్ మిషన్ కమిటి సమావేశం ఏర్పాటు చేయడమైనది. అట్టి సమావేశంనకు ప్రకాశం జిల్లా హార్టికల్చర్ మిషన్ అధ్యక్షుల వారు కూడా హాజరైనారు. ఈ సమావేశంలో ఉలవపాడులో పండ్ల మార్కెట్ యార్డు ఏర్పాటుపై ప్లాన్ తయారు చేయమని సహాయ మార్కెటు సంచాలకులు, ఓంగోలు వారు, జిల్లా కలెక్టరు వారికి సూచించడమైనది. తదానుగుణంగా ఉలవపాడు గ్రామ సమీపంలో గల జాతీయ రహదారి నెం . 5 ప్రక్కనే గల ప్రభుత్వ భూమినుండి మూడు ఎకరాల నుండి ఐదు ఎకరాల స్థలం ను కేటాయించవలసిందిగా ఉలవపాడు మండల తహసిల్దారు గారికి వ్యవసాయ మార్కెటు కమిటీ, కందుకూరు వారు 11.9.2007 వతేదిన లేఖ వ్రాయడం జరిగింది. ఉలవపాడు గ్రామంలో మార్కెటు యార్డు లేనప్పటికిని, చెక్‌పోస్టులో మార్కెటు ఫీజు వసూలు చేయుచున్నారు. చెక్‌పోస్టులో వసూలు చేస్తున్నటి మార్కెటు ఫీజు వివరాలుచూస్తే చాలా ఆశ్చర్యకరంగా వుంది. ఒకసారి 2005-06లో చెక్ పోస్టులో వసూలుచేసిన మార్కెటు ఫీజు మొత్తం రూ.56.00 లక్షలు. 2006-07 లో 95.00 లక్షల రూపాయలు 2007-08లో అంటే జనవరి నెల వరకూ. అంటే మార్కెటు యార్డు రాకపోయినా కూడా ఇంత ఇన్‌కం సోర్సెస్ వుందంటే ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటుంది. must and should గా ఖచ్చితంగా within one weekలో ఫైలు రెవిన్యూ డిపార్టుమెంటు నుంచి తెప్పించుకుని పరిశీలించి ఖచ్చితంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని నేను సభాముఖంగా హామీ ఇస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : మీరు హామీ ఇచ్చినందుకు thanks చెబుతున్నాను. మరి రోశయ్య గారు డబ్బు కొంచెం మంజూరు చేయాలని కోరుతున్నాను.

## వరంగల్ వద్ద ఔటర్ రింగురోడ్డు

ప్రశ్న. నెం: 160 (1096)
శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాదారం తెలియజేస్తారా;

అ) వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డు వేయడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా;

ఆ) అయితే, దానిని ఎప్పుడు ప్రారంభించి, పూర్తి చేస్తారు ?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కొనేరు రంగారావు) :

అ) లేదండి.
ఆ) ఉత్పన్నం కాదు .

శ్రీ జి.వెంకటరమణ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు అవుతుందని, తొందరగా పూర్తి అవుతుందని చెబితే సంతోషపడే వాడిని. వరంగల్ అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో చాలా పెద్ద పట్టణం . చాలా చరిత్ర కల్గినటువంటి పట్టణం . ఈ ప్రభుత్వం రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ దాదాపుగా మూడు సంవత్సరాలుగా చాలా మిగులుబడ్జెట్‌తో వివిధ ఆస్తులు సంపాధించినట్టుగా మేము విన్నాం . మరి ఈనాడు పెరుగుతున్నటువంటి జనాభాను దృష్టిలో పెట్టుకుని రొడ్లు ఔటర్ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయాల్సినటువంటి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, అదే విధంగా జాతీయ రహదారి 202 కూడా ఏర్పడడం వలన ఒకే రోడ్డు పైనా పట్టణానికి సంబంధించిన వాహనాలు గాని అదే విధంగా సిటి ట్రాఫిక్ అంత కూడా ఒకే రూటులో పోతుంది. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని వరంగల్ పట్టణానికి ఒక రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని, దానికి ప్రభుత్వం నుంచి సానుకూలమైనటువంటి సమాధానం రావాలని నేను ఈ ప్రశ్న రూపంలో అడిగాను. మరి ఇప్పటికైనా మరి వరంగల్‌లో ఒకవైపు రైల్వే లైను వుంది రైల్వే లైన్ pass చేయాలంటే కూడా నేషనల్ రైల్వే కూ సంబంధించి ఒక రైల్వే ఆర్.ఓ.బి.ని మరి ఏర్పాటు చేయడం ద్వారా వరంగల్‌లో వుండేటువంటి పేద ప్రజానీకం గూడా ఇల్లు కట్టుకోవడానికి, సిటిలో కొనుకోలేనటువంటివారు సిటి ఔట్ సైడ్‌కు వెళ్లి కొనుకుంటారు కాబట్టి మరి దీని నుంచి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వ నిధులు గాని, కేంద్ర ప్రభుత్వ నిదులు గాని వరంగల్ పట్టణానికి సంబంధించిన రింగ్‌రోడ్డుకు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, outer ring road ప్రతిపాదన పరిశీలనలో వుంది. నిజంగానే గౌరవసభ్యులు, రెడ్డిగారు అడిగనట్టు పరిశీలించడం జరుగుతుంది. కాని ఇప్పుడు ఆ ప్రపోజల్స్ లేవు. పరిశీలించిన తరువాత దానికి తగినటువంటి కార్యక్రమాన్ని రూపొందించిన తరువాత అప్పుడు చేస్తాం . కనుక outer ring road ప్రతిపాదన ఏమి లేదు. పరిశీలనలో వుంది. పరిశీలించిన తరువాత దాని మీద నిర్ణయం తీసుకుంటాం .

శ్రీ జి. వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు గౌరవ మంత్రి గారు పరిశీలిస్తామంటున్నారు, ప్రపోజల్స్ లేదంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఐదు నిమిషాలు ఉపన్యాసం లో అలవ్ చేశాను.

శ్రీ జి. వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, ఉపన్యాసం కాదు, మా వరంగల్ ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తునటువంటిది. దాని గురించి అడుగుతున్నాను. ఇప్పుడు ప్రతిపాధన వున్నదని అంటున్నారు, మాస్టర్ ప్లాన్ కూడా తయారైనట్టుగా విన్నాను. మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. తరువాత కుడా ద్వారా ల్యాండ్ అక్విజేషన్ చేసినట్లయితే, జాతీయ రహదారి 202 క్రింద మరి వారికి రోడ్డును అప్పజెప్పినట్లయితే, ఎందుకంటే పెద్ద, పెద్ద వాహనాలు సిటిలోకి పోకుండా వుండుట కొరకు, ల్యాండ్ అక్విజేషన్ చేసి ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారికి అప్పజెప్పితే రోడ్డు యొక్క అభివృద్ధి తొందరగా అవుతుందని చెప్పి మేము భావించాం కాబట్టి దీనిని గౌరవ మంత్రి గారు పరిశీలించి తొందరగా చేపట్టడానికి ఏమన్నా చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

ఉ. 11.30

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ప్రతిపాదన ఉంది గాని, నిధులు ఎక్కడ నుంచి వస్తాయి? అంటే, తప్పక వస్తాయి. ప్రతిపాదనలు ఉన్నాయి. పూర్తిగా అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలనే నిర్ణయం జరిగిన తర్వాత కావలసిన నిధులు ఎక్కడ నుంచి వస్తాయనేది ఆలోచిస్తున్నాము. ఎడిఎస్ ఎస్ అనే సంస్థ ఉంది. ఆ సంస్థ నుంచి నిధులు తీసుకురావడానికి ఆలోచిస్తున్నాము. అందుచేత ఇది పరిశీలనలో ఉంది. పరిశీలించనివ్వండి. దానికి కావలసిన కార్యక్రమం రూపొందించనివ్వండి. దానిని పూర్తిగా చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో నిర్ణయం మేము చేస్తాము. మీరు చెప్పినట్లు వరంగల్ అర్బన్ డెవలప్‌మెంటు ఏర్పాటు చేశాము. దానికి కావలసిన హంగులు ఏర్పాటు చేయడానికి తప్పకుండా కార్యక్రమం రూపొందిస్తాము. మీరు అడగకుండానే చెబుతున్నాను. బైపాస్ రోడ్డు చేయాలనే ఉద్దేశ్యంతో 3-4 పట్టణాలను కలుపుకుని చేయాలని ఆలోచిస్తున్నాము. దానికి కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాని వివరాలు మీరు మళ్లీ అడిగినపుడు చెబుతాను. ఈ అవుటర్ రింగు రోడ్డు విషయం పరిశీలన చేస్తాము. చేశాక దాని కార్యక్రమం రూపొందించేక వివరంగా మీకు తెలియజేస్తాను.

MR. CHAIRMAN: Question No. 160 (1096): The Concerned Member is not available in the House. Now Question No. 160-B.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

ప్రశ్న నెం. 160- B
శ్రీ చేరుపల్లి సీతారాములు

గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) నల్గొండ జిల్లా, దామచర్ల మండలంలో వున్న డక్కన్ క్రోమేట్స్ లిమిటెడు కలిగిస్తున్న నీటి కాలుష్యం వల్ల దామచర్ల గ్రామం, ఆ పరిసర ప్రాంతాల ప్రజలు వ్యాధులకు గురవుతున్న విషయం, పశువులు చనిపోతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకునే చర్య లేమిటి?

అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు) :

అ) లేదండీ.

ఆ) స్థానిక గ్రామస్థుల నుండి అందిన ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని, బోర్డు ఆ పరిశ్రమను తనిఖీ చేసి బోర్డు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు 21-06-2007 తేదీన ఆ పరిశ్రమకు మూసివేత ఉత్తర్వులను జారీ చేసింది. ఆ పరిశ్రమ దుండిగల్‌లోని ట్రీట్ మెంటు స్టోరేజి, డిస్పోజల్ ఫెసిలిటీకి ప్రమాదకర వ్యర్థాలను తరలించినందున, క్రోమ్ వేస్ట్ ప్రీ-ట్రీట్‌మెంటును ఏర్పాటు చేసుకున్నందున బోర్డు రూ.10 లక్షలకు బ్యాంకు గ్యారంటీని తీసుకున్న తర్వాత నిర్దిష్ట ఆదేశాలతో మూసివేత ఉత్తర్వులను తాత్కాలికంగా రద్దు చేసింది. కంపెనీ యొక్క అనుపాలనను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నిరరంతరం పర్య వేక్షిస్తున్నది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్. మంత్రి గారు ప్రజల ఫిర్యాదులను ఆధారం చేసుకుని, సంస్థను మూసివేసినట్లు, తర్వాత రూ.10 లక్షలు గ్యారంటీ తీసుకుని మళ్లీ అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. దామచర్ల మండలంలో కలుషితమైన ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. పశువులు, మేకలు, గొర్రెలు చనిపోతున్నాయి. ఆ నీటిలో వ్యర్థ పదార్థాలు ఉన్నాయని రుజువు అయింది. రుజువు అయి నాక చర్యలు తీసుకోవడం జరగలేదు. యధావిధిగా ఆ పరిస్థితి కొనసాగుతోంది. ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు. ఆందోళనలు జరుగుతున్నాయి. చాలా పెద్ద ఎత్తున స్వచ్ఛంద సంస్థలు, పొలిటికల్ పార్టీలు చాలా తీవ్రమైన ఆందోళనా కార్యక్రమాలను కొనసాగించారు. కాని అది అమలు జరగడం లేదు. నేను ఆందోళన చేసినపుడు అధికారులు చర్యలు తీసుకుంటామని అంటు న్నారు. తర్వాత చర్యలేమీ తీసుకోవడం లేదు. వాస్తవంగా, ఈ వేస్టేజిని రంగారెడ్డి జిల్లా దిండిగల్‌లో వెయ్యాలి. దానికి అనుమతి తీసుకున్నపుడు చట్ట పరంగా అక్కడ వేస్తామన్నారు. కాని అక్కడ వేయ

కుండా ఇక్కడ వేసి మొత్తం కలుషితం చేసే పరిస్థితి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోందో చెప్పాలి? ఇదివరకు నిర్ధారణ అయింది. తర్వాత కంపెనీ రద్దు చేయాలని ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు. పర్యావరణ చట్టం సెక్షను 24 ప్రకారంగా 28 నెలల నుంచి 6 ఏళ్ల శిక్ష విధించ వచ్చు. భారీగా జరిమానా వేయవచ్చు. మరి అటువంటి నిర్ధారణ అయినపుడు ఏం చర్యలు తీసుకు న్నారు? ఏమైనా శిక్షలు వేశారా? చట్టపరమైన చర్యలు తీసుకున్నారా?

ఇంకొకటి, ఈ వ్యర్థ పదార్థాలను దిండిగల్‌లో వేయాలంటే ట్రాన్సుపోర్టు ఛార్జీలు ఎక్కువ అవు తోందన్న ఉద్దేశ్యంతో ఇంకో ప్లాంటును ఆ ప్లాంటు వద్దనే ఏర్పాటు చేసి, వేస్టేజిని అక్కడే ఉంచాలని ప్రజావ్యతిరేక నిర్ణయం తీసుకుంటున్నారు. ప్రభుత్వ అనుకూలంగా ఒక చర్చ జరుగుతోంది. దీని వల్ల దామచెర్ల మండలం ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. నా విజ్ఞప్తి ఏమిటంటే, సంవత్సరాల తరబడి ఇది జరుగుతున్నది. పరిష్కారం దొరకకపోతే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పశు వులు చనిపోతున్నాయి. అందువల్ల దీనిమీద ఒక సభా కమిటీని వేసి, న్యాయంగా వాస్తవ పరిస్థితులు పరిశీలించి శాశ్వత పరిష్కారాలు చేయాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : సార్. వారు చెప్పిన విషయాలు చాలా వరకు వాస్తవం కాబట్టే యాక్షను తీసుకుని, దామచర్ల మండలంలోని ఫ్యాక్టరీని మేము మూయించడానికి చర్యలు తీసుకున్నాము. తేది 21-06-07న ఫ్యాక్టరీని మూసివేశాము. మూసేశాక వారికి కొన్ని నిర్దిష్టమైన సల హాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వాళ్లు వాటి ప్రకారం రెక్టిఫై చేశారు. చేసి, 1118 హెజార్డస్ ఫార్మింగ్ వేస్ట్ మెటీరియల్ యాక్టు 14 ప్రకారం అక్కడ నుంచి తరలించి దిండిగల్‌లో ట్రీట్‌మెంటు ప్లాంటులో శుద్ధి చేయడం జరిగింది. తర్వాత పీరియాడికల్‌గా, శాశ్వతంగా లైసెన్సు రెన్యువల్ చేయ లేదు. తేది 24-08-07 న ఫస్టు టైము దానిని మూసివేసి, ఉత్తర్వులు ఎత్తివేసి తేది 3-12-07 దాకా ఇచ్చాము. మళ్లీ 3-12-07 నుంచి 31-5-08 వరకూ ఇచ్చాము. ఈ లోగా ప్రతి నెలా పీరియాడికల్‌గా చెకింగ్ చేస్తున్నాము. వారనుకున్నట్లు కాకుండా, వ్యర్థాలలో ఉండే టోటల్ డిసాల్వబుల్ సాలిడ్సు 2000 వరకూ ఉండవచ్చును గాని, 607 వరకే ఉంది. కాల్షియం 200 వరకూ ఉండవచ్చును గాని అది 72 వరకే ఉంది. మెగ్నీషియం 1002 వరకూ ఉండవచ్చును. అది 41 వరకే ఉంది. ఫ్లోరైడ్సు 1000 వరకూ ఉండవచ్చును. అది 106 వరకే ఉంది. క్రోమియం 0.05 ఉండవచ్చు, అది జీరో వుంది. సీసం – అనగా లెడ్ 0.05 వరకూ ఉండవచ్చు అది కూడా జీరో గానే ఉంది.

గౌరవ సభ్యులు ఆందోళన వెలిబుచ్చినట్లుగా, పశువులు చనిపోతున్నాయి అంటే అక్కడ ఉండే యానిమల్ హస్బండరీ వారు చెప్పాలి. ఇట్లాంటి ఫిర్యాదు రాలేదు. మనుష్యులు చనిపోతే, డిఎంహెచ్‌వో గాని, కలెక్టరు గాని, మెడికల్ స్టాఫ్ గాని నిర్దిష్టమైన ఫిర్యాదుతో దామచర్ల మండలంలో ఫ్యాక్టరీ వల్ల సమస్యలు వస్తున్నాయి అని చెప్పాలి. బోరు వాటర్ కూడా పరీక్షించాము. నెలవారీగా చూస్తే 0.5 వరకూ ఉంది. సభ్యులకు ఎటువంటి ఆందోళనా అక్కరలేదు. వీలైతే మా కమిటీ సభ్యు లను మన సభ్యులను తీసుకువెళ్లి ఫ్యాక్టరీని పరిశీలన చేసి సంతృప్తి చెందకపోతే we will immediately cancel the license.

ఉ. 11.40

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు సభ్యులు చెప్పింది వాస్తవమే అన్నారు. తరువాత, ఆ సంస్థను మూసి వేయాలని ఆదేశాలు ఇచ్చామని అన్నారు. తరువాత పది లక్షల బ్యాంకు గ్యారెంటీ తీసుకొని, మళ్లీ కంపెనీ నడవడానికి ఇచ్చామని అన్నారు. తరువాత వివరాలుచెపుతూ, మేము శ్యాంపిల్ సర్వే చేశాము, ఇంత ఉండాలి, ఇంత ఉంది, ఏమీ లేదని చెప్పారు. మంత్రి గారువ్రాత పూర్వకంగా ఇచ్చిన స్టేట్‌మెంట్‌ని నమ్మాలా, లేక వారు చెపుతున్న అంశాలు నమ్మాలా? మంత్రి గారు చెపుతున్న సమాధానం వాస్తవ విరుద్ధంగా ఉంది. పది లక్షల రూపాయల బ్యాంకు గ్యారెంటీ తీసుకొన్నా మని అన్నారు. అది నిజమే అయితే, ప్రజల ఆందోళన నిజమైతే, నేను చెప్పిన అభిప్రాయం నిజమైతే, చట్ట పరంగా ఆ కంపెనిపైన ఏ విధమైన చర్యలు తీసుకొన్నారు. మీరు చేసిందే మంటే, బ్యాంకు గ్యారెంటి పది లక్షలు తీసుకొని మళ్లీ నడిపించడానికి అవకాశం ఇచ్చారు. మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ వేరు. చెప్పిన అంశాలు వేరుగా ఉన్నాయి. ఎన్ని కథనాలంటే అన్ని కథనాలు ఉన్నాయి. దీని విషయంలో ఒక హౌజ్ కమిటి వేయండి. నిష్పాక్షికంగా విచారణ చేయండి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిపైన చర్యలు తీసుకోవాలి.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ; వారు పూర్తిగా నా సమాధానం వినలేదు. వారు చెప్పేవన్నీ ఉండబట్టే మేము క్లోజర్ నోటీస్ ఇచ్చాము. తరువాత వారు రెక్టిఫై చేశారు. ఆ పరిశ్రమ నుండి వచ్చే 1018 టన్నుల హజార్డస్ వేస్ట్ మెటీరియల్ ఎదైతే ఉందో దాన్ని తరలించి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో శుద్ధి చేశారు. డిస్‌పోజల్ ఫెసిలిటీలు, క్రోమ్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ని కూడా వారు ఏర్పాటు చేశారు. పది లక్షల రూపాయల బ్యాంకు గ్యారెంటీ వారు ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న జల, వాయు కాలుష్యం వల్ల మనుషులకు పశువులకు ఇబ్బంది జరిగినట్లు రిపోర్టులు రాలేదు. కలెక్టర్ నుండి అక్కడ ఉన్న వెటర్నరీ శాఖ నుండి ఎటువంటి రిపోర్టులు రాలేదు. ఏమీ లేకపోయినా ఆ ఫ్యాక్టరీని మూసి వేయాలి, ఆ కార్మికులు స్ట్రీట్స్‌పైకి వస్తే మీకు చేతి నిండా పని దొరుకుతుంది.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అది కాదండి.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : కాదంటే దేనికి ఫ్యాక్టరీ మూసివేయాలో చెప్పండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఇటువంటి సమాధానం చెప్పడం న్యాయమా? కంపెనీ మూసివే యాలనే అభిప్రాయం కాదు.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు : కాలుష్యం విషయంలో ప్రభుత్వం ఎమి చర్యలు తీసుకొంది?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : వినండి. వినండి మీ కంటే నాకు ఏజ్ తక్కువ. మీ కంటే ఎక్కువ ఆవేశంగా మాట్లాడగలను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : నాకు 54 సంవత్సరాలు.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : ఐతే నేను మీ కంటే పెద్ద . నాకు 60 సంవత్సరాలు. దయ చేసి వినండి. ఈ లైసెన్స్ కూడా 31.5.2008 వరకు ఎక్స్‌టెండ్ చేశాము. ప్రతి నెల అక్కడ వెలువడే కాలుష్యాన్ని వాటి లెవల్స్‌ని అన్ని పరిశీలిస్తున్నాము. సభ్యులుగా మీరు, మా కమిటి సభ్యులతో బాటు మీరు, మీరు కాకపోతే మీ దగ్గర ఉన్న టెక్నికల్ పర్సనాలిటీలను తీసుకువెళ్లి ఫ్యాక్టరీని విజిట్ చేయండి. మీకు అటువంటి డౌట్ వస్తే, ఈ 31.5.2008 వరకు ఫ్యాక్టరీ లెసెన్స్ ఉంది. Immediately we will close down the factory.

(అంతరాయం)

MR. CHAIRMAN : Now Important announcement. Please take your seat.

శ్రీ చేరుపల్లి . సీతారాములు : ఫ్యాక్టరీ క్లోజ్ చేయాలన్నది మా అభిప్రాయం అని మీరంటే ఎట్లా. మంత్రి గారు దాన్ని విత్ డ్రా చేసుకోవాలి.

**ప్రకటన**

**స్పోర్ట్స్ మరియు కల్చరల్ మీట్ గురించి**

MR. CHAIRMAN : Now Important announcement. I am to announce to the House that the Hon'ble Chief Minister will inaugurate Sports and Cultural meet for the members of the Legislative Council and Legislative Assembly at Lal Bahadur Stadium today at 5-30 p.m.

The House is adjourned for Tea break for 15 minutes at 11-50.a.m.
(The House adjourned at 11.48 AM for 15 minutes for Tea Break)

మ. 12.00

టీ విరామానంతరం శాసన మండలి తిరిగి మధ్యాహ్నం 12.08 గం లకు సమావేశమైంది.

( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**అర్జీల సమర్పణ**

శ్రీ బి. రాధా కృష్ణయ్య : అధ్యక్షా, పిటిషన్సు కమిటీకి రెకమెండ్ చేయవలసిందిగా కోరుతూ తమకు ఈ పిటిషన్‌ను పంపుతున్నాను.

( పిటిషను గౌ. ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

మిస్టర్ ఛైర్మన్ : I am referring the petition to the committee తమరు పంపిన పిటిషన్‌ను పిటిషన్సు కమిటీకి పంపడం జరుగుతుంది. Now the discussion on the matter raised under the Rule 311 given notice of by Sri B. Radha Krishnaiah regarding observance of Ambedkar Jayanthi by all the categories of employees in Andhra Pradesh State Road Transport Corporation.

శ్రీ జి. తిప్పే స్వామి: అధ్యక్షా, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కేటాయించిన నిధులు, అందుకు వారు తీసుకున్న చర్యల గురించి మంత్రి గారిని తెలియజేయవలసిందిగా సవినయంగా కోరుతున్నాను.

మ. 12.10

311వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు ః

విషయము ః 1. వివిధ పథకాల క్రింద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులు, చేసిన వ్యయం గురించి.

శ్రీ యం.ముఖేష్ గౌడ్ః అధ్యక్షా, గత 13 సంవత్సరాలుగా వివిధ పథకాల క్రింద వెనుకబడిన తరుగతుల సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులను, చేసిన వ్యయాన్ని దిగువ చూపడమయింది.

| వరుస సంఖ్య | సంవత్సరం | బడ్జెట్ కేటాయిపు (రూ.కోట్లలో) | వ్యయం / ఖర్చు (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 1 | 1995-96 | 107.01 | 107.01 |
| 2 | 1996-97 | 129.92 | 129.92 |
| 3 | 1997-98 | 128.51 | 128.51 |
| 4 | 1998-99 | 154.21 | 154.21 |
| 5 | 1999-2000 | 228.82 | 229.57 |
| 6 | 2000-01 | 283.48 | 218.49 |
| 7 | 2001-02 | 292.75 | 227.49 |
| 8 | 2002-03 | 264.07 | 264.07 |
| 9 | 2003-04 | 369.21 | 347.80 |
| 10 | 2004-05 | 291.11 | 241.01 |
| 11 | 2005-06 | 364.48 | 329.96 |
| 12 | 2006-07 | 430.29 | 404.18 |
| 13 | 2007-08 | 533.48 | 332.69 |

1995-96 నుండి 2003-04 వరకు గల ఆర్థిక సంవత్సరాల, అంటే 9 సంవత్సరాలకు మొత్తం బడ్జెటు వ్యయం రూ.1807.53 కోట్లు. 2004-05 నుండి 2007-08 వరకు గల ఆర్థిక సంవత్సరాలు, అంటే 4 సంవత్సరాలకు మొత్తం బడ్జెటు కేటాయింపులు రూ.1,619.86 కోట్లు.

రాబోయే ఆర్థిక సంవత్సరం అంటే 2008-09 లో ప్రతిపాదించిన బడ్జెటు కేటాయింపులు రూ.896.97 కోట్లు.

శ్రీ జి.తిప్పే స్వామిః అధ్యక్షా, గత 9 సంవత్సరాలలో మంత్రిగారు చెప్పిన విధంగా 1995 నుండి 2004 వరకు 1,807.53 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-05 నుండి 2007-08 వరకు 4 సంవత్సరాలకు రు.1,619 కోట్ల 86 లక్షలు ఖర్చు పెట్టామని చెప్పారు. అదేవిధంగా ఈ సంవత్సరం 2008-09లో కేటాయింపులు రు.896 కోట్ల 97 లక్షలని చెప్పడం జరిగింది. దురదృష్టకరమేమంటే, 9 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించిన తెలుగుదేశం పార్టీ బి.సిల సంక్షేమం కోసం కేవలం రు.1,800 కోట్లు ఖర్చు పెడితే. ఈ నాలుగు సంవత్సరాలలో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలోని

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,619 కోట్లు ఖర్చుపెడుతూ మరియు ఈ అయిదవ ఆర్థిక సంవత్సరమైన 2008-09కి రూ.8,96 కోట్ల 97 లక్షలు కేటాయించడం జరిగింది. అదేవిధంగా, బి.సిల కోసం మొన్ననే బడ్జెట్‌లో దాదాపు 300 బాలకల కళాశాలలు ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగింది. ఇదిగాక నేను మంత్రిగారిని మరొకటి అడుగుతున్నాను. ఇందిరమ్మ పథకం మన రాష్ట్ర ప్రభుత్వం తరపున పెద్దఎత్తున చేపడుతున్నాము. ఇందులో ఎంతమంది బి.సిలకు పెన్షన్లు మరియు ఇండ్లు ఇవ్వడం జరిగిందని, తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యం.ముఖేష్ గౌడ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, తెలుగుదేశం 9 సంవత్సరాల పాలనలో కేటాయింపులు రూ.1,957.98 కోట్లు, ఖర్చు 1,807.53 కోట్లు. ఆరోజు సంవత్సరానికి సగటున చూస్తే, కేటాయించిన బడ్జెట్ రూ.217.57 కోట్లు. సగటున ఖర్చు చేసిన బడ్జెట్ సంవత్సరానికి రూ.200 కోట్లు. 2004-05 నుంచి 2007-08 సంవత్సరాలకు అంటే 4 సంవత్సరాలలో బడ్జెట్ కేటాయింపులు రూ.1,619.86 కోట్లు, ఖర్చు చేసింది రూ.1,307 కోట్లు. సగటుగా చూస్తే, బడ్జెట్ కేటాయింపు సంవత్సరానికి రూ.4,04.96 కోట్లు, సగటున బడ్జెట్ ఖర్చు సంవత్సరానికి రూ.326 కోట్లు. సభ్యులు అడిగిట్లు ఇందిరమ్మ హౌసింగ్, పెన్షన్ల గురించి అడిగారు. ఇప్పటివరకూ రూ.46 లక్షల పెన్షన్‌లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. అందులో 2 లక్షల 72 వేల పెన్షన్లు వెనుకబడిన తరగతుల వారు పొందుతున్నారు. దీనికి మొత్తం ఖర్చు రూ.307.56 కోట్లు. ఇందిరమ్మ ఇళ్ల సంగతి గురించి గౌరవ సభ్యులు అడిగారు. ఇందిరమ్మ ఇళ్ల ఫస్ట్ ఫేజ్ మొత్తం 16,78,902 ఇళ్లను నిర్మిస్తున్నాం. అందులో 8,10,443 ఇళ్లు వె నుకబడిన తరగతుల వారికి మంజూరు చేయడం జరిగింది. దీని ఖర్చు రూ.978 కోట్లతో నిర్మాణం చేపడుతున్నాం.

శ్రీ జి.తిప్పే స్వామిః అధ్యక్షా, బి.సిల కోసం ఇంత పెద్దఎత్తున ఈ నిధులు కేటాయించిన మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారికి మరియు బి.సి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ యం.ముఖేష్ గౌడ్ గారికి ఈ సభ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

(ii) రైతుల సమస్యలపై స్వామినాథన్ కమీషన్ సిఫారసుల గురించి :

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మిత్రులు రఘువీరారెడ్డిగారు, ఇంకొకసారి బల్లలు సరిపించుకోవడానికి రడీగాఉన్నారు. వెనుకబడిన తరగతుల గురించి బ్రహ్మాండంగా చేస్తున్నారని అభినందించారు. నాకేమి అభ్యంతరం లేదు. చేసిన దానికి చేశారని, లేకపోతే ఆ అంశాన్ని కూడా వాళ్లు బాధ్యత తీసుకుంటారు కాబట్టి.

మ. 12.20

వ్యవసాయదారులకు సంబంధించి అగ్రికల్చర్ ఋణగ్రస్థమై పోతోంది. కారణాలు ఏమైనా స్వతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి సవతి తల్లి ప్రేమ వ్యవసాయం మీద చూపడం వలన పారిశ్రామికీకరణ జరుగుతున్న భారత దేశంలో వాళ్లకు అన్ని రకాల ప్రత్యేక సదుపాయాలు ఇస్తూ వ్యవసాయాన్ని దివాలా తీపించారు. అందుకని ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితి చూస్తున్నాం. సార్,

ఈ స్వామినాథన్ కమిటీ వ్యవసాయానికి సంబంధించి రికమండేన్సు గురించి మేం లేవనెత్తితే my friends wants to take ready it. ఈ నాలుగు సంవత్సరాలలో మేము ఏం చేశాము. ఎందుకంటే మొత్తం ఏడు ఎనిమిది నెలల్లో try upstrength కి పోతున్నాం కాబట్టి everybody wants to take their advantages. సార్, ఈ నాలుగు సంవత్సరాలలో కొన్ని కోట్ల యూనిట్ల పవర్ మేము రైతాంగానికి ఉచితంగా ఇచ్చాము. జల యజ్ఞాన్ని తలపెట్టి అదనంగా సేద్యానికి నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం కొన్ని కోట్లు ఖర్చు పెట్టి. ప్రొడక్టివిటీ పెరిగింది. సార్, స్వామినాథన్ a renowned scientist. శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పటి నుంచి ఆయన ఒక ప్రఖ్యాతమైనటువంటి సైంటిస్టు. ఐక్యరాజ్య సమితిలో కూడా పని చేశారు. ఇప్పుడు వారు ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాత ఒక పాలసీ స్టేట్మెంటు 2004 అగ్రికల్చర్ మీద స్టడీ చేయడానికి ఒక కమిటీ వేసి దానికి వారిని బాధ్యులు చేసి వారి నాయకత్వాన్ని ఇచ్చారు, మరి కొన్ని రికమండేషన్సు కూడా ఇచ్చారు. ఇవి ఎంత వరకు అమలు జరిగినవి అనేది ఆలోచన చేయాలి. ఎందుకంటే వారు చెబుతున్నారు మేము ఇన్ని కోట్ల యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాము, ఇంత రిలీఫ్ రైతాంగానికి ఇచ్చాము అని అన్న తర్వాత ఇక ఆత్మహత్యలు అనేవి ఉండవు అని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పిన తర్వాత ఆత్మహత్యలు రోజూ చూస్తున్నాము. దురదృష్టవశాత్తూ ఇంకా ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి, వాటిని నివారించాలి . పదే పదే జరుగున్నాయి అనుకోండి మేము చెప్పిన తర్వాత కూడా there is something wrong in our direction. సార్, వారే కాదండీ, ప్రైమినిస్టర్ గారు కూడా విదర్భ ప్యాకేజీ ఇచ్చారు. బహుశా మనకు కూడా కొంత అమలు జరుపడానికి ప్రయత్నం చేశారు, 16 జిల్లాలు కవర్ చేశారు. విదర్భ ప్యాకేజీలో కూడా మహరాష్ట్రలో కూడా రైతాంగానికి ఏం దిక్కుల్కా తోచని పరిస్థితి చూస్తున్నాము. ఆత్మహత్యలు అక్కడా జరుగుతున్నాయి, ఇక్కడా జరుగుతున్నాయి. కారణాలు ఏమిటో ఇంకా లోతుగా పరిశీలించడానికి ప్రయత్నం చేయాలి. స్వామినాథన్ గారి కమిటీకి మనం ఇచ్చినటువంటి terms of reference చూడండి సార్. Work out a strategy of food and neutrition in the country. Food, Neutrition security ఈ దేశంలో రావడానికి terms of referenceలో ఏం చేయాలి. propose methods were enhancing productivity and profitability in agriculture. లాభసాటిగా వ్యవసాయం చేయడానికి ప్రొడక్షన్ పెంచుతాం. profitable situation లో వ్యవసాయానికి different పంటలు తీసుకురావడానికి ఏం చేయాలి. Measures to promote employment in rural areas. సార్ ఆ Angle కూడా చూశారండి. రూరల్ ఏరియాస్‌లో మరింత ఎంప్లాయ్‌మెంటు అందేలా చేయాలి. దీంట్లో జాతీయ ఉపాధి పథకం క్రింద కాకుండా అసలు ఈ స్కీం ఆయన అమలు జరిపిన తర్వాత పేద ప్రజలకు నాకు పని లేదు అని అనిపించే పరిస్థితి లేకుండా పని సృష్టించబడాలి. Methods of technological upgradation in agritulcure. సాంకేతిక పరిజ్ఞానాన్ని అగ్రికల్చర్‌లో ఉపయోగించాలి.

Policy reforms to enhance the investment of agriculture research దీంట్లో రీసర్చి స్కీమ్స్ కూడా పెట్టి దాన్ని అభివృద్ధి చేయడానికి ఏం చేయాలి అని ఆలోచనలు చేయాలి . Special programmes for dry land farming. మెట్ట వ్యవసాయం చేసుకునే వాళ్లకు ప్రత్యేకమైన చర్యలు ఏం తీసుకోవాలి అనేది కూడా terms of referenceలో ఉంది . Measures to enhance quality of farm commodities to make them globally competetive. Measures to improve technological and marketing skills among women farmers. ఆడవాళ్లలో కూడా మార్కెటింగు స్కిల్స్ పెంచడానికి మార్కెట్‌కి తీసుకువెళ్లి అమ్ముకునే దాంట్లో

రైతులకు కూడా కావలసినటువన్నీ చేయాలి . నేను ఇందాక చెప్పినట్లుగా ఆంధ్ర దేశంలో రైతాంగం కోసమే రైతు రాజ్యమని లేకపోతే జలయజ్ఞం చేసి వ్యవసాయానికి పెద్ద పెట్టుబడులు ఇస్తున్నామని చెబుతున్నారు . ఈ యొక్క ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి ? గిట్టుబాటు ధరలు ఎందుకు రావడం లేదు . NSP minimum support price for paddy వెయ్యి రూపాయలు కావలని రికమండ్ చేశారు . బహుశా మన గవర్నమెంటు కూడా ఈ మధ్యనే కొంత డిస్కశన్ వస్తే minimum support price వెయ్యి రూపాయలు ప్యాడీకి రావడానికి ప్రయత్నం చేస్తాము . ఇంకా 13 ఇతర రకాల పంటలకు కావలసినటువంటి minimum support price ఇస్తామని రికమండేషన్సు చేస్తుంటే వాటిని మేము ఆమోదిస్తున్నాం . అమలు జరుపడానికి కావలసినటువంటి చర్యలు కూడా తీసుకుంటాం . వెయ్యి రూపాయలు రానే వస్తున్నాయి అని భావించారు . Main ప్రతిపక్షం వారు మేమే తెస్తున్నామన్నారు . గవర్నమెంటు మేమే తెస్తున్నామన్నారు . ఇద్దరూ కలిసి రైతాంగానికి అయితే క్వింటాలుకు వెయ్యి రూపాయలు ధర రాలేదు . ఈ సంవత్సరం ఈ పంటకు అయితే రావడం లేదు .

మిస్టర్ చైర్మన్:- నాగేశ్వర రావు గారు మినిస్టరు కన్నా మీరే ఎక్కువ రిప్లై చెబుతున్నారు . మినిస్టర్ గారి స్టేట్మెంటు కన్నా మీ స్టేట్ మెంటే పెద్దగా ఉంది . Let the Minister reply and you can ask supplimentary questions.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:- సార్, వ్యవసాయదారులకు రక్షణ కల్పించడానికి, వ్యవసాయం గిట్టుబాటు ఉండటానికి, లేకపోతే పంటలకు గిట్టుబాటు ధరలు రావడానికి వ్యవసాయం మీద ఆధారపడే వాళ్లు మరింత స్వేచ్ఛగా ఇదే నమ్ముకొని బ్రతకడానికి కావలసిన ఆలోచన చేసే వైపు ప్రయాణం చేయాలి. స్వామినాథన్ గారి కమిటీ రిపోర్టు ఇంప్లిమెంటు చేసిన తర్వాత మీరు ఎన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినా సరే ఆచరణలో రైతులు మరింత ఇబ్బందుల పాలవుతున్నారు . సందర్భం వచ్చినప్పుడు ఆక్సెప్ట్ చేస్తున్నారు.

మ. 12.30

శ్రీ యన్. ర ఘువీరారెడ్డి: రైతుల సమ్యలపై స్వామి నాథన్ కమీషన్ సిఫారసుల గురించి ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు వ్యవహార నియమావళిలోని 311వ నియమం క్రింద శాసన పరిషత్తు సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు ఇచ్చిన నోటీసుకు సమాధానంగా నేను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఈ క్రింది ప్రకటన ద్వారా వివరణ చేస్తున్నాను.

అధ్యక్షా, యు.పి.ఏ. ప్రభుత్వం 2004, మే నెలలో అధికారంలోకి వచ్చిన తరువాత, రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, అలాగే వ్యవసాయ ప్రగతి నిలుపుదలను పునరుద్దరించేందు కోసం వెంటనే అనేక చర్యలు ప్రారంభించింది. వాటిలో కొన్ని ఈ క్రింద ఇవ్వడమైనది.

- రైతుల పరపతి సౌకర్యాన్ని రూ. 80,000కోట్ల నుండి రూ. 2,80,000 కోట్లకు పెంచడం.
- రైతులకు అదనంగా 100 లక్షల రుణ అకౌంట్లను వరింపజేయడం .
- పంట రుణ వడ్డీని 7 శాతానికి తగ్గించడం .

- ప్రధాన మంత్రి ప్యాకేజి రూ. 9650 కోట్ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాలకు మంజూరు చేయడమయింది. ఈ ప్యాకేజిలో రూ. 1962 కోట్ల వడ్డీ మొత్తాన్ని మాఫీ చేయడం చేరివుంది.
- ఇటీవల బడ్జెటులో, యు.పి.ఏ. ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు 31.3.2007 తేదీ వరకు పంపిణీ చేసిన వ్యవసాయ రుణాలలో 2008, ఫిబ్రవరి 29 తేదీ వరకు చెల్లించకుండా మిగిలిపోయిన రుణాలనినంటినీ పూర్తిగా మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇతర రైతుల విషయంలో 25 శాతం రిబేటుతో వన్ టైమ్ సెటిల్‌మెంటును చేయడమవుతుంది.
- ఈ రుణ మాఫీ పథకం రూ.50,000 కోట్ల రుణాలు బాకీ వున్న 3 కోట్ల చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని భావించడమయినది. దీనికి అదనంగా, రూ. 10,000 కోట్ల రుణాలు బాకీ వున్న ఒక కోటి మంది ఇతర రైతులకు ఈ వన్ టైం సెటిల్‌మెంటు వల్ల ప్రయెజనం చేకూరుస్తుంది.
- మన రాష్ట్రం నుండి 60 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా వేయడమయింది. ఈ పథకం వల్ల ఆంధ్రప్రదేశ్ పెద్ద మొత్తంలో ప్రయోజనం పొందుతుందని భావించడమయింది.
- ఈ రుణ విమోచన ప్యాకేజీ, ప్రత్యేకప్యాకేజీ ద్వారా 2004, 2006 సంవత్సరాలలో రీస్ట్రక్చర్ చేసిన రుణాలకు కూడా వర్తిస్తుంది. ఈ సహాయం ముఖ్యంగా మన రాష్ట్ర రైతులకు అధిక సహాయంగా వుంటుంది. కష్టాలలో వున్న జిల్లాలకు ప్రధానమంత్రి ప్యాకేజీ క్రింద సుమారు 45 లక్షల మంది రైతులకు ఈ ప్రయోజనం కలుగుతుంది.
- రాష్ట్రంలో రుణాల పంపిణీ 2003-04 సంవత్సరంలో రూ. 9018 కోట్ల నుండి 2007-08 వ సంవత్సరంలో మార్చి నాటి వరకు రూ.22650 కోట్లకు పెంచడమయింది.
- ధాన్యానికి కనీస మద్ధతు ధర గత నాలుగు సంవత్సరాలలో క్వింటాలుకూ రూ.190/-లు పెంచడం జరిగింది. కాగా ఈ సంవత్సరాలకు మునుపటి నాలుగు సంవత్సరాలలోక్వింటాలుకు రూ. 60/-లు పెరిగింది.
- రుణ సమస్యను పరిష్కరించడంతో పాటు, వ్యవసాయంలో 4 శాతం ప్రగతిని సాధించేందుకోసం కేంద్రప్రభుత్వం, జాతీయ స్థాయితో రూ. 25,000 కోట్ల మొత్తంతో "రాష్ట్రీయ కృషి వికాస్ యోజన " అనే ప్రత్యేక మిషన్‌ను ప్రారంభించింది.
- బియ్యం, గోధుమలు, పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకోసం, కేంద్ర ప్రభుత్వం యావత్ దేశమంతటా, రూ. 5,000 కోట్ల బడ్జెటుతో ఒక జాతీయ ఆహార భద్రతా మిషన్‌ను కూడా ప్రారంభించింది. ఇవి కేంద్రప్రభుత్వానికి సంబంధించినవి.

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా తన స్థాయిలో అనేక చర్యలను చేపట్టింది:

- సంవత్సరానికి 25 లక్షల మంది రైతులకు 1300 కోట్ల యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇవ్వడంజరుగుతున్నది.
- జలయజ్ఞం క్రింద అదనంగా 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగింది.

- పంటల బీమా క్రింద పంట నష్టాన్ని మదింపు చేసేందుకోసం, గ్రామం ఒక యూనిట్‌గా పరిగణిస్తూ, దీనిని దేశంలోనే ప్రప్రథమంగా ఈ ఖరీఫ్ సీజను నుండి మొత్తం 22 జిల్లాలకు విస్తరించడమవుతున్నది. ఈ పథకాన్ని మొట్టమొదటిగా 2005-06 ఖరీఫ్ సీజనులో 5 జిల్లాలలో ప్రవేశపెట్టి, 2007, ఖరీఫ్ సీజనులో మరో 5 జిల్లాలకు విస్తరింపజేయడమయింది.
- బడ్జెటులో కేటాయింపులు అనేక రెట్లు పెంచుతూ, సబ్సిడీ పై వ్యవసాయ ఉత్పాదకాల సరఫరా, టెక్నాలజీ, ఎక్స్‌టెన్షన్, పరపతి, బీమా మొదలైన వాటిని కల్పించడం ద్వారా రైతులకు సహాయాన్ని విస్తరింపచేయడమవుతున్నది.
- ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయంలో 5 సంవత్సరాల క్రితం వున్న 6వ ర్యాంకుతో పోల్చి చూడగా, 2005-06, 2006-07 సంవత్సరాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ 3వ ర్యాంకు సాధించడం బట్టి పై వాటి ప్రభావం తెలుసున్నది.
- రాష్ట్రం 2007, ఖరీఫ్ సీజనులో ఎప్పుడూ లేనంతగా 111 లక్షల మెట్రిక్ టన్నుల అత్యధిక ఆహారధాన్యాల ఉత్పత్తి రికార్డు సాధించింది.
- రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 2000-01 లో ఉన్న 160.27 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 2002-03 సంవత్సరంలో 105.55 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయింది. ఈ ఆహార ధాన్యాల ఉత్పత్తి 2003-04లో 136.97 లక్షల మెట్రిక్ టన్నులుగా, 2004-05లో 133.94 లక్షల టన్నులుగా, 2005-06లో 169.50 లక్షల మెట్రిక్ టన్నులుగా, 2006-07లో 162.32 లక్షల టన్నులుగా వుంది. 2007-08 సంవత్సరంలో ఈ ఆహార ధాన్యాల ఉత్పత్తి 190 లక్షల మెట్రిక్ టన్నులను దాటిపోయే అవకాశముంది.

స్వామినాథన్ కమీషను అనేక చర్యలు ప్రారంభించడంతో పాటు, రైతుల సామాజిక, ఆర్థిక స్థాయిని మెరుగుపరచేందుకోసం వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచేందుకుగాను, పూర్వపు ప్రధానమంత్రి శ్రీమతి స్వర్గీయ ఇందిరాగాంధీ కాలం నాటి నుండి వ్యవసాయ రంగంలో సేవ చేసినట్టి, అంతర్జాతీయంగా పేరుగాంచిన వ్యవ సాయ సైంటిస్టు అయిన ప్రొఫెసర్ ఎం .ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన 2004, నవంబర్ 18 వ తేదీన తీర్మానం నెం . 8-2/2003 - పాలసీ (ఇఎస్) ద్వారా రైతులపై ఒక జాతీయ కమీషన్‌ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది.

కమీషన్‌కు సూచించిన ముఖ్య పరిశీలనాంశాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

- దేశంలో ఆహార, పౌష్టికాహార భద్రత కోసం ఒక వ్యూహాన్ని రూపొందించడం .
- వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, లాభర్జానను పెంచేందు కోసం కార్య విధానాలను ప్రతిపాదించడం.
- గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను పెంచేందుకు చర్యలు పేర్కొనడం .
- వ్యవసాయ రంగంలో టెక్నోలాజికల్ అప్‌గ్రేడేషన్‌కు కార్య విధానాలు సూచించడం .
- వ్యవసాయ రంగం పరిశోధనలలో పెట్టుబడులు పెంచేందుకు విధాన పరమైన సంస్కరణలు రూపొందించడం .
- మెట్ట భూముల వ్యవసాయం కోసం ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించడం .

- క్షేత్ర ఉత్పత్తులు ప్రపంచ పోటీని తట్టుకొనేటట్టు, వాటి నాణ్యతను పెంచేందుకు చర్యలు సూచించడం .
- మహిళా రైతులలో టెక్నోలాజికల్, మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి పరిచేందుకు చర్యలు సూచించడం .

తదనుసారంగా, కమీషన్ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. కేంద్ర ప్రభుత్వం తిరిగి వాటిలో పెక్కు సిఫారసులను 2007, జాతీయ రైతుల పాలసీగా మార్చింది. ఈ పాలసీ, జాతీయ స్థాయిలో అనేక మంత్రిత్వ శాఖలు, శాఖల క్రిందకి వస్తుంది.

అంతేగాక, ఈ పాలసీని అమలుపరిచేందు కోసం ఒక కార్యచరణ ప్రణాళికను సూచించడానికి కేంద్ర ప్రభుత్వం ఒక ఇంటర్ – మినిస్టీరియల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీని ఆధారంగా, కేంద్రంలోని సంబంధిత శాఖలు ఈ పాలసీని అమలుపరిచేందు కోసం సముచితమైన యంత్రాంగాన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తాయి.

అయితే, వీటిలో అనేక సిఫారసులు మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు పూర్తిగానో లేక పాక్షికంగానో ఇప్పటికే అనుసరించడమవుతున్నది.

మ.12.40

## ప్రభుత్వ తీర్మానము
## డెట్ రిలీఫ్ ప్యాకేజి గురించి

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మీ అనుమతితో ఒక రిజల్యూషన్ ముఖ్యమంత్రి గారి తరపున సభ ముందు ఉంచుతున్నాను. దీనిని ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని కోరుతున్నాను.

యు.పి.ఎ. ప్రభుత్వం వచ్చాక చాలా పెద్ద ఎత్తున, గత 4 సంవత్సరాలలో చేస్తున్న కార్యక్రమాలను మనం ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి. రీజినల్ రూరల్ శాంక్షన్సు, రీస్ట్రక్చర్ మొత్తం చేశారు. దాని ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఉపయోగపడే బ్యాంకుల వ్యవస్థ బాగా పకడ్బందీగా తయారైంది. దాని కారణంగా కేవలం ఒక్క మన రాష్ట్రంలోనే కొత్తగా దాదాపు 40 లక్షల మంది రైతులకు అప్పులు పొందే అవకాశం వచ్చింది. వైద్యనాథన్ కమిటీ రికమెండేషన్సు మన రాష్ట్రానికి అమలు చేసింది మొదటగా మనమే. భారత ప్రభుత్వం ఒక మంచి కమిటి ఏర్పాటు చేసి, రూపొందించిన విధానాన్ని అమలు చేస్తూ మన రాష్ట్రం తొలి సంతకం పెట్టింది. దాని ద్వారా రూ.1200 కోట్లు ఈ రోజు మన కోఆపరేటివ్ బ్యాంక్సుకి రావడం, మూత పడిన కోఆపరేటివ్ బ్యాంక్సు మళ్లీ ఆరోగ్యంగా పని చేసే పరిస్థితి వచ్చింది ఈ రోజు.

అధ్యక్షా, పోయిన 2 సంవత్సరాల కిందట ప్రైమ్ మినిస్టర్స్ ప్యాకేజి కింద 16 జిల్లాలలో రూ.1962 కోట్లు ఇంట్రెస్టును వైవ్ చేయడం జరిగింది. అందులో సగం డబ్బు భారత ప్రభుత్వం ఇస్తే, మన ప్రభుత్వం ఇక్కడ ఖర్చు పెట్టిన పరిస్థితి ఉంది. ఇంట్రెస్టు రేట్సు 13 నుంచి 14 శాతం ఉన్న దానిని 9 శాతానికి తగ్గించి, మళ్లీ 7 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం సహకరించింది. వచ్చే ఖరీఫ్

నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు పావలా వడ్డీతో ఇచ్చే కార్యక్రమం చేపట్టబోతున్నాం. స్వామినాథన్ గారు 4 శాతం ఇవ్వాలన్నారు. ఇటీవలనే మొన్ననే డెట్ వైవర్ రిలీఫ్ స్కీం గురించి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు తీసుకున్నారు. దానికి సంబంధించి ఒక తీర్మానాన్ని మీ ముందు ఉంచుతున్నాను అధ్యక్షా. "This House resolves to place on record its deep appreciation and gratitude to the Government of India for announcing the debt relief package as part of the union budget 2008 to help an estimated 4 Crore farmers in the country. All agriculture loans disbursed by Schedule Commercial Banks Regional Rural Banks and Co-operative Credit Institutions upto 31st March 2007 and overdue as on 31 December Dec. 2007 remaining unpaid in respect of small and marginal farmers as on 29.2.2008 will be weighed. In addition a one time settlement scheme has been announced to help other farmers with a rebate of 25% against the payment of the balance 75%. This is an unprecedented gesture by Government of India and will help a large number of farmers in the country and will hopefully go a long way in mitigating the problems faced by the farmers. This house is particularly grateful to Government of India for extending the debt relief scheme through all agriculture loans which were re-structured and re-scheduled in the year 2004 and 2006 as this loss was included at the request of our state Government. Our State is expected to be the largest beneficiary of the debt relief scheme just announced".

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మేము ఒక ఆవేదనతో ఈ అంశాన్ని 311 ద్వారా మీ ముందుకు తీసుకువస్తే వారేదో చెప్పుకోవడం జరిగింది. అది నేచురల్. ఎవరికి ఉండే బెనిఫిట్స్ వారికి ఉంటాయి.

ఏ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఈ సెంట్రల్ స్కీము ద్వారా మేలు జరిగినా అభినందిస్తాము. ఇందులో ఏది కవర్ కాలేదో అది చెబుతాము. పుష్కర కాలం క్రితం చరణ్‌సింగ్, రైతు బాంధవుడని అన్నారు, బహుశా ఆనాటి పరిస్థితులలో ప్రతి రైతుకు రూ.10 వేలు తగ్గకుండా ఎవరైతే due ఉన్నారో వారికి ఒక స్కీమ్ పెట్టారు, పుష్కర కాలం క్రితం. అప్పుడు ఆయనను రైతు బాంధవుడు అని మీరు, మేము కూడా పొగిడాం. అల్టిమేట్‌గా what has happened? నిన్న రోశయ్య గారిని టీవీలో చూశాను. చాలా సంతోషంగా కనిపించారు. మీరు సంతోషంగా ఉండటమే మా కోరిక కూడాను. At the same time, రియల్ బెనిఫిట్ ఎవరికి రాలేదో పరిశీలన చేయమని అడుగుతున్నాం.

గతంలో చరణ్‌సింగ్ గారు దానిని ప్రవేశపెట్టాక, తర్వాత ఎన్నికలు వస్తే, he could not get even minimum number of seats. మీకు అట్లా కాకూడదని సలహాలు ఇస్తూ వుంటే, అపార్థాలకు దారి తీసే విధంగా ఎదురు తిప్పడానికి ప్రయత్నిస్తున్నారు. దీని ద్వారా కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న రైతులకు అక్కడ ఏమి జరుగుతోందో everybody knows. ప్రతి చోట టైము వచ్చేసరికి బుక్ అడ్జస్టుమెంట్సు చేస్తున్నాము. కట్టని వాళ్లను కట్టినట్టుగా రాసుకుని, ఏ కోఆపరేటివ్ ప్రైమరీ సొసైటీ అయినా సరే సి.సి. బ్యాంకు వద్ద కొన్ని వందల కోట్ల రూపాయలు రైతాంగానికి అడ్జస్టు చేసుకుంటున్నాయి. Everybody knows it. పాలకవర్గంగా మీరైనా మేమైనా ఎవరైనా ఉండవచ్చు. అందరం కలిసే చేస్తున్నాం. వాళ్ల గతి ఏమిటి? వాళ్ల ఆర్థిక పరిస్థితి ఏమీ బాగు పడలేదు. వాళ్లు కట్టినట్లే లెక్క. కాని వచ్చే రిలీఫ్ వారికి రాదు. మనం అడ్జస్టు చేశాము. మనమూ, ఆఫీసర్సు అంతా కలిసి అడ్జస్టు

చేశాము. కన్నా లక్ష్మీనారాయణ గారికి లోపలివి తెలుసు. ఆయన కోఆపరేటివ్ మినిస్టరుగా కూడా ఉన్నారు. రైతాంగం తరపున పరిచయాలున్నాయి వారికి . అందుకని రైతాంగానికి ఏమి చేద్దాము? వన్‌టైమ్ సెటిల్‌మెంటులో రిబేటు 25% అంటున్నారు. నిజంగా ఇటువంటి రిబేటు కిందకు పోవా లంటే, ఈ రిబేటు 25% నుంచి 50% వరకూ తీసుకు వెళ్లడానికి ఏదైనా ప్రయత్నం చేస్తే, కొంత మేలు జరుగుతుంది.

నేను అనేది, ఆత్మహత్యలు తగ్గడానికి ఏం పరిష్కారం చూపిస్తారు? తగ్గేయా ఆత్మహ త్యలు? ఈ 3 ఏళ్లలో కూడా జరుగుతున్నాయి. కంటి నుంచి నీరు రాకూడదని మీరు చెప్పారు. ఆత్మహత్యలు చేసుకోవద్దని ధైర్యం ఇచ్చారు. అయినా ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఎందుకంటే, క్రాప్పు కాస్టు, మోడర్నయిజేషను, వరల్డు బ్యాంకు ఉచ్చుల్లో ఉన్నాం మనం. మేలు జరిగితే సంతో షించి, కీడు జరిగితే విచారించడం తప్ప మరో మార్గం లేదు. ఆత్మహత్యలు తగ్గడానికి మీరేం చేస్తారు? లోన్స్ అన్నీ షెడ్యూల్డ్ బ్యాంకుల్లో లేవు. నాకు తెలిసి, ప్రైవేటు లోన్సు చాలా ఉన్నాయి. More than 50%. గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు లోన్సు తెస్తున్నారు. రైతాంగం తీసుకువస్తున్నారు. వారికేం రిలీఫ్ లేదు. షెడ్యూల్డు బ్యాంకుల్లో మీరు, మేము అందరం హామీ ఇస్తే కొంత కవర్ కావచ్చు. పెద్ద రిలీఫ్ వచ్చిందంటున్నారు. వచ్చినందుకు సంతోషం. కాని మీరు ఎక్కువ ఆశ పడుతున్నారు. ఎలక్షన్సులో గెలవడమే అనుకుంటున్నారు. త్వరగా పెడితే మంచిదని కొంతమంది మిత్రులు నాకు చెబుతున్నారు. ఎలక్షన్సు పెడితే మంచిదే. మీరు మంచి ఫలితాలు సాధిస్తే మాకేం అభ్యంతరం లేదు. ఒక ప్రత్యేక పరి స్థితిలో దేశంలో మత వాదం రాకుండా ఉండటానికి మతవాద శక్తుల ప్రాబల్యం పెరగకుండా ఉండటా నికి the Life has played an historical role. (కం)

మ.12.50

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : In the year 2004. Never in the History it has happened like that. శ్రీమతి ఇందిరాగాంధీ టైమ్‌లో ఎమర్జన్సీని కూడా బలపరచి తరువాత విమర్శ చేసుకొన్నారు. అది వేరే విషయం. చాలా దూరం పోయారు. కానీ we were never together for government. ఆ పొలిటికల్ సిట్యుయేషన్స్‌లో వచ్చిన పరిస్థితుల్లో we are forced to support. అగ్రిమెంట్స్ ఎన్ని చోట్ల జరిగాయి. మీకు మాకు తగాదాలు ఉన్న చోట్ల మేము ఎక్కు వగా గెలిచాము. వెస్ట్ బెంగాల్, కేరళ, త్రిపుర, ఆంధ్ర ప్రదేశ్ ఒక సీటు వారికి ఒకటి మాకు వచ్చాయి. మీకు కొంత లాభం జరిగితే దీనివల్లనే అంతా జరిగిందనే అభిప్రాయం మంచిది కాదు. With due respects ఎలక్షన్స్ అయిన తరువాత మేము, మాకు వచ్చిన బలాన్ని వారికి తోడ్పాటు ఇచ్చాము. గవ ర్నమెంట్‌లో బి.జె.పి. ఇతర ఎన్.డి.ఎ. మిత్రులు ఉండడానికి వీల్లేదని ఇచ్చాము. ఈ రెస్పాన్సిబిలిటీతో చేస్తున్నాము. You have to appreciate this part మీరు ఇక్కడ సొంత బలంతో అధికారంలో ఉన్నారు. But what is happening in the country. రేపు ఏమిటి? ఎందుకు ఉత్సాహపడుతు న్నారు. లోన్స్ రద్దు చేశాము, గెలిచేస్తాము, బైటపెడతామంటే .... గెలవండి. మీకు చేతనైంది చేయండి. ఆ పరిస్థితి వచ్చినప్పుడు చూద్దాము. ఆ పరిస్థితులు వస్తే చూద్దాము. పార్టీలు కూడా చూస్తాయి. దేశం కూడా చూస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాలలో సహకార రుణాల ద్వారా సెటిల్ చేసుకొన్న వారికి, కట్టినటువంటి వారికి, జనరల్ రిలీఫ్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? ప్రైవేట్ లోన్స్ తీసుకొన్న వారిని ఏమి చేస్తారు. వారి ఆత్మహత్యలను తగ్గించడానికి ఏమి

ప్రయత్నం చేస్తారు. మినిమం సపోర్టు ప్రైస్ 13 పాయింట్స్ ఇవ్వమని రికమండ్ చేశారు. మినిమం సపోర్ట్ ప్రైస్ గురించి ఏమి చేస్తారు. క్రెడిట్ మొత్తం మీరు తీసుకొండి. ఇప్పుడేదో టెంపరరీగా బెల్లం ముక్క పెట్టామని అంటే సరిపోదు. రైతులకు చాలా అనుభవాలు ఉన్నాయి. ఆ మేరకు ఫలితాలు తీసుకోవాలనే వారు పూర్తిగా ఆలోచించి చేయాలి. ఈ రిజొల్యూషన్‌ని వ్యతిరేకించే అభిప్రాయంలో మేము లేము. అవసరం ఎమిటి, అవసరం లేనిదేమిటి అన్నది ఆలోచించండి. అవసరానికి స్పందించా లనే భావనను వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, మినిమం సపోర్టు ప్రైస్ గురించి స్వామినాథన్ కమీషన్ సూచన విష యంలో మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి? రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, కల్తి మందుల విక్రయాలు పెరిగిపోతున్నాయి. దీని వల్ల రైతులు నష్టపోతున్నారు. వీటిని తప్పక అరిక ట్టాల్సి ఉంది. వీరి విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, తీర్మానంపై ఇంకా మీరు ఆమెదం తెలుపండి అని తెలి యజేయ లేదని అనుకొంటున్నాను. మంత్రి గారు తీర్మా నం పెట్టారు. ఆమోదం తెలపండి అని ఛైర్మన్ దృష్టికి రాలేదు కాబ ట్టి క్లారిఫికేషన్స్ వరకే చర్చ ఉంది. మంత్రి గారు సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. మేము అడగాలనుకొన్నవి కూడా ఆయన ముందుగానే చెప్పినందుకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఏడు శాతం నుండి ఋణాలు పావల వడ్డీకి ఇస్తామని చెప్పినందుకు రైతులు ఆనందంగా ఉంటారు. ఇది మంచి విషయమని మనవి చేస్తున్నాను. మూడు కోట్ల చిన్న, సన్నకారు రైతులకు రూ. 50 కోట్ల రుణాలు ఇస్తామని అన్నారు. కోటి మందికి పది కోట్ల రుణాలు, అంటే ఐదు ఎకరాలపైన్న ఉన్న రైతులకు పది వేల కోట్ల రుణాలు అంటే అందులోనే చిక్కు అంతా ఉంది.దయచేసి మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు బాగా ఆలోచన చేయండి. దీని వల్ల సన్నకారు రైతులకు లాభం చేకూరదు. ఇక్కడ మోసాలు జరుగుతాయి. దీనిని అరికట్టడానికి మంత్రిగారు ఏమి చేస్తారో చెప్పాలి. పువ్వాడా నాగేశ్వరరావు గారు చెప్పినట్లు, చరణ్‌సింగ్ గారు ప్రవేశపెట్టారు. దేవీలాల్ గారు పదివేల ఋణాలు అన్నారు. ఆయన మాఫీ అయిపోయారు. మీరు మాఫీ కాకూడదన్న ఉద్ధేశ్యంతోనే వారూ చెపుతున్నా రు. నేనూ కోరుతున్నాను. ఇక్కడ జరిగే తం తు దయచేసి పరిశీలించాలి. జలయజ్ఞం మంచి కార్య క్రమం. అందరం హర్షించాము. నాలుగు సంవత్సరాల కాలంలో పదహారు లక్షలు అదనంగా నీటి సౌకర్యం కలుగజేసినట్లు మంత్రి గారు చెప్పారు. ఏ ఏ జిల్లాల్లో ఎన్ని ఎకరాలకు నీటి సౌకర్యం కలుగజే శారో ఆ వివరాలు లేవని తెలియజేస్తున్నాను. ప్రాజెక్టుల వారిగా జిల్లాల్లో పూర్తి చేసినవి, చేయబోయేవి ఎన్ని ఉన్నాయి. గత నాలుగైదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసుకోవాలని మనం లక్ష్యంగా పెట్టుకొ న్నాము. ఏ ఏ ప్రాజెక్టుల క్రింద ఏఏ జిల్లాల్లో ఏ పంటకి మనం అదనంగా నీరు ఇచ్చాము. మెట్ట ప్రాంతాల్లో సాగునీరు ఉన్న ప్రాంతాల్లో అన్ని పంటలకు బీమా పథకాన్ని ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను. స్వామినాథన్ కమిటి రిపోర్టు ఇచ్చింది. దానిపైన వివిధ మం త్రిత్వ శాఖలు అధ్యయనం చెయాలి. అధ్యయనం చేసి రిపోర్టు, మార్గదర్శక సూత్రాలు ఇస్తామని అన్నారు. జాతీయ స్థాయిలోనా మన స్థాయిలోనా అది ఎంతవరకు వచ్చాయో వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, కౌలు రైతుల ఋణ విముక్తి, ప్రైవేటు వ్యక్తుల బారిన పడిన రైతుల ఋణ విముక్తి, మెట్ట ప్రాంతంలో 5 ఎకరాలుపొలం మించి ఉన్నా ఋణగ్రస్థులైన వారికి పూర్తి

మినహాయింపు, కనీసం పది ఎకరాల వరకు ఇచ్చే ప్రతిపాదన ఈ మూడూ ఈ తీర్మానంలో కల్పిస్తారా? లేదా? తెలియజేయాలి. రెండవది Our state is expected to be the largest beneficiary of the debt relief scheme just announced అన్నారు. ఆ ఎక్స్‌పెక్టేషన్స్‌కి ఉన్న ప్రాతిపదిక ఏమిటి? చెప్పాలి.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని : అధ్యక్షా, మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గార్కి, సోనియా గార్కి, మన్‌మోహన్ సింగ్ గార్కి ధన్యవాదాలు తెలియజేసున్నాను. 60వేల కోట్ల రూపాయలు మాఫీ చేయడం చారిత్రాత్మకం. నేను రైతు కుటుంబం నుండి వచ్చాను. మా అదృష్టం ఏమంటే, రాజు రైతు అయితే, రైతే రాజు అయితే మా ప్రియతమ ముఖ్యమంత్రి రైతు పక్షపాతి. రైతు కుటుంబం నుండి వచ్చి రైతుల బాధలు తెలుసు కాబట్టి 2004 ఎన్నికల ముందు రైతు సంక్షేమం అన్న ధేయంతోనే అధి కారంలోకి వచ్చాము. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చే ఫైలుపై ముఖ్య మంత్రి గారు సంతకం చేశారు. రైతుల ఋణాలు మాఫీ చేస్తామని దాదాపు రూ.1200కోట్లు మాఫీ చేయడం జరిగింది. మా ముఖ్యమంత్రి గారి ఆలోచనా సరళి, మన్మోహన్ సింగ్ గారి ఆలోచనా సరళి ఒకే విధంగా ఉన్నందుకు నేను ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఎమ్.ఎల్.సి.గా గర్వ పడుతున్నాను. మన ముఖ్య మంత్రి గారి ఆలోచనా సరళినే వారు తీసుకొని యింప్లిమెంట్ చేసినందుకు సంతోషంగా ఉంది. ఆల్ ఫాబెటికల్‌గానే కాదు అక్షర క్రమంలో కూడా ఆంధ్ర ప్రదేశ్ ఆలోచనా విధానం యావత్ భారతదేశా నికి ఆచరణీయం కావడం నాకు సంతోషంగా ఉంది.

మ.1.00

ఇంకొక విషయం అధ్యక్షా, రైతు అనే వాడు చాలా ఆత్మాభిమానం కలవాడు. ఈ ఆత్మ హత్యలు ఎందుకు జరుగుతున్నాయంటే , ఒక గ్రామంలో ఒక రైతు ఇంటికి నీవు ఈ అప్పు కట్టలేవు, నీవు కట్టలేదు కాబట్టి నీ ఇల్లు జప్తు చేస్తున్నాను అని వస్తే అతను భరించలేడు, అంటే అంతటి ఆత్మాభిమానం కలవాడు రైతు . కాబట్టి అతను ఆత్మహత్యకు పాల్పడుతున్నాడు. అదే కోట్లున్న పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టులు పన్నులు ఎగవేస్తున్నారు గాని, న్న పాటి ఆదాయం పొందే రైతు మాత్రం ఆత్మాభిమానం కలవాడు కావడంతో, రూ. 10 వేలు, 20 వేలు అప్పున్నా కూడా రైతు తను అప్పుకట్టలేదని,ఇల్లు జప్తు చేస్తామని అంటే,అలాంటి పరిస్థితులలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతున్నాడు. నిజంగా ఇప్పుడు రుణాల మాఫీవల్ల రైతులకు చాలా మంచి జరు గుతోంది. ఒకప్పుడు వ్యవసాయం దండుగ అన్నారు, కానీ ఈ రోజు వ్యవసాయం ఒక పండుగ అధ్యక్షా. ఆంధ్ర ప్రదేశ్‌లో రైతు బంధుకు గుళ్లుకడుతున్నారు మా వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అధ్యక్షా. గుళ్లు అంటున్నారేమో, భాక్రానంగల్ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తూ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారు టెంపుల్స్ ఆఫ్ ది న్యూ ఏజ్ అన్నారు. మన ఈ ముఖ్యమంత్రి గారు ఆధునిక దేవాలయాలైన ఈ ఆనకట్టలు, వాటిని కట్టినందుకు మరొక్కసారి మా ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి రైతుల తరఫున ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ పి. నరసింహా రెడ్డి : అధ్యక్షా, గౌరవ అగ్రికల్చర్ మంత్రి గారిని అడుగుతున్నాను. మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఖరీఫ్‌కు లోను తీసుకునేది జూన్, జూలై, ఆగస్టులలో తీసుకుంటారు. ఇప్పుడేమో సెంట్రల్ గవర్నమెంట్ మార్చి 2007 వరకు అని చెప్పారు. దానిని 2007 ఆగస్టు వరకూ పెంచడానికి

ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాము. ఆ విధంగా సెంట్రల్ గవర్నమెంటుకు తెలియజేయాలని, దానివల్ల ప్రజలకు ఉపయోగం వుంటుందని , ఇప్పుడైతే ఒక 20 శాతం రైతులకే ఉపయోగం ఉంటుంది. అప్పుడు 90 శాతం రైతులందరికీ ఉపయోగం ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, భారతీయ రైతు అప్పులలో పుట్టి, అప్పులలో పెరిగి, అప్పులలో గిట్టుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి రూ. 60 వేల కోట్లను ఇచ్చి వాళ్లను ఆదుకునేందుకు ముందుకు వచ్చినందుకు ప్రభుత్వానికి, దానికి స్ఫూర్తిని ఇచ్చినందుకు డా. రాజశేఖర రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, సన్న న్నకారు రైతాంగానికి వెసులు బాటు కలిగించే విధంగా సుమారుగా రూ. 60 వేల కోట్లు రాయితీలు కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యంగా , మన ప్రియతమ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ గారికి , అలాగే సిపిఎ అధినేత అయిన శ్రీమతి సోనియా గాంధీ గారికి ప్రత్యేకమైనటువంటి అభినందనలు, ధన్యవాదాలూ తెలియజేస్తూ, దానిలో పొందుపరచినటువంటి ప్రామాణికాలను కూడా ఇప్పడు చెప్పవలసిన అవసరం ఉంది. 2007 సంవత్సరం మార్చి 31 నాటికి పంపిణీ చేసిన వ్యవసాయ రుణాలలో 2008 ఫిబ్రవరి 28 వ తేదీ వరకూ చెల్లించకుండా మిగిలిపోయిన వాటికే వర్తిస్తుంది అని చెప్పారు. ఈ నాడు మనం చూసినట్లైతే మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా వ్యవసాయ రంగానికి అనేకమైనటువంటి రాయితీలు ఇస్తూ, ఒక ప్రక్క 25 లక్షల మందికి ఉచిత కరెంటు ఇస్తూ, ప్రాజెక్టుల కోసం 2008-09 సంవత్సరంలో 16,500 కోట్ల రూపాయలు జలయజ్ఞం కోసం కేటాయించడం జరిగింది.

అలాగే రాబోయే సంవత్సరంలో అంటే 2008-09 సంవత్సరానికి వ్యవసాయం నిమిత్తం 3 శాతం మందికి పావులా వడ్డీకి రుణాలు ఇవ్వడం మనం చూస్తున్నాము. ఈ నాడు రాష్ట్రంలో ఆహార ఉత్పత్తుల ప్రగతిని చూసినట్లైతే, దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రం సర్వతోముఖంగా ముందుకు పోతున్నది. 180 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ఉత్పత్తికి ప్రభుత్వం ఇచ్చిన రాయితీలు, వ్యవసాయ రంగానికి వేసిన పెద్దపీట అని నేను ముఖ్యంగా చెబుతున్నాను.

ఒకటే నండీ, దీనిలో కేంద్ర బడ్జెటులో చెప్పిన విధంగా రాష్ట్రంలో ఉన్న పేద రైతులందరూ కూడా మార్చి నాటికే వారు తీసుకున్న రుణాలను అప్పోసప్పో చేసి కట్టేయడం ద్వారా వారికి రాయితీ రాదేమోననే భావన కలుగుతున్నది. దీనికి సంబంధించి రాష్ట్ర ముఖ్య మంత్రి గారిని ఈ విషయాన్ని కేంద్ర దృష్టికి కూడా తీసుకు వెళ్లి వారికి కూడా కొంత వెసులు బాటు కలిగే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. వ్యవసాయరంగంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు పోతుందని భావిస్తూ, ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకుని , దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాలని మీ ద్వారా వ్యవసాయ శాఖా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, పేదరికం నిర్మూలన కొరకు , ఇందిరా గాంధీ గారి గరీబీ హఠావో కార్యక్రమంతో ఎలా అయితే దేశాన్ని కుదుపు కుదిపారో ఆ రోజుల్లో. అలాగే, ఈ రోజు

సోనియా గాంధీ గారి నాయకత్వంలో యుపిఎ ప్రభుత్వం ఇంత బ్రహ్మాండమైన బడ్జెటు, విప్లవాత్మకమైన బడ్జెటు, రైతు మేలు కోరే బడ్జెటు, సన్నకారు, చిన్న *కారు బడ్జెటు ,మధ్యతరగతి బడ్జెటు బాగా* వచ్చింది. నేను, మిత్ర పక్షాలు, అపోజిషన్ పార్టీల వారు అందరం కోరుకునేది ఒకటే. కొద్దిగా జీర్ణించుకుని మంచికి మంచి చెప్పండి. సూచనలు చేయండి. మా సోదరుడు చెప్పినట్లు మూడు నెలలు పెంచాలి. ఏదైతే జూలై, ఆగస్టు వరకూ పెంచాలని. దానిని కూడా వ్యవసాయ శాఖా మాత్యుల ద్వారా ఈ రెజల్యూషన్‌లోనే పెడితే ఇంకా వెసులుబాటు వుంటుంది. ఇది గ్రామ స్థాయి రైతు వరకూ వెళ్లిపోయింది . సభ్యులు నాగేశ్వర రావు గారు కొన్ని వాస్తవాలు చెబుతున్నప్పటికీ , అప్పుడప్పుడు చురకలు అంటిస్తుంటారు, ఇది ఇది కార్యక్రమం అని వారి సహజమైన శైలిలో చెబుతారు. వారు పొగిడేదీ, తిట్టేదీ తెలియదుగాని మొత్తం మీద సూచనలు మాత్రం ఇస్తుంటారు. సూచనలు సూచనలుగా చేయండి. జరిగిన దానికి భారత దేశ చరిత్రలో , సోనియా గాంధీ గారి నాయకత్వంలో యుపిఎ ప్రభుత్వం ఇంత మంచి బడ్జెటు, నాకు తెలిసినంతవరకూ, రూ. 60 వేల కోట్లు ఇచ్చి రైతులకు వెసులుబాటు చేస్తే, నానార్థాలు చెబుతున్నారు. ఒకాయన నేను చెప్పడం వల్లనే వచ్చింది. నేను గర్జన చేయడం వల్లనే వచ్చింది అని రకరకాలుగా అంటున్నారు. దయచేసి విష సంస్కృతి లేకుండా కొద్దిగా జీర్ణించుకునే శక్తినీయాలని భగవంతుని కోరుకుంటున్నాను. ప్రభుత్వం అంటే అందరిదీ, మీదీ మాదీ కాబట్టి ఈ రోజు బ్రహ్మాండమైన కార్యక్రమం జరిగింది. ఇది ఓట్ల కొరకు కాదు. రైతుల కొరకు, రైతుల మేలు కొరకు చేసిందని చెబుతూ, వ్యవసాయ శాఖా మంత్రి గారు ఈ సూచన కూడా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బకాయిల మాఫీని ప్రకటించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, బ్యాంకులలో తీసుకున్న అప్పులను రెగ్యులర్‌గా కట్టేటువంటి వారికి ఇందులో ఈ వెసులుబాటు లేనట్లుగా ఉంది కాబట్టి, వారికి కూడా వెసులు బాటు కలిగించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే విధంగా , కనీస మద్దతు ధరలు కొన్ని క్రాప్స్‌కు ఉన్నాయి, కొన్నిటికి లేవు . కమర్షియల్ క్రాప్స్ అంటున్నారు. ఒకొక్క సారి రేట్సు అబ్‌నార్మ ల్‌గా పెరుగుతున్నాయి. అబ్‌నార్మల్‌గా పడిపోతున్నాయి. కాబట్టి, మిర్చి , పసుపు వంటి పంటలకు మనం ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి చెప్పే విధంగా ఆలోచన చేయాలి. అలాగే, కల్తీ పురుగు మందుల గురించి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. అగ్రికల్చర్ రిలేటెడ్ ఇండస్ట్రీలు , పౌల్ట్రీ అండ్ ఫిషరీస్ ఇండస్ట్రీస్. ఈ రోజు పౌల్ట్రీ ఇండస్ట్రీ లో కూడా తీసుకున్న అప్పులు కట్టలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వాటి గురించి కూడా ఇందులో పొందుపరిస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రెండు అంశాలు. స్వామినాథన్ కమిటీకి రిపోర్టుకు సంబంధించింది మంత్రి గారు తీర్మానం కూడా పెట్టారు. అధ్యక్షా, ఈ రూ. 60 వేల కోట్లు రైతులకు ఇవ్వడం అనేది మంచిది, సంతోషకరమైనదే. కానీ అదే సందర్భంలో ఇందులో కొన్ని వివరణలు కోరవలసిన అవసరం ఉన్నది అధ్యక్షా. ముఖ్యంగా 2007 మార్చి 31 లోపు తీసుకున్న వారికి అని ఉంది. సాధారణంగా బ్యాంకులు అప్పులను మార్చి 31 లోపు వసూలు చేసుకుంటాయి. అప్పులు ఇచ్చేది మార్చి 31 తర్వాత. కాబట్టి మార్చి 31 తర్వాత అనేది పెట్టకపోతే నష్టం జరుగుతుంది. అందుకని గవర్నమెంటు ఎప్పటి నించి అయితే జీవో ఇస్తున్నదో, ఆ జీవో ఇచ్చినప్పటి నుంచి బకాయి పడిన

రైతాంగానికి వడ్డీ రాయితీ వర్తింపజేయాలని కోరాలని, అలాగే ప్రైయివేటు అప్పులు అధ్యక్షా. ఈ రోజు అందరికీ తెలిసిందే పేదవారందరూ కూడా ప్రైయివేటు వారి మీదనే ఆధారపడుతూ ఉంటారు. కాబట్టి పేద వారి ప్రైయివేటు అప్పులకు కూడా ఇది వర్తింపజేసే విధంగా వ్యవహరించడం మంచిది. అదే విధంగా కొందరు రెగ్యులర్‌గా బ్యాంక్సులో అప్పులు కడుతున్నారు. అలా కడుతున్న వారికి అన్యాయం జరుగుతున్నది. కాబట్టి, ఈ అప్పులు కట్టే వారికి కూడా ప్రోత్సాహం, ఎంత అమౌంటు ఇస్తారు ఏమిటి అన్నది పరిశీలించి, ఆ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నది నాకున్నటు వంటి అభిప్రాయం .

ఇంకొక విషయం, ఈ స్వామి నాథన్ కమిషన్ రిపోర్టుకు సంబంధించి, సరే ప్రభుత్వం ఎన్ని చేస్తుంది? ఎన్ని కోట్లు ఇస్తుంది అన్న దానికన్నా, ఎంతమంది రైతులకు అందుతున్నది ? ఎన్ని ఆత్మ హత్యలు నివారించ బడుతున్నాయి అన్నది ప్రియారిటీ తీసుకోవాలి. ఇందులో ముఖ్యమైంది అధికార యంత్రాంగం సమన్వయంగా పనిచేయడం లేదు. గవర్నమెంటు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో సమన్వయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. అందుకని సమన్వ యంతో కూడిన యంత్రాంగాన్ని రూపొందించి అమలు చేయాలని కోరుతున్నాను.

మ. 1.10

ఉదాహరణకి పంటల మద్దతుధర అమలు చేసే తీరు. అదేవిధంగా నకిలీవిత్తనాలు, మనం ఎన్ని డబ్బులు ఇస్తే ఏమి అధ్యక్షా. పంట పండించిన రైతుకి మద్దతు ధర నిర్ణయించాలి, అమలు చేయాలి. రెండవది, విత్తనాల దగ్గరనే మోసం జరుగుతున్నప్పుడు, ప్రభుత్వం ఎన్ని రాయితీలుఇస్తే ఏమి ఉపయోగం. అందుకనే, విత్తనాలు నాణ్యమైనవి ఇవ్వాలి, సకాలంలో ఇవ్వాలి. మీరు మౌలికమైన పాయింట్స్‌ని నిర్లక్ష్యం చేస్తే, మనం ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చినా దండగే. అందుకని మౌలికమైన అంశాల మీద ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకోవాలి. ఆవిధమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డిః భారత దేశంలో వ్యవసాయం మరో గుండెకాయలాంటిది. వ్యవసాయానికి చాలా ప్రాముఖ్యత ఉంది. కేంద్ర ప్రభుత్వం చిన్న రైతులకు, సన్నకారు రైతులకు రూ.60 వేల కోట్ల బాకీ మాఫీ చేసింది. నేను స్వయంగా నిన్నగాకమొన్న గౌరవ మంత్రివర్యులు షబ్బీర్ ఆలీ గారి నియోజకవర్గానికి ముఖ్యమంత్రిగారు వచ్చారు. అంతకుముందురోజే, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేయడం జరిగింది. కాబట్టి ముఖ్యమంత్రిగారు దానిమీద చాలా స్ట్రెస్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు వెళ్లిపోయిన తరువాత గంటా రెండు గంటలు నేను అక్కడనే ఉండి. దాదాపు 20, 30 మంది రైతులు మాకు తెలిసిన వాళ్లతో మాట్లాడాను. ప్రతి వాళ్లు నాకు రూ.15 వేలు లాభం అయ్యిందంటే, నాకు రూ.20 వేలు లాభం అయ్యిందంటే. వాళ్ల ఆనందాన్ని నిజంగా తలచుకుంటే ఎంత ఆచర్యం కలుగుతుందో. ఈరోజు రైతు చాలా హ్యాపీగా ఉన్నాడు. మన బాకీలంతా మాఫీ అయ్యింది, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందనే ఫీలింగ్‌తో సంతోషంగా ఉన్నాడు. అయితే, ఈ తీర్మానాన్ని మనస్ఫూర్తిగా నేను బలపరుస్తున్నాను. కొద్దిగా కల్తీ మందులను, నకిలీ విత్తనాలను లేకుండా చేస్తే చాలా మంచి జరుగుతుందని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులు రఘువీరారెడ్డిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, తీర్మానం పెట్టారు, అభినందిస్తా, తీర్మానం పాస్ చేస్తారు. కాని సైకోఫ్యాన్సీ కొద్దిగా అవసరానికిమించి ఎక్కువ ఉన్నట్లు, ఈ స్తుతి బాగా లేదు. నేను చరిత్రలో చాలా విషయాలు చూశాను. నాకు ఇందిరాగాంధి గారి పీరియడ్ కూడా గుర్తుకు వస్తుంది. కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా డి.కె.బారువాగారు ఉండేవారు. India is Indira, Indira is India అని అన్నారు. ఇది అయిన తరువాత ఎమర్జెన్సీ వచ్చింది, People have rejected.

MR. CHAIRMAN : You are prompting వారు చెప్పకముందే, మీరు అడ్వాన్స్‌గా వారి నోటితో అనిపిస్తున్నారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: ఎందుకంటే అనుమానం లేకుండా, ఇప్పుడు రోశయ్యగారు, రంగారావుగారు, ఇంకా పెద్దపెద్ద వాళ్లు ఉన్నారు. మా వయస్సుకంటే మించిన వాళ్లుగాని, కాంగ్రెస్‌లో ఎక్కువ కాలం నుంచి ఉన్నవాళ్లు. వాళ్లకేదైనా చెబితే, మా కొలిగ్స్ కాబట్టి, మా తరువాత జనరేషన్ వాళ్లు, చెప్పనివ్వండి నేర్చుకోనివ్వండి, మేము కూడా నేర్చుకుంటాం. Nothing wrong in it. నేను అనేది ఏమిటంటే, అంత బాగా ప్రెయిజ్ చేసీ, ప్రెయిజ్ చేసీ వేరే పార్టీలోకి వాళ్లే పడద్రోశారు. డి.కె.బారువాగారు అయితే లేరు తరువాత చనిపోయారు వదిలేయండి.

MR. CHAIRMAN : Subject is Swaminathan recommendation and resolution.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అందుకని నేననేది ఏమిటంటే, ఈ స్తుతీ విప్లవం has got some meaning in political terminology. విప్లవాత్మకమని, ఏది అనొచ్చు, అనకూడదు, అడ్జెక్టీవ్ అని ఆలోచన చేద్దాము. అభినందించుకోండి మేమేమి కాదనడం లేదు. You got a chance. You have got every right to do it. కాని ఏమేరకు అవసరమైతే ఆ మేరకు పొకడ్తలు ఉండాలి. ఏమేరకు విమర్శని సద్విమర్శగా తీసుకుంటారో, ఆ మేరకు మీకు మంచిదని చెపుతున్నాము, వినరనుకోండి, చరిత్రలో చాలా అంశాలు చూశాము. అందుకని ఆ వైపు ప్రయాణం చేయవద్దని, మిత్రులను కోరుతున్నాను.

శ్రీ ఆర్.వెంకట రామా రెడ్డి: అధ్యక్షా, ఇట్లా నిర్ణయం తీసుకున్నందుకు, first of all I congratulate the Central Government. కాకపోతే చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏదైతే నిర్ణయం తీసుకుందో. ఓల్డ్ డ్యూ వాళ్లను తీసుకుంది. It has been a practice. వీకర్ సెక్షన్స్ హౌసింగ్‌కి ఎలా ఇళ్లు కట్టిస్తామే. వీకర్ సెక్షన్ హౌసింగ్ మనము ఎలా పెన్షన్లు ఇస్తామో. అదేవిధంగా ఎవరైతే ఋణభారము కట్టలేని వాళ్లు ఉన్నారో, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, అది అభినందనీయం. అయినప్పటికీ, చాలా మంది సభ్యులు ప్రెషర్స్ ఏదైతే వుందో కావాలని కోరుతున్నారు. ఆది ప్రభుత్వం పరిశీలన చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ప్రభుత్వం బలహీన వర్గాలకు సపోర్టుచేసినట్లే, అప్పు కట్టలేని వారికి సపోర్టుచేసింది. అయినా ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్‌లోని రైతాంగాం చాలా మంది ఇంట్రస్ట్ మాఫీ చేస్తారనే ఉద్దేశంతో చాలా మంది రైతులు కట్టడం లేదు కాబట్టి. ఈ లబ్ది పొందాలని ఒకటి. రెండవ ఉద్దేశం, 25 పర్సెంట్ ఏదైతే one time selltementకి ఇచ్చినారో, ఇది 50 పెర్సెంట్‌కి పెంచితే బాగుంటుంది. ఎందుకంటే,

మన ఆంధ్ర రాష్ట్రంలో రీషెడ్యూల్ చేసి రూ.10 వేలు ఉంటే అది రూ.30 వేలైయింది. ఆ రూ.30 వేలు అసలుగా మార్చారు. ఆ రూ.30 వేలకు రూ.3 వేలు ఇంట్రస్ట్ అయ్యింది. కాబట్టి, పెద్దలు రోశయ్య గారు దీనిని క్షుణ్ణంగా ఆలోచించాలని, నేను మీ తరపున మనవిచేస్తున్నాను.

స్వామినాధన్ కమిటీ రిపోర్టు మెట్ట వ్యవసాయం గురించి, అగ్రికల్చర్ మినిష్టర్ గారు కూడా చాలాసార్లు చెప్పారు. ఏమైనా మీ ద్వారా సూచించేదేమంటే, మన మెట్ట వ్యవసాయంలో అనుకున్నరీతిగా ప్రగతి సాధించలేదు. ఇంతకుముందు ప్రొఫెసర్ కె.వి రావు గారితో మాట్లాడి చెప్పాను. పెసర్లుగాని, మినుములుగాని, సెనగలుగాని, కందులు గాని, ఇంకా ఏ పంటలైనా. గత 25 సంవత్సరాల నుంచి ఏమాత్రం అభివృద్ధి చెందలేదు. సస్టెబులిటీగాని, రెసిస్టేన్స్‌గాని గాని, లేకపోతే ప్రొడక్షన్‌లోగాని ఏవిధంగా పెరగలేదు కాబట్టి. ఈ మెట్ట ధాన్యాల గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ఈ సభద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.శ్రీనివాసులుః అధ్యక్షా, నేను ఇంకా దీని గురించి ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు. ఒకే ఒక్క మాట చెప్పాలనుకున్నాను. ఈ పావలా వడ్డీ అనే టర్మ్, పావలా వడ్డీ కాన్సేప్ట్ this has gone into the dictionary of economics ఎందుకంటే, మన సెంట్రల్ గవర్నమెంట్ కూడా మైక్రో ఫైనాన్సింగ్ బిల్లు ఒకటి It is before the Select Committee of Parliament. They have taken the Bill, at the inspiration of Dr. Y.S.Rajasekhar Reddy and also at the inspiration of the Noble Prize Winner from Bangladesh. This particular Bill, if it comes into operation, it will remove/eradicate/reduce a maximum financial operations and burdens of small and medium ryots. This piece of information, I wanted to tell. It is but natural to feel and congratulate the C.M. for propagating the 'pavala vaddy or a particular system. It has caught fire in the entire country and every where it is being talked abou it is also going into the dictionary of business. I strongly support the resolution and wish all the best to the Agriculture Minister, the Finance Minister and the Chief Minister of the State.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, పెద్దలందరూ చాలా సూచనలిచ్చినారు, వారికి ధన్యవాదాలు. ఒకటి, 311 నోటీసుకు సంబంధించి స్వామినాధన్‌గారి రికమండేషన్స్ గురించి నేను ఇదివరకు చెప్పాను. ఇన్ని చర్యలు తీసుకుంటున్నా, ఆత్మహత్యలు ఇంకా ఉన్నాయనే ఆందోళన గౌరవసభ్యులు వ్యక్తం చేసినారు. మా ప్రభుత్వం క్రొత్తలో వచ్చినప్పుడు నెలకు 180 ఆత్మహత్యలు జరిగేవి. అటువంటివి ఇప్పుడు బాగా తగ్గినాయి.

మ. 1.20

అది నెలకు 7, 8 అత్మహత్యలకు తగ్గింది, అది కూడా మాకు బాధ కలిగించేదే . ఏ ఒక్క రైతు కూడా వ్యవసాయం డిస్ట్రెస్‌తో ఆత్మహత్య చేసుకోకూడదు . ఇది కూడా నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఈ సంఖ్యల గురించి కొంత మంది రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. గతంలో అసెంబ్లీలో మేం కూడా ఉన్నాం. ఆత్మహత్య అనే పదం ఒకటి ఎత్తితే అదేదో ఒక బూతు పదం మాదిరి గత ప్రభుత్వం వాళ్లు దాన్ని మాట్లాడటానికి కూడా అలో చేసేవారు కారు. More than that ఆత్మహత్యలు ఉన్నాయని రికార్డులో కూడా లేకుండా క్రింది వరకు ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇచ్చినారు . ఆ విధంగా కాకుండా వాళ్లు అనేకం అన్నారు ఈ ఆత్మహత్యలు కేవలం ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయల

కోసమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నటువంటి సందర్భాలు కూడా ఉన్నాయి . ఒక సంవత్సరం అంటే 1997-1998 లో ఇచ్చి వాటిని రద్దు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి . రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి రోజే నిర్ణయం తీసుకుని ఇది రైతుల ఆత్మహత్య అవునా కాదా అని నిర్ధారణ చేయడానికి ఒక కమిటీని కూడా వేశారు . ఆర్.డి.ఓ, డి.యస్.పి, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ వాళ్లకు వేసి మాకు పేపర్లో రాని, టీవి లో రాని లేకపోతే ఏదైనా ఫోన్‌లో రాని ఏ రకంగానైనా ఆత్మహత్య జరిగింది అనేది మా నోటీసుకు వస్తే, లేదా పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ రానివ్వండి వెంటనే ఇది రైతుకు సంబంధించినటువంటి ఆత్మహత్యనా కాదా అని నిర్ధారించేటటువంటి ఒక సిస్టమటైజ్ చేశాము, institutionalise చేశాము. అంటే ఆత్మహత్యలు తొక్కి పెట్టవలసిన అవసరం లేదు, అటువంటి వాళ్లకు ఈ రోజు లక్షన్నర రూపాయలు రిలీఫ్ కూడా ఇవ్వడం జరుగుతుంది . Even మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కాదు, ప్రభుత్వం ముందు 1997 వ సంవత్సరం నుంచి కూడా ఇస్తున్నాం . దురదృష్టమేమిటంటే ఆ రోజు ఆత్మహత్యల సంఖ్య ఎక్కువ కానీ రికార్డ్ లేదు, చివరికి FIRలు కూడా లేకుండా చేశారు . ఎక్కడైతే మాకు ఎవిడెన్స్ దొరికిందో అంత వరకు ఇవ్వగలిగాం . నేను ఒక విషయం గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను, ఈ ప్యాకేజీ అనేది మేమిచ్చేది ప్రారంభం చేసిన తర్వాత, లక్షన్నర రూపాయలు ఇస్తున్నాం . వాళ్లకు అదనంగా అవకాశాలు ఉన్నచోట పాడి పశువులు ఇస్తున్నాం, మరో రకమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం, భూములు ఇస్తున్నాం . అయినా ఆత్మహత్యలు తగ్గుతున్నాయి . రైతులు డబ్బు కోసం ఆత్మహత్యలు చేసుకునేంత నీచానికి దిగజారడు రైతు అనేది స్పష్టంగా మా ప్రభుత్వంలో నిరూపణ అయ్యింది, తగ్గినాయి, తగ్గుతున్నాయి, మాకు విశ్వాసం ఉంది. మేం తీసుకుంటున్నటువంటి చర్యల ద్వారా రాబోయే రోజులో పూర్తిగా ఇది నిలుపుదల అవుతుంది . మీరు సలహాలు, సూచనలు ఇవ్వండి, ఇంకా ఏం చర్యలు తీసుకుంటే రైతులకు ఉపశమనం కలుగుతుందో తప్పకుండా చేస్తాం . బయట కొంత మంది రాజకీయలు చేస్తున్నట్లుగా ఇక్కడ కూడా ఒక న్న *మాట అన్నారు, మీరు చేసేటటువంటివి అన్నీ కేవలం ఎన్నికల కోసమే అని. దయచేసి ఆలోచన చేయండి మొదటి రోజు నుం* చి ముఖ్యమంత్రిగారి మొదటి సంతకం నుంచి ఈ క్షణం వరకు ప్రతి నిత్యము రైతులకు సహాయ కార్యక్రమాలు అనేవి నిరంతరంగా జరుగుతున్నాయి, జరుగుతాయి. This is not an end. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం We always feel every day it is only a begining అని అనుకునే వాళ్లం. It is a continuation. అందు కోసం దయచేసి మీరు అర్థం చేసుకోండి. ఇంకా చాలా విషయాలు చెప్పాను, నేను ఆ విషయాల్లోకి పోను ఎందుకంటే నాకు తెలిసినంత వరకు ఈ బడ్జెట్ సంబంధించిన కొన్ని సబ్జెక్ట్సు మీద డిస్కశన్ కూడా వస్తుంది, అందులో అగ్రికల్చర్ డిస్కషన్ ఖచ్చితంగా ఇక్కడ వస్తుందని నేను భావిస్తున్నాను. అందులో అన్ని విషయాలు రెండు గంటలో, మూడు గంటలో చర్చించుకుందాం, ఆ విషయాల్లోకి డీప్‌గా వెళ్లకుండా నేను ఒకటే మనవి చేస్తున్నాను. స్వామినాథన్ కమీషన్ భారత ప్రభుత్వం వేసింది దాన్ని నిజాయితీతో అమలు చేయాలని చెప్పి. ఇప్పటికే వేసినటువంటి కొన్ని కమీషన్స్ ఏవైతే ఉన్నాయో వాటిని డెఫినిట్‌గా అమలు పర్చడం కూడా జరిగింది. వైద్యనాథన్ కమీషన్ కూడా వేసింది మేమే, దాన్ని అమలు చేశాం ఈ రోజు స్వామినాథన్ కమీషన్ వేసింది మేమే, దాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నాం. ఇప్పుడు కొంత మంది పాపం దానికి సంబంధించి స్వామినాథన్ కమీషన్ నివేదికలో ఉన్నటువంటి అంశాలను తెలుసుకుని దాని పట్ల ఉద్యమాలు చేయడానికి కొంత మంది తయారైపోయారు, దాన్ని మేమే సాధించామని చెప్పుకోవడానికి ముందే వాళ్లు పాపం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మా ఊర్లో ఒకరో, ఇద్దరో లిటిగెంట్సు ఉంటారు, మామూలుగా ఆఫీసుకు

పోతుంటారు, వాళ్లకి పనీ పాట ఏమీ ఉండదు. వాడు సేద్యం చేయడు, ఏమీ చేయడు మామూలుగా ఆఫీసులకు పోతారు, ఆఫీసులో ఏదో ఒక విషయాన్ని ముందే తెల్సుకుని వచ్చి ఊర్లో చెప్పి వాని దగ్గర వీని దగ్గర పది, ఇరవై రూపాయలు వసూలు చేసుకునేటటువంటి బ్రోకర్స్ ఉంటారు. నేను అక్కడ ఉంటారేమో అనుకున్నాను, మా మారెప్ప అయితే ఇంకా బాగా చెబుతాడు చీటర్స్, గీటర్స్ అని చెబుతాడు. నేను దాంట్లో పోకుండా ఇక్కడ కూడా ఏవైతే మేము చేయబోతమో ఖచ్చితంగా చేస్తామని చెబుతామో దాన్ని ఒక ఇష్యూగా చేసి అది అయిన తర్వాత ఇది మావల్లే సాధ్యమైంది అని చెప్పుకోవడానికి కొంత మంది ప్రయత్నం చేస్తున్నారు, అది వాళ్ల విజ్ఞతకి వదులుతున్నాం కానీ, ఏది ఏమైనా I assure the house స్వామినాథన్ గారి రికమండేషన్స్ ఏవైతే ఉన్నాయో ఇది భారత ప్రభుత్వం సిన్సియర్‌గా ఇంటర్ మినిస్ట్రీరియల్‌కి సంబంధించినటువంటి భారత ప్రభుత్వం అక్కడ ఫామ్ చేసింది. వాళ్లు చాలా సీరియస్‌గా అధ్యయనం చేస్తున్నారు, వాళ్లు రికమండ్ చేసినవన్నీ కూడా భారత ప్రభుత్వం ఒప్పుకుంది, వాటిని ఇంప్లిమెంటు చేయడం జరుగుతుంది. Meanwhile, without waiting further రాష్ట్ర ప్రభుత్వంగా రికమండేషన్స్ రాక పూర్వమే ఇప్పటికే అనేకమైనటువంటి అంశాలలో మేము ఇంప్లిమెంట్ చేస్తున్నాం. ఇందాకనే నేను చెప్పినట్లుగా కొన్ని పాక్షికంగా చేశాం, కొన్ని పూర్తిగా చేశాం. ఒకటి రెండు విషయాలు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను . గౌరవ స్వామినాథన్‌గారు ఏమన్నారంటే ఈ విస్తరణ కార్యక్రమంలో గ్రామాలలోనే ఒక మోడల్ ఫార్మర్‌ని తయారు చేసి అతనికి పూర్తి ట్రైనింగ్ ఇచ్చి అదే గ్రామంలో ఉండేటటువంటి వానికి పూర్తి టెక్నాలజీ సపోర్ట్ ఇవ్వాలి తద్వారా ఆ గ్రామంలో ఉండే రైతులతో అతను ఉపయోగకరంగా ఉంటాడని . గౌరవ ముఖ్యమంత్రిగారు నాలుగు అడుగులు ముందుకేసి ఒక గ్రామానికి ఒకరు కాదు ప్రతి 250 మంది రైతు కుటుంబాలకు కూడా ఒక ఆదర్శ రైతు అని ఎంపిక చేసి అందులో పదవ తరగతి పాస్ అయి ఉండాలి, వ్యవసాయం చేస్తుండాలి, అదే ఊళ్లోనే ఉండాలి, వాళ్లకి స్వామినాథన్ గారు వెయ్యి రూపాయలు కూడా ఇవ్వమని చెప్పారు. మేం నెలకి వెయ్యి రూపాయలు అతనికి గౌరవ వేతనం ఇస్తూ ప్రతి నెలా అతనికి ఒక పాడిపంటలు అనే మ్యాగజైన్ కూడా పంపిస్తూ నెలకి ఒక రోజు ఆ మండలంలో ఉన్న వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాల అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు రిఫ్రెష్ గ్రామాల్లో ఉన్న పరిస్థితులు వీళ్లు తెలుసుకోవడం, ఈ ప్రభుత్వ విధానాలు వాళ్లకి తెలియజేసే కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ కార్యక్రమం ఈ భారతదేశంలో మొట్ట మొదట స్వామినాథన్‌గారి నివేదిక ఇస్తూనే అమలు పరిచినటువంటి తొలి రాష్ట్రం మా రాజశేఖర్ రెడ్డి గారి పాలనలో ఉన్నటువంటి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమే. అదే విధంగా రైన్ వాటర్ హార్వెస్టింగ్‌కి సంబంధించి వాటర్ షెడ్స్ బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. అదే కాక అతను అన్నాడు ఈ రోజు ఇరిగేషన్ వాటర్ గురించి. మొన్ననే హైదరాబాదుకి వచ్చినారు, ఎంత అభినందించారంటే జలయజ్ఞమనేటటువంటిది ఈ భారత దేశమంతా కూడా వచ్చే అయిదు సంవత్సరాలలో రెండు కోట్ల ఎకరాలకు నీరు ఇవ్వాలనుకుంటే ఈ ఒక్క రాష్ట్రంలోనే కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం ఈ రాష్ట్రంలో జరుగుతుంది. నేను ఎక్కువ సమయం తీసుకోకుండా ఇవన్నీ ఉన్నాయి 4 శాతం వడ్డీకే ఋణాలు ఇవ్వాలని అన్నారు, ఈ రోజు 3 శాతానికే ఋణాలు ఇస్తున్నాం . అంటే ఇప్పటికే అతను రికమండేషన్స్ ఇచ్చినటువంటివి మేము ఇప్పటికే కొన్ని ఇంప్లిమెంట్ చేస్తున్నాం, కొన్ని పాక్షికంగా చేస్తున్నాం . ఇప్పటికే భారత ప్రభుత్వం వాళ్లు ఆమోదించిన తర్వాత నూటికి నూరు పాళ్లు చేయడం జరుగుతుందని చెప్పి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను. రెండవది యం.యస్.పి కి సంబంధించి కానీ లేకపోతే సీడ్‌కి సంబంధించి కానీ లేకపోతే భీమాకి సంబంధించి కానీ ఎందుకంటే నేను ఇవన్నీ మాట్లాడుతూ

పోతే రెండు గంటలు కావాలి, అందుకోసమే వ్యవసాయానికి సంబంధించిన సబ్జెక్టు మీద డిస్కషన్ వచ్చినప్పుడు నేను పూర్తి వివరాలతోని చెబుతాను, ఇదొక్కటే రాష్ట్రం village as a unit గా ఇన్సూరెన్సు తీసుకున్నటువంటి రాష్ట్రం ఈ భారత దేంలో ఈ ఒక్క రాష్ట్రమే. వేరే ఏ రాష్ట్రంలో ఏఒక్క గ్రామంలో కూడా విలేజ్ యూనిట్గా తీసుకోలేదు. విలేజ్ యూనిట్గా తీసుకున్నాం కాబట్టి ఈ సంవత్సరం 559 కోట్ల రూపాయలు పంట నష్టపోయినటువంటి రైదతులకు వచ్చింది. ఇది మా గొప్పతనం అని చెప్పకోవడం లేదు. మేం వినమ్రతతో ప్రయత్నాలు చేస్తున్నాం. పెద్దవాళ్లు ఎవరో చెప్పారు జేతీఘోష్గారు చెప్పినా, స్వామినాథన్గారు చెప్పినా లేకపోతే మీరు చెప్పినా కూడా ఎవరు చెప్పినా కూడా దాన్ని మేం అమలు పరచడమే. ముఖ్యమంత్రిగారు అతను ఎవరు చెప్పినా కూడా నో అనే సమస్యే లేదు , ప్రత్యేకించి రైతుల గురించి . ఎవరు ఏం చెప్పినా కూడా ఫస్ట్ యస్ అంటారు. పరిశీలన చేసిన తర్వాత అసాధ్యమైనప్పుడు మేమేం దేవుళ్లం కాదు అసాధ్యమైనప్పుడు ఒకటో రెండో కాకుండా పోవచ్చు, కానీ ప్రతి ఒక్కటి వీలున్నటువంటివన్నీ ఇంప్లిమెంటు చేయడానికి అందుకోసమే our doors and windows are open always. ఎవరు ఎప్పుడు సూచనలు ఇచ్చినా రైతుకు సంబంధించి అమలు పర్చడానికి *త్త శుద్ధితో ఈ ప్రభుత్వం పని చేస్తుందనేటటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తూ రెండవది నేనొక రిజొల్యూషన్ మీ ముందు ఉంచాం దానికి సంబంధించి* కొన్ని సూచనలు ఇచ్చారు, సలహాలు ఇచ్చారు, నేను గౌరవ సభ్యులను కోరేది ఒకటే ఇది మేము చారిత్రాత్మకమైంది అన్నా, ఈ రోజు అవసరం ఉందన్నా it is a courageous అన్నా ఒకవేళ మేం వాడే పదాల్లో ఎవరికైనా ఏదైనా అభ్యంతరకరంగా ఉంటుందేమో కానీ ఇది మాత్రం ఒక సాహసోపేతమైనటువంటి రైతు మనసు తెలుసుకొని భారత ప్రభుత్వం ఈ రోజు చేపట్టినటువంటి గొప్ప కార్యక్రమం. ఇది ఈ రోజు దాదాపు 60 లక్షల మంది రైతులకు (కొంచెం ప్లస్, మైనస్ ఉండొచ్చు) ఇది లబ్ధి కలుగుతుందని మేము భావిస్తున్నాం.

మ.1.30

ఈ రాష్ట్రంలో ఒక కోటి పద హేను లక్షల రైతు కుటుంబాలున్నాయి. అందులో అప్పు పొందినటువంటి రైతులు దాదాపు 90 లక్షల మంది వున్నారు. దానిలో 60 లక్షల మంది రైతులకు లబ్ధి కల్గుతుంది. ఒకవేళ ప్లస్ ఆర్ మైనస్ వుండొచ్చు. మాకు ఉజ్జాయింపుగా వచ్చినటువంటిది. ఇంత సంఖ్య, చూడండి భారత దేశమంతా మూడు కోట్ల మంది రైతులకు వస్తే, మన ఒక్క రాష్ట్రంలోనే అరవై లక్షల మంది రైతులకు లబ్ధి వచ్చే అవకాశం వుంది. భారతదేశమంతా యాభై వేల కోట్ల రూపాయల లబ్ధి వస్తే మన ఒక్క రాష్ట్రం లోనే పది నుంచి పన్నెండు వేల కోట్ల రూపాయల లబ్ధి వచ్చేటటువంటి అవకాశం వుంది. అది ఏలా సాధ్యమైందంటే, ఈ నాలుగు సంవత్సరాలల్లో మేము చేసినటువంటి ప్రయత్నం . ఈ నాలుగు సంవత్సరాలలో దేశమంతా క్రొత్తగా అప్పు పొందినటువంటి రైతులు ఒక కోటి మంది రైతులు అయితే, ఈ ఒక్క రాష్ట్రంలోనే నలభై లక్షల మంది రైతులకు క్రొత్తగా అప్పు ఇప్పించడం జరిగింది ఈ రాష్ట్రంలో. భారతదేశమంతా పన్నెండు కోట్ల రైతుకుటుంబాలున్నాయి. బ్యాంకుల్లో అప్పు పొందినటువంటి రైతులు నాలుగు కోట్ల మంది వున్నారు. కాని మన రాష్ట్రంలో ఒక కోటి పదహేను లక్షల మంది రైతులు వుంటే అందులో తొంభై లక్షల మంది ఈ రోజు బ్యాంకులనుండి అప్పు పొందినటువంటి వారు వున్నారు. దాదాపు 80, 85% అప్పు పొందినటువంటి రైతులు వున్నారు. భారత దేశంలో అయితే it is only 30%. అందు కోసమే ఇది ఎక్కువ లబ్ధి కల్గుతుంది. more than that. ఇక్కడ గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సూచన చేశారు, భారత ప్రభుత్వానికి. ప్రత్యేకంగా

ధన్యవాదాలు చెప్పాలని-ఈరోజు దాన్ని incorporate చేయడం జరిగింది. 2004లో, 2006లో ప్రభుత్వాలే నిర్ణయం తీసుకుని రీ షెడ్యూలు చేయడం జరిగింది, రీ స్ట్రక్చరింగ్ చేయడం జరిగింది.వడ్డీ మాఫీ చేయడం జరిగింది. ముమ్మాటికి భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైనటువంటి చొరవ వల్ల వాళ్లకు కూడా ఈ లబ్ధి దొరకాలి అనేటటువంటిది గౌరవ ముఖ్యమంత్రి గారు అడిగినారు. అది లేకుండా వుండింటే చాలా నష్టం జరిగేది మనకు. అది incorporate చేశారు కాబట్టే straightగా 40 లక్షల మంది రైతులకు ఈరోజు లాభం కల్గుతుంది ప్రత్యేకంగా 16 ఆత్మహత్యలు ఎక్కువగా వున్నటువంటి జిల్లాల్లో. అందువల్ల దానికి ప్రత్యేకంగా ఏమున్నా చెప్పాలి. ఏది ఏమైనా దీన్ని హర్షిద్దాం . దీన్ని మనం స్వాగతిద్దాం . ఇంత పెద్ద ఆర్థిక సహాయాన్ని ఇచ్చినటువంటి భారత ప్రభుత్వాన్ని మనమందరం ముక్త కంఠంతో మనమందరం కూడా వారికి ధన్యవాదాలు తెలియజేద్దాం . తెలియజేయాల్సినటువంటి బాధ్యత మనకు వుందని నేను మనవి చేస్తున్నాను. ఒకవేళ నేను 60 లక్షల రూపాయలు తిన్నాను, 50 లక్షల రూపాయలే కానీ, అంత మంది రైతులకు లబ్ధి కల్గింది. మీరు ఏదైతే ఆలోచన చేస్తున్నారో, అదే ఆలోచన గౌరవ ముఖ్య మంత్రి గారు కూడాచేస్తున్నారు. ఇక్కడ ఒకటి, రెండు నిమిషాలు చెప్పాలి, గౌరవ ముఖ్య మంత్రి గారి యొక్క బావన కూడా. ఎప్పుడు లబ్ధి కలిగినా, ఎవరైతే ఇప్పుడు దేవిలాల్ గారు వచ్చినపుడు కాని, లేక రెండేళ్ల క్రింద వడ్డీ మాఫీ చేసినపుడు కాని, రీ షెడ్యూలు చేసినపుడు కాని, లేక ఇవాళ ఈ అప్పుల మాఫీ విషయంలోకాని, అందరు రైతులకు రావడం లేదు. అందుకోసం ముఖ్య మంత్రి గారు ఒక ఆలోచన చేశారు. ఒక ప్రపోజల్ కూడా పెట్టినారు. ఎందుకో పాపం దాన్ని చాలా విషం కక్కినారు. దాన్ని వ్యతిరేకించినారు. నాకైతే అర్థం కావడం లేదు. ముఖ్య మంత్రి గారు చెప్పినదేమంటే అయ్యా రైతులందరికి కూడా బ్యాంకుల ద్వారా అప్పులు అందడం లేదు. అప్పు పొందిన రైతు వున్నాడు, అప్పు పొందని రైతు వున్నాడు. ప్రతి రైతుకు కూడా ఈరోజు మనం సహాయకారిగా వుండాలి. కాని నాకు అర్థం కాలేదు. అందుకోసమే ప్రతి సంవత్సరం గ్రాంటుగా, గ్రాంటుగా ప్రతి రైతుకు వారి అకౌంట్లల్లో ఐదు వేల రూపాయలు వేద్దాం . అలా మూడు సంవత్సరాలు పదహేను వేల రూపాయలు వేద్దాం . అదే విధంగా వాళ్లకు అప్పులు కూడా ఇద్దాం. వాళ్లందరికి కూడా పావల వడ్డీకి ఋణాలు ఇద్దాం అనేటటువంటి ప్రతిపాదన చెబితే ఆరోజు దానిని వ్యతిరేకించినారు. మళ్లీ బడ్జెటు వచ్చిన రోజు వోహో ఇది మావల్లె అని చెప్పేసి, ఇది ఎవ్వరి వల్ల కాదు, మావల్లె అని చెప్పేసి వాళ్లు అనుకున్నారు. మాకు ఏమి అభ్యంతరంలేదు. ఎందుకు అభ్యంతరం లేదంటున్నానంటే వాళ్లు అంతా ప్రభావం మమ్మల్ని కూడా మా కళ్లు తెరిపించేవిధంగా వాళ్లు ఉద్యమాలు చేయగలిగారు. వాళ్లు విజయం సాధించినారు. వాళ్లు ప్రతిపక్షంలో వుండి కాంగ్రేసు ప్రభుత్వాల మెడలు వంచి మాతో పనిచేయించినారు. అది MSPది కాని, లేకపోతే ఋణాల మాఫీకి గాని వాళ్లు సాధించినారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇంత శక్తివంతులే మీరు, తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నారే మీరు, మేము ఈరోజు 190 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసే రోజు, ఈరోజు మీకు ఇంత ఆలోచన వచ్చిందే, మీ కాలంలో వరుసగా తొమ్మిది సంవత్సరాలకు గాను ఏడు సంవత్సరాలు రైతులు నష్టపోతే 102 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పండించే పరిస్థితి వస్తే ఆరోజు ఎందుకు ఆలోచన రాలేదు. ఏడు సంవత్సరాలు రైతులు కుదేలు పడిపోతే, ఆరోజు మేము ఉద్యమాలు చేయలేకపోయామా. తొమ్మిది సంవత్సరాలు అంటే ఆరోజు మేము ఉద్యమాలు చేయలేదా. చేశాము. చివరికి కరెంటు చార్జీలు తగ్గించండి అంటే, నలుగురిని కాల్చి చంపినటువంటి వాళ్లు, ఈరోజు మా ఉద్యమాల వల్ల వచ్చింది అని చెప్పుకుంటున్నారు. రైట్ వాళ్లు చెప్పుకోని. ఈ మాటలు ప్రజలు నమ్మేటటువంటి పరిస్థితిలో లేరు. ముఖ్యమంత్రి గారి ఆలోచన ఈరోజు. మేము

కూడా అనుకుంటున్నాం . ఈరోజు ఏదైనా కొంత మంది రైతులు మిగిలిపోతుంటే ఎవ్వరికైనా బాధ . ఇతనికివచ్చి నాకు రాకపోతే నిజంగా నాకు బాధే.ఇక్కడ ఒకటి వుంది. ఒక అభిప్రాయం కూడా వుంది. రైతుగా నేనైతే దాన్ని విభేదిస్తున్నాను. ఎవరైతే కట్టలేదో వాళ్లకు మాత్రమే వస్తావుంది అనేటటువంటిది. కట్టిన వాళ్లకు రావడం లేదు.

మిస్టర్ ఛైర్మన్: అంటే నిజాయితీగా కట్టిన వాళ్లకు రావడం లేదు అని.

శ్రీ యన్.ర ఘువీరారెడ్డి : నేను ఒక్కటి చెబుతున్నాను. అదే అక్కడే నేను విభేదిస్తున్నాను. కట్టని వాళ్లు అందరు కూడా willful defaulters కానే కాదు. రైతు అనేటువంటి వాడు నిజాయితీపరుడు. ఏదైనా ఒక జాతి వుంది నిజాయితీ జాతి అంటే అది రైతు అని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. (చప్పట్లు). రైతుకు పది రూపాయలు పంటలో వస్తే మొదట అప్పు తీర్చిన తరువాతే మళ్లీ వాడు బార్య, పిల్లలను గురించి చూసేటటువంటివాడే రైతు.

శ్రీ దాచూరి రామి రెడ్డి: అధ్యక్షా, ఇక్కడ point of order. మంత్రి గారు చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో రుణ రేటు పెంచారు. తక్కువ ఋణం తీసుకున్న వాళ్లు ఎక్కువ ఋణం కావాలనే ఉద్దేశంతోటి, అప్పు తెచ్చి బ్యాంకులో కట్టి మళ్లీ అదనపు ఋణం తీసుకున్నారు. ఆ అదనపు ఋణం తీసుకుని ఇటీవల, మీరు చెప్పినట్టుగా నిజాయితీపరులైన వారికి కూడా శిక్ష పడుతుంది. అది తగ్గించేది కట్టు కున్నారు.

(అంతరాయం)

శ్రీ యన్.ర ఘువీరారెడ్డి : మీరు పూర్తిగా వినకుండా అప్పుడే conclusion కు వస్తే ఎట్లా. మీరు గమనించండి నిజాయితీపరుడు కాదన్నాన నేను. నేను రైతుగా, నేను రైతు నిజాయితీపరుడని లక్ష సార్లు చెబుతాను. no one can dare to say that. రైతు ఖచ్చితంగా నిజాయితీపరుడే. ఒక భావన వుంది. కట్టని వాళ్లకే ఇది వస్తుంది అని, నేనంటున్నాను, వాడు కట్టలేదంటే కట్టడానికి చేతగాకుండా కట్టలేదని కాని, కట్టడానికి అవకాశం వుండి వాడు తప్పించుకున్నవంటివాడు కాదు అనిచెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆందుకే ఇవన్ని వున్నాయి. ఒక వేళ నిజాయితీతో కట్టినారు. కొంతమంది ప్రవేటు అప్పులుకూడాచేసి కట్టిన వాళ్లు ఉంటారు. నేను కాదని చెప్పను. ఇన్సూరెన్సు వస్తుంది. సక్రమంగా కట్టె వాళ్లు కూడా వుంటారు. బ్యాంకుల్లో కొన్ని బుక్ అడ్జట్మెంట్లు కూడా వుంటాయి. ఇవ్వని కాదని చెప్పె పరిస్థితిలో నేను లేను. First I am a farmer, then a Minister or anything. గౌరవ ముఖ్య మంత్రి గారి ఆలోచన ఏమంటే, ప్రతిసారి కూడా ఈ విధంగా జరుగుతుంది. ఇది సరైనది కాదు అని నన్ను ఒక ఆలోచన చేయమని అడిగినారు. లేకపోతే మిమ్ములనందరిని రిక్వెస్టు చేస్తున్నాను. ఏ సహాయం కల్గినా కూడా రైతులందరికి కలగాలి. ఈరోజు పావల వడ్డీ అంటున్నాం. ఈరోజు ఎవ్వ డు, ఏ దళారి లేదు, రైతులకు నేరుగా చేరుతాయి. మనం ఎన్ని సబ్సిడీలు అనుకున్నా, నేను ఎంత గంభీరమైన ఉపన్యాసాలు ఇచ్చినా రైతుకు చేరేసరికి ఎంత ఫిల్టరేషన్ అవుతాయో, మనం దాన్నిడిస్ప్యూట్ చేయాల్సినటువంటి అవసరం . అలా కాకుండా రైతుకు న్యాయంగా ప్రతి రైతుకు జరగాలంటే, ఎవరు రైతు. ఈరోజు కౌలు రైతులు ఏమౌతున్నారు. కౌలు రైతుల పరిస్థితి ఏమౌతుంది. వారికి రికార్డులేదు. సహాయం అందదు . విత్తనాలు రావు, input subsidy రాదు. ఇన్సూరెన్సు రాదు.

మ.1.40

ఏ రాయితీ కూడా రాదు. వాళ్ల పరిస్థితి ఏమిటి? ప్రతి రైతుకు న్యాయం జరగాలి. ఎప్పటికప్పుడు కాదు. ఏదో కష్టం వచ్చింది అని కాదు. శాశ్వతంగా ఒక ప్రణాళిక రూపొందించాలి. భారతదేశంలోనే దీనిని ఇంప్లిమెంటు చేసే పరిస్థితికి వచ్చింది. ముఖ్యమంత్రి గారికి ఆలోచన ఉంది. రైతు ఒక పంట పండిస్తాడు. మీరు కూడా ఆలోచన చేయడానికి చెబుతున్నాను. అవసరమైతే ఈ సభలోను, శాసన సభలోనూ డిస్కస్ చేద్దాము అందరం. నిర్ణయం తీసుకుందాం. ఒక రైతు పంట పండిస్తాడు. ఏ పంటైనా సరే. ప్రత్తి, మొక్కజొన్న, మిరప, ధాన్యం. పండించేక రైతు బజార్లో అమ్ముతాడు. Not MSP. MSPని ఎట్లాగూ ప్రొటెక్టు చేస్తాము.

MSP ని పెంచే ప్రయత్నం చేస్తున్నాము. MSP కంటే అదనంగా వరిధాన్యం రూ. 775 ఉంది. రైతు రూ. 900కు అమ్ముతాడు. ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమిటంటే, రూ. 900కు అమ్మి ఆ బిల్లు మాకు ప్రొడ్యూస్ చేశాక అదనంగా మరో రూ.100 లేక రూ. 200 ఇస్తామని పంట పెట్టే ముందే ప్రకటిస్తే, ఏ పంటకు వెళ్లాలి, ఏ ధాన్యం అయితే ఉపయోగంగా ఉంటుంది ఆలోచించుకుంటాడు. దీని ద్వారా నిజమైన రైతు ఎవరంటే ఎవరైతే కష్టపడి పంట పండిస్తాడో వాడే రైతు. భూమి ఉన్నవాళ్లంతా రైతులు కారు. నాకు 200 ఎకరాలు ఉంటే, నేను చేసుకుంటానా? చేయను. కొంత వేరే వాళ్లకు కౌలుకు ఇస్తాను. కాని ఆ లబ్ధి నాకు రాకూడదు. ఏమయ్యా, ఇన్‌పుట్ సబ్సిడీ మీరు బాగా పెంచారు. కాని కౌలు రైతులకు వెళ్లడం లేదన్నారు. ఇవన్నీ ఆలోచన చేసి, ఈ ఉత్పత్తుల మీద రైతులకు శాశ్వత ప్రాతిపదికన అండగా నిలబడటానికి ఇన్సెంటివ్స్ ఇవ్వాలని ఒక ఆలోచన. ఇంకా ఏమైనా ఆలోచనలతో రండి. డిస్కస్ చేద్దాము. రైతులకు అండగా నిలబడదాం. ఏది ఏమైనా మన ప్రభుత్వం, సోనియా గాంధీ గారు, మన్మోహన్ సింగ్ గారు, చిదంబరం గారు రూ. 60 వేల కోట్ల ప్యాకేజిని రైతాంగానికి అందజేశారో దానిని స్వాగతిద్దాము. మిగిలినవి ఉంటే, వాటికి కూడా గైడ్‌లైన్సు చేస్తున్నారు. సభ్యులు చెప్పిన అభిప్రాయాలను వాళ్ల దృష్టికి తెస్తాము. ఇంకా నాలుగు రూపాయలు రైతుకు వస్తే, ఉపయోగంగా ఉంటే మంచిదే. నిన్ననే వ్యవసాయ మంత్రి శరద్‌పవర్ గారు ఢిల్లీలో అన్నారు. సంఖ్య ఇంకా ఎంతో మాకు క్లారిటీ లేదు. ప్రతి అకౌంటు బ్యాంకు నుంచి వచ్చేక క్లారిటీ ఉంటుంది. వాటిని అన్నింటినీ పరిశీలిస్తాము. భారత ప్రభుత్వంతో మాట్లాడదాం. I request the House to unanimously pass the resolution:

**RESOLUTION**

SRI N. RAGHUVEERA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

“That this House resolves to place on record its deep appreciation and gratitude to Government of India for announcing the Debt Relief Package as part of the Union Budget 2008 to help an estimated four crore farmers in the country. All agricultural loans disbursed by Scheduled Commercial Banks, Regional Rural Banks and Cooperative Credit Institutions up to 31st March, 2007 and overdue as on 31-12-2007, remaining unpaid in respect of small and marginal farmers as on 29.02.2008 will be waived. In addition, a One Time Settlement Scheme (OTS) has been announced to help other farmers with a rebate of 25% against the payment of the balance 75%. This is an unprecedented gesture by the

Government of India and will help a large number of farmers in the country and will hopefully go a long way in mitigating the problems faced by the farmers".

"This House is particularly grateful to the Government of India for extending the Debt Relief Scheme to all Agricultural Loans which were restricted and rescheduled in years 2004 and 2006, as this Clause was included at the request of our State Government. Our State is expected to be the largest beneficiary of the Debt Relief Scheme just announced".

MR.CHAIRMAN: Motion moved. Now the question is:

"That this House resolves to place on record its deep appreciation and gratitude to Government of India for announcing the Debt Relief Package as part of the Union Budget 2008 to help an estimated four crore farmers in the country. All agricultural loans disbursed by Scheduled Commercial Banks, Regional Rural Banks and Cooperative Credit Institutions up to 31st March, 2007 and overdue as on 31-12-2007, remaining unpaid in respect of small and marginal farmers as on 29.02.2008 will be waived. In addition, a One Time Settlement Scheme (OTS) has been announced to help other farmers with a rebate of 25% against the payment of the balance 75%. This is an unprecedented gesture by the Government of India and will help a large number of farmers in the country and will hopefully go a long way in mitigating the problems faced by the farmers".

"This House is particularly grateful to the Government of India for extending the Debt Relief Scheme to all Agricultural Loans which were restricted and rescheduled in years 2004 and 2006, as this Clause was included at the request of our State Government. Our State is expected to be the largest beneficiary of the Debt Relief Scheme just announced".

(Pause)

The motion was adopted and the Resolution was passed.

**70వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము.**
**ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ యొక్క ఉద్యోగులు అంబేద్కర్ జయంతి జరుపుట గురించి**

*****

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, రన్నింగ్ సిబ్బంది అంటే డ్రైవర్లు, కండక్టర్లు, ఎడిసిలు, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు మొదలైన వారు. 1961 మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్లు చట్టం పరిధి క్రిందకి, నిర్వహణ సిబ్బంది (మెకానిక్‌లు, చేతివృత్తుల వారు, హెల్పర్లు, శ్రామికులు మొదలైన వారు) 1948, ఫ్యాక్టరీ చట్టం క్రిందికి వస్తారు.

డిపో సిబ్బంది అంటే రన్నింగ్, నిర్వహణ సిబ్బంది పై రెండు చట్టాలలోని నిబంధనలను అను సరించి ఒక క్యాలెండరు సంవత్సరంలో (1) రిపబ్లిక్ దినోత్సవం, స్వతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి లకు 3 జాతీయ సెలవులు, (2) మే దినోత్సవం, (3) నాలుగు పండుగ సెలవులకు హక్కు కలిగి వుంటారు.

అయితే, గుర్తింపు పొందిన యూనియన్‌తో 1947, ఐడి చట్టంలోని 12 (3) సెక్షన్ కింద కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం (1) రిపబ్లిక్ దినోత్సవం, స్వాతంత్ర్య

దినోత్సవం, గాంధీ జయంతి లకు 3 జాతీయ సెలవులను, (2) మే 1వ తేదీ నాడు మే దినోత్సవం సెలవును, (3) 1948, ఫ్యాక్టరీల చట్టం కింద గాని లేదా 1961, ఎంటిడబ్ల్యు చట్టం కింద గాని సాధారణ సెలవు కోసం ఎటువంటి నిబంధన, లేనప్పటికి, 4 పండుగ సెలవుల స్థానే జీతంతో కూడిన 15 రోజుల సాధారణ సెలవును కార్పొరేషను అనుమతిస్తు న్నది. అందుచేత, డిపోలో పని చేస్తున్న రన్నింగు, నిర్వహణ సిబ్బంది, పైన పేర్కొన్న సెలవులు మినహా ఎటువంటి సెలవులకు అర్హులు కారు. అందుచేత, డిపోలకు చెందిన రన్నింగ్, నిర్వహణ సిబ్బందికి ఈ సెలవును వర్తింప చేయడానికి వీలు కాదు.

### సభా కార్యక్రమం
### విద్యకు సంబంధించిన విషయము చర్చకు రావడం గురించి

SRI B. MOHAN REDDY: Mr. Chairman, Sir, the education subject is not coming up for discussion.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మీరు ఆందోళన పడటం చూస్తున్నాము. ఎడ్యుకేషన్ చర్చ రావడం లేదనే భావం నాకు కూడా ఉంది. మీరు, అందరూ అంగీకరిస్తే సాయంత్రం 4.30 గంటల వరకూ మరల మూడు గంటలు కూర్చుందాం.

శ్రీ బి. మోహనరెడ్డి : సాయంత్రం ముఖ్యమంత్రి గారు చేసే ఇనాగరేషన్ కార్యక్రమం ఉంది. ఎవరికీ అంగీకారం కాదు.

శ్రీ కె. రోశయ్య : అందరికీ అంగీకారం ఉంటేనే అని చెప్పాను. ఎడ్యుకేషనుకి ప్రభుత్వం వైపు నుంచి నేను చెబుతున్నాను. ఎడ్యుకేషను చర్చకి ప్రయారిటీగా పెట్టుకోవాలి. ఎట్లా ఎడ్జస్టు చేస్తారో చేయండి.

శ్రీ డి. రామిరెడ్డి : రేపు ఎడ్యుకేషను ఫస్టు. తర్వాత మిగిలినవి. వర్కింగ్ లంచ్ పెట్టి రేపు కంటిన్యూ చేయండి.

శ్రీ కె. రోశయ్య : ఫస్టు ఐటెమ్ కింద ఎడ్యుకేషను పెట్టడానికి అభ్యంతరం లేదు. టైము ఫిక్సు చేయండి. లేకపోతే నెంబర్ ఆఫ్ ఐటెమ్సు పెట్టడానికి లేదు. ఒక్కొక్క ఐటెమ్ ఎంత టైము అనేది, you regulate the proceedings.

శ్రీ బి. మోహనరెడ్డి : కేవలం టీచర్స్ ఎమ్మెల్సీలకు ఇవ్వాలి.

MR.CHAIRMAN: He is not speaking on behalf of the Government. What is this?

మ. 1.50

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వ పక్షం నుండి ఒక విషయం చెపుతున్నాను. రేపు మీరు, వారు అంగీకరిస్తే, ఈ మాట ఎందుకంటున్నానంటే, ఒకరు ముందు పెట్టమంటుంటే మరొకరు

తరువాత అంటున్నారు. కాబట్టి, తమరి దగ్గర కూర్చొని ఏది మొదటగా తీసుకోవాలో చెపితే అది తీసుకోవచ్చు. వర్కింగ్ లంచ్ పెట్టినా అభ్యంతరం లేదు. సాయంత్రం ఏడు గంటలైనా చర్చిద్దాం. ఎడ్యుకేషన్‌కి ఇంపార్టెన్స్ లేదు అనే మాట అక్కరలేదు. మీరు రెయిజ్ చేయకముందే చెప్పాను. ఎడ్యుకేషన్‌పై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. కాబట్టి ఎడ్యుకేషన్ సబ్జక్ట్‌కి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఒక్కోదానికి టైమ్ ఇవ్వండి.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మీరు వర్కింగ్ లంచ్ అంటున్నారు. హౌజ్‌లో మంత్రులు ఉండరు. బాధ్యులైన మంత్రులు ఉండరు, మా ఘోష కేవలం మంత్రుల కాగితాల వరకే పరిమితమౌతుంది. వాస్తవంగా మీరు డిస్కషన్ చేయాలనుకొంటే సంబంధిత శాఖల మంత్రులందరూ సభలో ఉండాలి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఎన్ని భిన్నమైన అభిప్రాయాలు వస్తున్నాయో చూడండి. వర్కింగ్ లంచ్ అంటే అందరికి, ఏదో పెద్దవారికి కొంత ఏవగింపుగా ఉంటుంది. మీ అందరికి అంగీకారమయితే సాయంత్రం గం. 4.30 ని.లనుండి రాత్రి 7.30 ని.ల వరకు సభ నడుపుకొందామని అన్నాను.

శ్రీ బి. మోహన రెడ్డి : సాయంత్రం ముఖ్యమంత్రిగారు శాసన సభ్యులకు సంబంధించిన స్పోర్ట్స్ కార్యక్రమాన్ని ఇనాగరేట్ చేస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య : నేను మీ అందరికీ అంగీకారమైతే అన్నాను. రామయ్యగారు చెప్పిన మాటతో నేను నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తున్నాను. కానీ మీకుర శ్రద్ధ లేదు, మీరు రావడం లేదు అంటే ఎట్లా? మంత్రులు రెండు విభాగాలుగా ఉన్నారు. 'ఏ' విభాగం వారు శాసనసభలో ఉంటే, 'బి' విభాగం వారు ఇక్కడ ఉండాలి. 'బి' విభాగం వారు ఇక్కడ ఉంటే 'ఏ' విభాగం వారు అక్కడ ఉండాలి. నేను ముఖ్యమంత్రి గారు మాట్లాడుకొని నేను ఇక్కడ ఉంటే, వారు అక్కడ, వారు ఇక్కడ ఉంటే, నేను అక్కడ ఉండే ఏర్పాటు చేసుకున్నాము. కాని కొందరు మంత్రులు సాయంత్రం పూట వేరే కార్యక్రమాలు పెట్టుకొని రాకపోతే, ఈ సభకు ఇంపార్టెన్స్ లేదనే భావం కాదు. ఈ సభని కంటిన్యూస్‌గా నడుపుకొందామా, లేక బ్రేక్ ఇచ్చి సాయంత్రం నడుపుకొందామా చెప్పండి. డిస్కషన్స్ అర్థవంతంగా జరిగేట్లు ఏ సబ్జక్టుకి ఎంత టైమ్ ఇవ్వాలో మీరు అలా ఇవ్వండి. ఉదయం, సాయంత్రం కూర్చొందామంటే మీ ఇష్టం. వర్కింగ్ లంఛ్ పెట్టమన్నా నాకు అభ్యంతరం లేదు. మనిషికో అభిప్రాయం కాకుండా ఏదో ఒక అభిప్రాయంతో వెళదాము. మీ అందరి అంగీకారం కూడా సాయంత్రం 4.30 ని.ల నుండి కూర్చోడానికి కదా. రేపు సా. 4.30 నుండి రాత్రి 7.30, మరీ అవసరం ఉంటే రాత్రి ఎనిమిది గంటల వరకు సభ నడుపుకొందాము. అంతకంటే సాధ్యపడదు.

MR. CHAIRMAN : I will postpone the discussion on the statement tabled by the Hon'ble Minister for Transport.

శ్రీ డి. శ్రీనివాస్ : ప్రధానమైన అంశం. దీంట్లో అందరూ ఏకీభవిస్తారు. అనుమానం లేదు. మనం రేపు మ. 12.30 ని.లోపు ఇతర బిజినెస్ పూర్తి చేసుకోగల్గితే, ఆ తరువాత ఎడ్యుకేషన్‌పై

చర్చించుకోవచ్చు. మ. 1.30 ని.లకు అయిపోతుందా సరే, లేకపోతే వేరే రోజు కంటిన్యూ చేయండి. We have other wo subjects also for discussion tomorrow.

MR. CHAIRMAN : We will take-up at 4.30 p.m.

శ్రీ కె. రోశయ్య : అడ్జర్న్‌మెంట్ మోషన్ అని టైమ్ వేస్ట్ చేయకుండా ఉదయం 11 గంటల కల్లా క్వశ్చన్ అవర్ ముగించండి. మిగతావి ఉంటే వాటిని అరగంటలో పూర్తి చేద్దాము. సరిగ్గా ఉదయం 11.30 ని.లకు ఎడ్యుకేషన్‌పై చర్చ టేకప్ చేస్తే సరిపోతుంది. మిగిలిన సబ్జక్టులను సాయంత్రం సెషన్‌లో తీసుకొందాము.

MR. CHAIRMAN : Already it is 2.00 p.m. The House is adjourned to meet again at 10.00 am. on Tuesday, the 04th March, 2008.

(The House then adjourned at 2.00 pm. to meet again at 10.00 am. on Tuesday, the 04th March, 2008)

- - - - -